అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటింక్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:04 సంచిక :361 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ ఆదివారం- 24 -ఆగస్టు - 2025

## ఏడు అంశాలు ఎజెండాగా

# పీఏసీ సమావేశం

- ఏడు అంశాలు ఎజెండాగా ఈ భేటీ కొనసాగుతోంది.
- ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తెలంగాణకు చెందిన జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఇండియా కూటమి తరపున అభ్యర్థిగా ఎంపిక చేయడం పట్ల పీఏసీ సమావేశం హర్షం వ్యక్తం
- ప్రజాపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లడం


మిగతాది 2లో

హైదరాబాద్ గాంధీ భవన్ లో కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం కొనసాగుతోంది. ఏఐసీసీ వ్యవహారాల ఇన్ చార్జీ మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు, కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఏడు అంశాలు ఎజెండాగా ఈ భేటీ కొనసాగుతోంది. స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ రిజర్వేషన్లపై ప్రధానంగా ఫోకస్ పెట్టారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తెలంగాణకు చెందిన జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఇండియా కూటమి తరపున అభ్యర్థిగా ఎంపిక చేయడం పట్ల పీఏసీ సమావేశం హర్షం వ్యక్తం చేసింది.

## జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీకి అవకాశమివ్వాలి

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలన్న మంత్రి
- జూబ్లీహిల్స్‌లో 6 వేల కొత్త రేషన్ కార్డులు ఇచ్చామన్న మంత్రి
- పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ పథకాలను పూర్తి చేయాలని సూచన


2 లో

హైదరాబాద్ : జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీకి అవకాశం ఇస్తే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజాభవన్‌లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై కాంగ్రెస్ కీలక సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను ఇంటింటా ప్రచారం చేయాలని ఆయన అన్నారు. జూబ్లీహిల్స్‌లో 6 వేల కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని గుర్తు చేశారు. ప్రతి బూత్‌కు ఒకరు ఇంఛార్జ్‌గా ఉండాలని సూచించారు.

## కాళేశ్వరంపై కమిషన్ నివేదిక ప్రకారం సీబీఐ విచారణ జరపాలన్న కిషన్ రెడ్డి



- హైదరాబాద్‌లో 4 లక్షల బోగస్ ఓట్లు ఉన్నాయని ఆరోపణ
- రాష్ట్రానికి మరో 50 వేల టన్నుల యూరియా సరఫరాకు హామీ

కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక ప్రకారం సీబీఐ విచారణ జరిపించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ నివేదికపై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూస్తామని ఆయన అన్నారు. ఈరోజు మీడియాతో మాట్లాడుతూ, హైదరాబాద్‌లో దాదాపు 4 లక్షల డబుల్ ఓట్లు ఉన్నాయని, రాష్ట్రంలో ఓటర్ల జాబితాను సమగ్రంగా సవరించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. తాము ఓట్ల చోరీకి పాల్పడితే లోక్‌సభలో మిగతా..2లో

## ట్రంప్ ఆంక్షలకు రియాక్షన్- అమెరికాకు పోస్టల్ సేవలను నిలిపివేసిన భారత్?

### అమెరికాకు అన్ని రకాల పోస్టల్ సర్వీసులు నిలిపివేసిన కేంద్ర ప్రభుత్వం



ఢిల్లి : భారత్‌పై సుంకాల యుద్ధానికి దిగిన అమెరికాపై కేంద్రం ప్రతీకార చర్యలకు దిగింది. అమెరికాకు పోస్టల్ సేవలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. అమెరికా కొత్త నిబంధనలు కారణంగా ఆ దేశానికి వెళ్లే అన్ని రకాల పోస్టల్ వస్తువులను తాత్కాలికంగా నిలిపివేయాలని నిర్ణయించినట్లు తపాలా శాఖ వెల్లడించింది. ఆగస్టు 25 నుంచి అమలల్లోకి రానున్నట్లు తెలిపింది. ఈ మేరకు ఓ ప్రకటనను విడుదల చేసింది. 800 డాలర్ల విలువైన వస్తువులపై సుంకాల మినహాయింపును ఉపసంహరించనున్నట్లు జులై 30న యూఎస్ ప్రభుత్వం ఎగ్జిక్యూటివ్ ఆర్డర్?ను జారీ చేసింది. మిగతా..2లో

## ఇది సహజంగా ఏర్పడిన కొరత కాదు... కూటమి నేతలు సృష్టిస్తున్న కృత్రిమ సంక్షోభం

- రాష్ట్రంలో యూరియా కొరత నెలకొందంటూ షర్మిల ఆరోపణలు
- బ్లాక్ మార్కెట్‌లో యూరియా బస్తా రూ. 500కు విక్రయిస్తున్నారని వెల్లడి
- రాష్ట్రానికి వచ్చిన యూరియా ఏమైందని ప్రభుత్వానికి ప్రశ్న
- రైతులకు వెంటనే యూరియా సరఫరా చేయాలని విజ్ఞప్తి



రాష్ట్రంలో రైతులు తీవ్ర యూరియా కొరత ఎదుర్కొంటున్నారంటూ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఇది సహజంగా ఏర్పడిన కొరత కాదని, అధికార పార్టీ నేతలు సృష్టిస్తున్న కృత్రిమ సంక్షోభమని ఆమె ఆరోపించారు. ఖరీఫ్ సీజన్‌లో ఎరువుల కోసం రైతులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం రూ. 266కు అమ్మాల్సిన యూరియా బస్తాను బహిరంగ మార్కెట్‌లో మిగతా..2లో

## టీడీపీ కూటమి ప్రభుత్వంపై వైఎస్ జగన్ తీవ్ర స్థాయిలో విమర్శలు


2 లో

- 14 నెలల్లోనే రూ.1.86 లక్షల కోట్ల అప్పులు చేశారని ఆరోపణ
- తమ ఐదేళ్ల పాలనలో చేసిన అప్పులో ఇది 56 శాతమని వెల్లడి
- రాష్ట్ర సొంత రాబడుల వృద్ధి కేవలం 3.08 శాతానికే పరిమితమైందని వ్యాఖ్య
- జీఎస్టీ, అమ్మకం పన్ను వసూళ్లు కూడా గత ఏడాదితో పోలిస్తే తగ్గాయని వెల్లడి

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు

## సూపర్ సిక్స్ సాధ్యం కాదన్నారు

# చేసి చూపించాం

- పెద్దాపురంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో పాల్గొన్న సీఎం
- పారిశుధ్య కార్మికులతో ముఖాముఖి నిర్వహించిన సీఎం చంద్రబాబు

అమరావతి : సంపద సృష్టించడం, ఆదాయాన్ని పెంచడం తమకు తెలుసని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. కాకినాడ జిల్లా పెద్దాపురంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. అప్పులతో సంక్షేమ కార్యక్రమాలు చేస్తే దీర్ఘకాలం కొనసాగదన్న సీఎం, తాను సూపర్ సిక్స్ అంటే సాధ్యం కాదన్నారని, చేసి చూపించామని తెలిపారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఎప్పటికప్పుడు జమ చేస్తున్నామని పేర్కొన్నారు. 40 వేల హెయిర్‌కటింగ్ సెలూన్లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, ఉచిత బస్సుతో మహిళలు చాలా ఆనందంగా ఉన్నారన్నారు.


మిగతాది 2లో

### సూపర్ సిక్స్ సాధ్యం కాదన్నారు - చేసి చూపించాం: సీఎం చంద్రబాబు

స్వర్ణాంధ్ర కావాలంటే ఆలోచన విధానం మారాలి: అంతకుముందు కాకినాడ జిల్లా పెద్దాపురంలో పర్యటించిన చంద్రబాబు, స్వచ్ఛతా ర్యాలీలో పాల్గొన్నారు. పెద్దాపురంలో మ్యాజిక్ డ్రెయిన్‌ను ప్రారంభించి, స్వచ్ఛాంధ్ర ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో పాల్గొని ప్రసంగించారు. ఏడు నెలలుగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర చేస్తున్నామని అన్నారు. స్వర్ణాంధ్ర కావాలంటే ఆలోచన విధానం మారాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు. అంటువ్యాధులు రావడానికి ప్రధాన కారణం చెత్త, అపరిశుభ్రత అన్న సీఎం, వైఎస్సార్సీపీ ప్రభుత్వం చెత్తపై పన్ను వేసిందిగానీ, చెత్త మాత్రం తీయలేదన్నారు.

## త్వరలో చంద్రయాన్-4’ ‘ఇది భారత్‌కు స్వర్ణయుగం’



జాతీయ అంతరిక్ష దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఇస్రో చీఫ్ వి.నారాయణన్, వ్యోమగామి శుభాంశు శుక్లా


2025 : దిల్లీలో జరిగిన జరిగిన జాతీయ అంతరిక్ష దినోత్సవ కార్యక్రమంలో ఇస్రో చీఫ్ వి.నారాయణన్, వ్యోమగామి శుభాంశు శుక్లా కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్? చంద్రయాన్ 4 మిషన్‌ను చేపడుతుందని వి.నారాయణ్ వెల్లడించారు. అందులో వీనస్ ఆర్బిటర్ మిషన్ ఉంటుందని తెలిపారు. అదే సమయంలో అంతరిక్ష పరిశోధనలో మన దేశానికి ప్రస్తుత కాలం స్వర్ణ యుగంగా శుభాంశు శుక్లా అభివర్ణించారు.

### మోదీ దిశానిర్దేశం ప్రకారమే!

“ప్రధాని నరేంద్ర మోదీ దిశానిర్దేశం, దార్శనికత ఆధారంగా, మేం చంద్రయాన్-4 మిషన్‌ను చేపట్టబోతున్నాం. అందులో వీనస్ ఆర్బిటర్ మిషన్ ఉంటుంది. 2035 నాటికి (భారతీయ అంతరిక్ష్ స్టేషన్) పేరుతో అంతరిక్ష కేంద్రం ఏర్పాటు చేయబోతున్నాం. మిగతా..2లో

## ప్రజాస్వామ్యం డెఫిసిట్‌లో ఉంది రాజ్యాంగం సవాళ్లను ఎదుర్కొంటోంది

### విపక్షాల ఉమ్మడి ఉపరాష్ట్రపతి అభ్యర్థి బి.సదర్శన్ రెడ్డి స్పెషల్ ఇంటర్వ్యూ


2

ఢిల్లి : మన దేశంలో ప్రజాస్వామ్యంలో లోటు ఉందని, రాజ్యాంగం సవాళ్లను ఎదుర్కొంటోందని ప్రతిపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్? బి.సుదర్శన్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఓ జాతీయ వార్తా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన పలు కీలక విషయాలపై కూలంకషంగా మాట్లాడారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థిత్వం తనకు ఎలా వచ్చింది అనే అంశం నుంచి, రాజ్యాంగ ప్రవేశికలోని ‘సోషలిస్ట్’?, ‘సెక్యులర్’ పదాల చర్చ వరకు, నక్సలిజానికి మద్దతు ఇస్తున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్?షా ఆరోపణల వరకు, అనేక అంశాలపై జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి ?మాట్లాడారు.

### ప్రజాస్వామ్య ప్రక్రియలో అది అంతర్భాగం!

‘పార్లమెంట్?లో అంతరాయాలు తప్పనిసరి. కానీ అవి ప్రజాస్వామ్య ప్రక్రియలో అంతర్భాగంగా మారకూడదు’ అని జస్టిస్? సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు. “గతంలో లోటు ఆర్థిక వ్యవస్థ గురించి చర్చ జరిగేది. కానీ ఇప్పుడు ‘ప్రజాస్వామ్యంలో లోటు’ ఉంది. భారతదేశం రాజ్యాంగ ప్రజాస్వామ్యంగా కొనసాగుతోంది. కానీ ప్రస్తుతం ఆ రాజ్యాంగం ఒత్తిడిలో ఉంది. అందుకే ‘రాజ్యాంగం దాడికి గురి అవుతోందా?’ అనే అంశంపై డిబేట్ జరగాల్సి ఉంది” అని ఈ మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి వ్యాఖ్యానించారు.

### ఘర్షణ అలా ఉండాలి!

‘ప్రజాస్వామ్యం అంటే వ్యక్తుల మధ్య ఘర్షణ కాదు, ఆలోచనల మధ్య ఘర్షణ’ అని జస్టిస్ సుదర్శన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం, ప్రతిపక్షాల మధ్య సంబంధాలు

## ధర్మస్థల ఫిర్యాదుదారు అరెస్టుపై స్పందించిన డీకే శివకుమార్

- విచారణ ప్రక్రియపై తనకు మొదటి నుంచి నమ్మకం ఉంది
- తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం
- దర్యాప్తును మత పెద్దలు కూడా స్వాగతించారని వెల్లడి
- తన వైఖరి న్యాయం, మతం కోసమేనని స్పష్టీకరణ
- మతపరమైన విషయాల్లో రాజకీయాలు వద్దని హితవు



ధర్మస్థల కేసులో ఫిర్యాదుదారు అరెస్టుపై కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పందించారు. ఈ కేసు విచారణ ప్రక్రియపై మిగతా..2లో

## భారత్‌తో సమస్య ఉంటే ఉత్పత్తులు కొనకండి’

## ట్రంప్ ఆంక్షలపై జైశంకర్ కౌంటర్

- అమెరికా సుంకాల బెదిరింపులపై స్పందించిన జైశంకర్
- దేశప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయాలు ఉంటాయని వెల్లడి


2

ఢిల్లి : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల బెదిరింపులను భారత్ తిప్పికొట్టింది. దేశప్రయోజనాలకు అనుగుణంగా తమ ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ స్పష్టం చేశారు. భారత్‌తో సమస్య ఉంటే తమ ఉత్పత్తులను కొనుగోలు చేయాల్సిన అవసరం లేదన్నారు. ఆంగ్ల దినపత్రిక ఎకనమిక్ టైమ్స్ ఆధ్వర్యంలో దిల్లీలో జరిగిన ‘వరల్డ్ లీడర్స్ ఫోరం’ సదస్సులో పాల్గొన్న జైశంకర్, రష్యా చమురు కొనుగోలుపై వస్తున్న విమర్శలపై స్పందించారు.‘ మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## ధర్మస్థల ఫిర్యాదుదారు అరెస్టుపై స్పందించిన డీకే శివకుమార్

తనకు పూర్తి విశ్వాసం ఉందని ఆయన పునరుద్ఘాటించారు. తప్పు ఎవరు చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకోవలసిందేనని ఆయన స్పష్టం చేశారు. ధర్మస్థల అంశంపై ఆయన మాట్లాడుతూ, "కేసు విచారణపై నాకు మొదటి నుంచి నమ్మకం ఉంది. ఈ దర్యాప్తును మత పెద్దలు కూడా స్వాగతించారు. తప్పు చేసిన వారిపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలి" అని అన్నారు. తన వైఖరి ఎల్లప్పుడూ న్యాయానికి, మతానికి మద్దతుగానే ఉంటుందని, మతపరమైన విషయాల్లో రాజకీయాలు చేయడం తనకు ఇష్టంలేదని ఆయన తేల్చి చెప్పారు. ఈ సున్నితమైన విషయంలో తాను కేవలం న్యాయం జరగాలని మాత్రమే కోరుకుంటున్నానని డీకే శివకుమార్ వివరించారు. దర్యాప్తు సంస్థలు నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిజానిజాలు వెలికితీస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## టీడీపీ కూటమి ప్రభుత్వంపై వైఎస్ జగన్ తీవ్ర స్థాయిలో విమర్శలు

గుప్పించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, ఆదాయం తగ్గిపోయి అప్పులు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆయన ఆరోపించారు. అన్ని స్థాయిలలో అవినీతి పెరిగిపోవడమే ఈ దుస్థితికి కారణమని ఆయన ఆరోపించారు. కాగ్ లెక్కల ఆధారంగా రాష్ట్ర ఆర్థిక దుస్థితిని వివరిస్తూ, టీడీపీ కూటమి ప్రభుత్వం కేవలం 14 నెలల కాలంలోనే రూ.1,86,361 కోట్ల అప్పు చేసిందని జగన్ పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన మొత్తం అప్పులో ఇది 56 శాతానికి సమానమని ఆయన పోల్చి చెప్పారు. ఎన్నికల ముందు రాష్ట్ర ఆదాయాన్ని పెంచుతామని, అప్పులను తగ్గిస్తామని హామీ ఇచ్చిన టీడీపీ కూటమి, ఇప్పుడు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. అధికారం చేపట్టిన అనతికాలంలోనే ఇంత భారీగా అప్పులు చేయడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. రాష్ట్ర ఆదాయ వృద్ధి రేటుపై కూడా జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర సొంత రాబడుల (పన్ను, పన్నేతర) వృద్ధి కేవలం 3.08 శాతంగానే నమోదైందని తెలిపారు. దేశ జీడీపీ వృద్ధి 9.8 శాతంగా, కేంద్ర ప్రభుత్వ ఆదాయాల వృద్ధి 12.04 శాతంగా ఉన్నప్పుడు, రాష్ట్ర ఆదాయ వృద్ధి ఇంత తక్కువగా ఉండటం ఆర్థిక మందగమనానికి సూచిక అని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ 12.02 శాతం వృద్ధి చెందుతోందని ప్రభుత్వం చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని ఈ లెక్కలు చెబుతున్నాయన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) మొదటి నాలుగు నెలల్లో కూడా పరిస్థితి ఏమాత్రం మెరుగుపడలేదని జగన్ విమర్శించారు. వినియోగానికి సూచికలైన జీఎస్టీ, అమ్మకం పన్ను వసూళ్లు కూడా గత ఏడాదితో పోలిస్తే తగ్గాయని ఆయన వివరించారు. రాబడులు పడిపోవడం, అప్పులు ఖగోళ వేగంతో పెరగడం చూస్తుంటే, ప్రభుత్వం తన పాలనా విధానాలపై తీవ్రంగా పునరాలోచించుకోవాల్సిన అవసరం ఉందని జగన్ హితవు పలికారు.

## కాళేశ్వరంపై కమిషన్ నివేదిక ప్రకారం సీబీఐ విచారణ జరపాలన్న కిషన్ రెడ్డి

తమ పార్టీ సీట్లు ఎందుకు తగ్గాయని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రానికి యూరియా సరఫరా అంశంపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనతో ఫోన్‌లో మాట్లాడారని కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణకు అదనంగా 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా కావాలని కోరారని, రాష్ట్రానికి రావాల్సిన వాటాను తప్పకుండా పంపిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం సాంకేతిక కారణాల వల్ల రామగుండం ఫ్యాక్టరీలో యూరియా ఉత్పత్తి నిలిచిపోయిందని ఆయన వివరించారు. పార్టీ ఫిరాయింపుల అంశంపై స్పందిస్తూ, ఈ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ దొందూ దొందేనని విమర్శించారు. బీజేపీలోకి ఎవరైనా రావాలనుకుంటే, తమ పదవులకు రాజీనామా చేసి రావాలని ఆయన స్పష్టం చేశారు. మొయినాబాద్ ఫాం హౌస్ కేసుతో తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని మరోసారి తేల్చి చెప్పారు. హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుపై మాట్లాడుతూ, మెట్రో ప్రస్తుతం నష్టాల్లో నడుస్తోందని, దీంతో కొత్త లైన్ల నిర్మాణానికి ఎల్ అండ్ డీ సంస్థ సుముఖంగా లేదని అన్నారు. అయితే, మెట్రో రెండో దశ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. బీహార్‌లో బీజేపీ తప్పకుండా అధికారం చేపడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీకి అవకాశమివ్వాలి

పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాలు, డ్రైనేజీ, రోడ్ల సమస్యలు ఎక్కడా ఉండకూడదని ఆదేశించారు. నియోజకవర్గంలోని 7 డివిజన్లలో ఇంఛార్జ్ ఉపాధ్యక్షులు, కార్పొరేషన్ చైర్మన్‌లు ప్రభావవంతంగా పనిచేయాలని సూచించారు. డివిజన్లలో కార్యాలయాలు ప్రారంభించాలని అన్నారు. బూత్ వారీగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, పెండింగ్‌లో ఉన్న ఇతర ప్రభుత్వ పథకాలను పూర్తి చేయాలని ఆదేశించారు.

## ట్రంప్ ఆంక్షలకు రియాక్షన్- అమెరికాకు పోస్టల్ సేవలను నిలిపివేసిన భారత్?

అది ఆగస్టు 29 నుంచే అమల్లోకి రానుంది. ఈ నేపథ్యంలోనే తపాలా శాఖ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అయితే, 100 డాలర్ల వరకు విలువైన బహుమతి వస్తువులపై సుంకాల మినహాయింపు కొనసాగుతుందని పేర్కొన్నాయి. కాగా, ఆగస్టు 15న సీబీపీ కొన్ని మార్గదర్శకాలు జారీ చేసినప్పటికీ క్వాలిఫైడ్ పార్టీలు గుర్తింపు ప్రక్రియ, అలాగే సుంక వసూలు, చెల్లింపు విధానంపై స్పష్టత ఇవ్వలేదు. దీంతో అమెరికాకు వెళ్లే విమానయాన సంస్థలు ఆగస్టు 25 తర్వాత పోస్టల్ పార్శిల్స్?ను తీసుకెళ్లేందుకు నిరాకరించాయి. ఈ నేపథ్యంలోనే తపాలా శాఖ ఆగస్టు 25 నుంచి అమెరికాకు వెళ్లే అన్ని రకాల పోస్టల్ సేవలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు నిర్ణయించింది. అయితే, ఇప్పటికే పార్శిల్?లను బుక్? చేసుకొని ఉంటే ఆందోళ చెందాల్సిన అవసరం తపాలా శాఖ పేర్కొంది. ఇప్పుడు పంపలేని పార్శిల్?కు పోస్టేజ్ రీఫండ్ ఇస్తామని పేర్కొంది. ప్రస్తుత పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని తెలిపింది. వీలైనంత త్వరగా పూర్తి సేవలను తిరిగి ప్రారంభించడానికి అన్ని చర్యలు తీసుకుంటామని అధికారిక ప్రకటనలో పేర్కొంది. ఇక రష్యా చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు అదనపు సుంకాలు విధించారు. ఆగస్టు 27 నుంచి 50శాతం సుంకాలు అమల్లోకి రానున్న నేపథ్యంలో వీటి గడువును ట్రంప్ పొడిగిస్తారని తాను ఆశించడం లేదని వైట్‌హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నరావో ఇప్పటికే పేర్కొన్నారు. గతంలో ట్రంప్ ప్రకటించినట్లుగా వచ్చే వారం కొత్త టారిఫ్ అమల్లోకి వచ్చే అవకాశం ఉందన్నారు.

## ఇది సహజంగా ఏర్పడిన కొరత కాదు... కూటమి నేతలు సృష్టిస్తున్న కృత్రిమ సంక్షోభం: షర్మిల




రూ. 500కు అమ్ముతున్నారని, దీని వెనుక పెద్ద దందా నడుస్తోందని ఆరోపించారు. రాష్ట్రానికి ఇప్పటికే 6.34 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కోటా చేరినట్లు ప్రభుత్వం చెబుతోందని, మరి ఆ నిల్వలు ఏమయ్యాయని ఆమె ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. రైతులకు అందాల్సిన యూరియాను అక్రమంగా గోదాములకు తరలించి, బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు అమ్ముకుంటున్నారని ఆమె దుయ్యబట్టారు. రైతులు తెల్లవారుజాము నుంచే కిలోమీటర్ల మేర క్యూలలో నిలబడినా ఎరువులు దొరకడం లేదని, రైతు సేవా కేంద్రాల వద్ద 'నో స్టాక్' బోర్డులు దర్శనమిస్తున్నాయని షర్మిల తెలిపారు. వ్యవసాయ, విజిలెన్స్ శాఖలు ఈ అక్రమ రవాణాను ఎందుకు అడ్డుకోవడం లేదని నిలదీశారు. కూటమి ప్రభుత్వానిది సాగుకు పెద్దపీట వేయడం కాదని, రైతు మెడపై కత్తిపీట పెట్టడమేనని ఆమె ఘాటుగా విమర్శించారు. ఈ యూరియా సంక్షోభంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి సమాధానం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. బ్లాక్ మార్కెట్ దందాను తక్షణమే అరికట్టి, ప్రైవేట్ వ్యాపారులపై విజిలెన్స్ దాడులు నిర్వహించాలని కోరారు. యూరియాను అక్రమంగా నిల్వ ఉంచిన వారిపై నిత్యావసర వస్తువుల చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఖరీఫ్ సీజన్‌కు అదనంగా అవసరమైన 1.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను వెంటనే సొసైటీల ద్వారా రైతులకు సరఫరా చేసి ఆదుకోవాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# సూపర్ సిక్స్ సాధ్యం కాదన్నారు - చేసి చూపించాం

మొదటి పేజి తరువాయి

అక్టోబర్ 2 నాటికి అన్ని మున్సిపాలిటీల్లో చెత్తాచెదారం తొలగిస్తామని వెల్లడించారు. ఒక అనారోగ్య సమస్యతో కుటుంబమంతా ఇబ్బంది: గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో అరాచకాన్ని సృష్టించారని, సంక్షేమం, అభివృద్ధి రెండు కార్యక్రమాలూ చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతిఒక్కరి ఆదాయం పెరిగి ఆరోగ్యంగా ఉండాలనేదే తన ఏకైక కోరిక అని తెలిపారు. మన ఆలోచనలు ఎప్పుడూ స్వచ్ఛంగా ఉండాలన్న సీఎం, చెత్త నుంచి సంపద ఎలా సృష్టించాలో ఆలోచిస్తున్నామన్నారు. ఈ వేస్ట్‌ను రీసైక్లింగ్‌కు పంపేలా ఆలోచనలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రజారోగ్యాన్ని వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. నీరు కలుషితమైతే అనేక అంటువ్యాధులు ప్రబలుతాయని, ఒక అనారోగ్య సమస్య వస్తే కుటుంబమంతా ఇబ్బంది పడుతుందన్నారు. ప్రతిఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి: కొన్ని వ్యాధులకైతే లక్షలు ఖర్చు చేయాల్సి ఉంటుందన్న సీఎం, ప్రతిఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. పేదవాడి ఆరోగ్యం కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నామని, పెద్దాపురంలో వంద పడకల ఆస్పత్రికి హామీ ఇస్తున్నానన్నారు. అన్ని రకాల వర్గాలకు మేలు చేసేందుకు కృషి చేస్తున్నామన్న సీఎం, సీ వీడ్‌తో ఆదాయం




పెంచేందుకు చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. ఎవరిని అడిగినా సూపర్ సిక్స్ సూపర్ హిట్ అంటున్నారని అన్నారు. లక్షమంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేస్తామని, అనేకమంది పారిశ్రామికవేత్తలతో ఒప్పందాలు చేసుకున్నామని తెలిపారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేట్‌పరం కాకుండా చూశాం: పోలవరాన్ని పూర్తి చేసి 2027లో జాతికి అంకితం చేస్తామని, రాజధాని అమరావతి రూపురేఖలు మారుస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. పీ-4 ద్వారా పేదప్రజలను ఆదుకుంటున్నామని, పేదలపై పన్నుల భారం తగ్గించాలని కేంద్రం యోచిస్తోందన్నారు. కేంద్రం అనేక ఆర్థిక సంస్కరణలు తీసుకువస్తోందని, ఒక్కో ఇటుక పేరుస్తూ, ఒక్కో మెట్టు ఎక్కుతున్నామని తెలిపారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేట్‌పరం కాకుండా చూశామన్న సీఎం, విశాఖకు రైల్వే జోన్ వస్తోందన్నారు. పిల్లను ఇచ్చినా, తెచ్చుకోవాలన్నా పదిసార్లు ఆలోచిస్తామని అదే విధంగా రాష్ట్రం కోసం కూడా పదితరాల ముందుకు ఆలోచించాలని అభిప్రాయపడ్డారు. పదిసార్లు ఆలోచించి ఓటు వేయాలని, అప్పుడే రాష్ట్ర ప్రగతి సాధ్యమవుతుందన్నారు. వాలంటీర్లు లేకున్నా ఇంటికెళ్లి మరీ పింఛను ఇస్తున్నాం: ఏ పార్టీ అధినేతకూ టీవీ, పేపర్ లేదని, ఒక్క జగన్‌కు మాత్రమే ఉందని, తప్పుడు వార్తలు రాసేందుకే పేపర్, టీవీ పెట్టుకున్నారని విమర్శించారు. నేరచరిత్ర ఉన్నవాళ్లు రాజకీయాల్లోకి వచ్చారన్న సీఎం, అసెంబ్లీలో ప్రతిపక్ష స్థానం దక్కలేదని, అందుకే బయట విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. హత్యలు, నేరాలు చేసేవారిని దగ్గరకు రానీయవద్దన్న సీఎం, మహిళల వ్యక్తిత్వంపై దాడి చేస్తున్నారని దుయ్యబట్టారు. వివేకా హత్య, కోడికత్తి, గులకరాయి పేరుతో డ్రామాలు ఆడారన్నారు. వైఎస్సార్సీపీ నిర్లక్ష్యం వల్ల పోలవరం డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని, చేసిన తప్పును ఇతరులపై నెట్టడం వాళ్లకు అలవాటైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాలంటీర్ల వ్యవస్థ లేకున్నా ఇంటికెళ్లి మరీ పింఛను ఇస్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.

# భారత్‌తో సమస్య ఉంటే ఉత్పత్తులు కొనకండి'

మొదటి పేజి తరువాయి

భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయి. మాకంటూ కొన్ని ప్రయోజనాలున్నాయి. వాటిని కాపాడాల్సిన బాధ్యత మా ప్రభుత్వంపై ఉంది. రైతులు, పాల ఉత్పత్తిదారుల ప్రయోజనాలను రక్షించడం ప్రభుత్వ లక్ష్యం. ఈ విషయంలో మా ప్రభుత్వం రాజీపడే ప్రసక్తే లేదు. భారత్‌తో సమస్య ఉంటే తమ చమురును, శుద్ధిచేసిన ఇతర ఉత్పత్తులను కొనుగోలు చేయొద్దు. వాటిని కొనుగోలు చేయాలని మేం ఎవర్నీ బలవంతం చేయడం లేదు' జైశంకర్ తెలిపారు.

### 'రష్యాతో వాణిజ్యం పెంచకుంటాం'

అలాగే దేశ ప్రయోజనాలతో పాటు ప్రపంచ అవసరాలను దృష్టిలో పెట్టుకునే రష్యా నుంచి భారత్? చమురును కొనుగోలు చేస్తున్నట్లు జైశంకర్ పేర్కొన్నారు. 2022లో చమురు ధరలు భగ్గుమనడం వల్ల అంతర్జాతీయంగా ఆందోళన నెలకొందని అన్నారు. ఆ సమయంలో రష్యా చమురును భారత్? కొనాలనుకుంటే అందులో ఎలాంటి అభ్యంతరం లేదని ప్రపంచవ్యాప్తంగా అభిప్రాయాలు వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఎందుకంటే దాని వల్లే చమురు ధరలు స్థిరీకరిస్తాయని అందరికీ తెలిసిన విషయమే అని వివరించారు. మాస్కోతో తాము వాణిజ్యం పెంచుకోవాలని అనుకుంటున్నట్లు చెప్పారు. అయితే ఉక్రెయిన్-రష్యా యుద్ధంపై భారత్ వైఖరి సుస్పష్టమని, ఆ దేశాల మధ్య ఉద్రిక్తతలు త్వరగా చల్లారని ఆకాంక్షిస్తున్నట్లు జైశంకర్ తెలిపారు. ఇటీవలి అనుభవం నేర్పిన పాఠం ఏమిటంటే ఎప్పుడూ ఒకే సప్లయి చైన్ లేదా ఒకే దేశంపై ఎక్కువగా ఆధారపడకూడదని జైశంకర్ అన్నారు. అంతేకాకుండా ఒకే మార్కెట్‌పై కూడా ఆధారపడకూడదని తెలిపారు. అది ఉత్పత్తికి సోర్స్ కావచ్చు లేదా ఉత్పత్తి నుంచి మార్కెట్ కావచ్చుని చెప్పారు. అంటే ఒకదాని నుంచి పూర్తిగా తెగదెంపులు చేసుకోవటం కాదుని, విస్తృతపరుచుకోవాలని అన్నారు.

### 'గతంలో ఇలా ఏ అధ్యక్షుడిని చూడలేదు'

ఈ సందర్భంగా ట్రంప్ విదేశాంగ విధానంపై ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ప్రస్తుత అమెరికా అధ్యక్షుడిలా విదేశాంగ విధానాన్ని ఇంత బహిరంగంగా వెల్లడించిన ఏ అధ్యక్షుడినీ గతంలో మనం చూడలేదు. ఒక్క భారత్? గురించి కాదు ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాలతో ఆయన డీల్? చేస్తున్న తీరుకు, అనాదిగా వస్తున్న సంప్రదాయ పద్ధతులకు చాలా తేడా ఉంది. ఇక వాణిజ్య అంశాలతో పాటు వాణిజ్యేతర వాటికి కూడా సుంకాలు విధించడం కొత్తగా అనిపిస్తోంది' అని జైశంకర్ అన్నారు. అలాగే భారత్?-పాకిస్థాన్ మధ్య



యుద్ధాన్ని తానే ఆపాను అంటూ ట్రంప్ చేస్తున్న ప్రకటనలను కూడా జైశంకర్ తోసిపుచ్చారు. పాకిస్థాన్?కు సంబంధించిన విషయాల్లో భారత్? ఎటువంటి మధ్యవర్తిత్వాన్ని అంగీకరించదని అన్నారు. గతంలోనూ ఇలాంటి ప్రకటనలు చేసినప్పుడు కూడా భారత్? ఎప్పుడూ అంగీకరించలేదని స్పష్టం చేశారు. రష్యా చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అదనపు టారిఫ్?తో పాటు ఫెనాల్టి కూడా విధించారు. భారత్? నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై ట్రంప్ 50శాతం సుంకం విధించారు.

# ప్రజాస్వామ్యం డెఫిసిట్‌లో ఉంది- రాజ్యాంగం సవాళ్లను ఎదుర్కొంటోంది

మొదటి పేజి తరువాయి

**బాగుండాలని ఆయన అభిప్రాయపడ్డారు.**

### రాజ్యాంగ పరిరక్షణే ధ్యేయం!

"రాజ్యాంగాన్ని నేను సమర్థిస్తున్నాను. ఈ ప్రయాణం ఇలానే కొనసాగుతుంది. రాజ్యాంగాన్ని కాపాడడానికి, రక్షించడానికి నా వంతు కృషి నేను చేస్తూనే ఉంటాను. న్యాయమూర్తిగా నేను చేసిన ప్రమాణం అది" అని గువాహటి హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి అయిన జస్టిస్? రెడ్డి పేర్కొన్నారు.

### గౌరవప్రదమైన అంశం!

ప్రతిపక్షాలు ఏకగ్రీవంగా తనను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నిలబెట్టడం చాలా గౌరవప్రదమైన విషయం అని జస్టిస్ రెడ్డి పేర్కొన్నారు. "మొదటిగా ఇది వైవిధ్యాన్ని సూచిస్తుంది. రెండోది నన్ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. మూడోది ఓటింగ్ బలం. మీరు కనుక ఓటింగ్ బలాన్ని విశ్లేషిస్తే జనాభాలో 63-64 శాతం కంటే ఎక్కువ మందికి నేను ప్రాతినిధ్యం వహిస్తున్నా. ఇంతకంటే గౌరవం ఇంకేముంటుంది" అని ఆయన అన్నారు. జాతీయ ఐక్యను ప్రతిబింబించేలా ఏకాభిప్రాయంతో ఉన్నత రాజ్యాంగ పదవులను భర్తీ చేయాలనే వాదన ఉంది. దీనిపై ఆయన మాట్లాడుతూ, "అవును. ఏకాభిప్రాయం ఉంటే బాగుండేది. అదే నేను కూడా కోరుకుంటున్నాను. కానీ ప్రస్తుత రాజకీయ వ్యవస్థ విచ్ఛిన్నమైందని మీకు తెలుసు. ప్రస్తుత పరిస్థితుల్లో పోటీ అనివార్యం అయ్యింది" అని అన్నారు. 'గతంలో అధికార, ప్రతిపక్ష నేతలు అనేక జాతీయ సమస్యలపై సమన్వయంతో ముందుకు వెళ్లేవారు. దురదృష్టవశాత్తు నేడు అది ఏమాత్రం కనిపించడం లేదు' అని జస్టిస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

### ఇది సిద్ధాంతాల మధ్య పోటీ

"ఉపరాష్ట్రపతి ఎన్నిక తనకు, ఎన్?డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్?కు మధ్య జరిగే పోటీ కాదు. అది రెండు వేర్వేరు సిద్ధాంతాలకు మధ్య జరిగే పోటీ. రాధాకృష్ణన్? ఆర్?ఎస్?ఎస్?కు చెందిన వ్యక్తి. నేను ఆ భావజాలానికి చాలా దూరంగా ఉంటాను. దానికి ఎట్టిపరిస్థితుల్లోనూ మద్దతు ఇవ్వను. ఎందుకంటే నేను



ఉదారవాద రాజ్యాంగపరమైన ప్రజాస్వామ్యవాదిని. కనుక ఇది రెండు సిద్ధాంతాల మధ్య పోటీ అనివార్యం అయ్యింది" అని జస్టిస్ బి.సుదర్శన్? రెడ్డి స్పష్టం చేశారు.

### అంతరాయాలు సహజమే!

"పార్లమెంట్?లో అంతరాయాలు కలిగించడం చట్టబద్ధమైన రాజకీయ కార్యకలాపం. వాస్తవానికి ఇదే పార్లమెంటరీ పద్ధతి. 'అంతరాయం కలిగించడం అంటే ఒక రకంగా తమ అసమ్మతిని తెలియజేయడమే అని' గతంలో దివంగత బీజేపీ నేత అరుణ్ జైట్లీ కూడా అన్నారు. వాస్తవానికి మీరు మాట్లాడడానికి, మీ అభిప్రాయాలను వ్యక్తపరచడానికి అనుమతించకపోతే, అప్పుడు తమ అసమ్మతిని తెలపడానికి అంతరాయం కలిగించడం సమర్థనీయమే. అయితే ఇది ప్రజాస్వామ్య ప్రక్రియలో ముఖ్యమైన అంతర్భాగం కావాలని నేను కోరుకోవడం లేదు" అని జస్టిస్ రెడ్డి స్పష్టం చేశారు.

### అమిత్?షా విమర్శలపై స్పందన

సల్వా జుడుం తీర్పుపై కేంద్ర హోంమంత్రి అమిత్? షా చేసిన విమర్శలను జస్టిస్? సుదర్శన్? రెడ్డి తిప్పికొట్టారు. "అమిత్?షాతో నేను నేరుగా ఘర్షణ పడాలని అనుకోవడం లేదు. సైద్ధాంతిక విభేదాలతో సంబంధం లేకుండా, ప్రతి పౌరుడి జీవితం, స్వేచ్ఛ, ఆస్తిని రక్షించడం న్యాయమూర్తిగా నాకున్న రాజ్యాంగబద్ధమైన విధి. సల్వా జుడుంపై ఇచ్చిన తీర్పు నా వ్యక్తిగతమైనది కాదు. అది సుప్రీంకోర్టు తీర్పు. సుమారు 40 పేజీలు ఉన్న ఆ తీర్పును అమిత్?షా చదవాలని నేను కోరుకుంటున్నాను. నిజానికి ఆయన తీర్పు చదివి ఉంటే, బహుశా నాపై ఇలాంటి వ్యాఖ్యలు చేసుండేవారు కాదు. ఈ విషయంలో నేను చెప్పేది ఇంతే. ఏదైనా చర్చలో మర్యాద అంటూ ఒకటుండాలి. అందుకే ఇక్కడితో ఆ విషయాన్ని నేను వదిలేస్తున్నాను" అని జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.

### సోషలిస్ట్?, సెక్యులర్- వివాదం

విపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థి అయిన జస్టిస్ రెడ్డి కుల గణనకు పూర్తి మద్దతు ప్రకటించారు. అలాగే రాజ్యాంగ పీఠికలో సోషలిస్ట్?, లౌకిక పదాలను చేర్చడాన్ని సమర్థించారు. ఈ పదాలు చేర్చకముందు రాజ్యాంగంలో అంతర్లీనంగా ఈ భావాలు ఉన్నాయని అన్నారు. "అత్యవసర పరిస్థితి ఉన్నప్పుడు 42వ రాజ్యాంగ సవరణ ద్వారా, రాజ్యాంగంలో సోషలిస్ట్, సెక్యులర్ పదాలు చేర్చిన మాట వాస్తవమే. అయితే తరువాత అధికారంలోకి వచ్చిన జనసంఘ్ కూడా దీనిని ఏకగ్రీవంగా ఆమోదించిన విషయం గుర్తుంచుకోవాలి" అని ఆయన పేర్కొన్నారు.

### గాంధీ, నెహ్రూ, అంబేద్కర్?

నేడు గాంధీజీ, నెహ్రూ, అంబేద్కర్? గురించి రకరకాల కథనాలు వస్తున్నాయి. దీనిపై జస్టిస్ రెడ్డి స్పందిస్తూ, "మీరు పైపైనే చూస్తే చాలా అపోహలు, అపార్థాలు వస్తాయి. కానీ వారు ముగ్గురూ గొప్ప ప్రజాస్వామ్యవాదులు, రిపబ్లికన్లు, వారు రాజ్యాంగ నీతి, నైతికతలను విశ్వసించారు. వారిని వేర్వేరుగా చూడడం దేశ ప్రయోజనాలకు మంచిది కాదు. ఒకరికి మద్దతు ఇవ్వడం, మరొకరిని వ్యతిరేకించడం, తప్పుడు కథనాల్ని సృష్టించడం దేశానికి ఏమాత్రం మంచిది కాదు" అని అభిప్రాయపడ్డారు.

## త్వరలో చంద్రయాన్?- 4'- 'ఇది భారత్‌కు స్వర్ణయుగం'

మొదటి మాడ్యూల్ 2028 నాటికి ప్రారంభమవుతుంది. ప్రధానమంత్రి (నెక్స్ట్ జనరేషన్ లాంచర్)కు ఆమోదం తెలిపారు. 2040 నాటికి భారత్? చంద్రునిపై అడుగుపెట్టనుంది" అని వి. నారాయణన్ తెలిపారు.

### ప్రధానమంత్రి మోదీ ఆలోచన అదే!

ఆ తర్వాత గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా మిషన్? విజయాన్ని నారాయణ్ ప్రస్తావించారు. భారత్? తన గగన్‌యాత్రిని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి పంపగలిగిందని తెలిపారు. ఆ విజయానికి ప్రధానమంత్రి మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. భారత్ తన సొంత రాకెట్‌లో అంతరిక్షంలోకి పంపే ముందు "గగన్‌యాత్రి"ని ఐఎస్?ఎస్?కు పంపాలనేది ప్రధానమంత్రి మోదీ ఆలోచన అని ఆయన వెల్లడించారు. "మన 'గగన్ యాత్రికుల్లో' ఒకరిని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి పంపడం మనం సాధించిన ప్రధాన విజయాలలో ఒకటి. మోదీ దార్శనికత ఈరోజు గొప్ప విజయానికి దారితీసింది. శుక్లా ఐఎస్?ఎస్?కు వెళ్లి సురక్షితంగా తిరిగి వచ్చారు. ఆయన ముగ్గురు సహచరులను కూడా మర్చిపోలేం. నలుగురు వ్యక్తులు మాకు సమానంగా వ్యక్తులేనని నేను ఎప్పటి నుంచో చెబుతున్నా" అని ఆయన అన్నారు.

### ఇది స్వర్ణయుగం: శుక్లా

మరోవైపు, అంతరిక్ష పరిశోధనలో భారతదేశానికి ప్రస్తుత సమయాన్ని స్వర్ణ యుగంగా శుభాంశు శుక్లా అభివర్ణించారు. భారత అంతరిక్ష కార్యక్రమం పట్ల ప్రపంచం మొత్తం ఉత్సాహంగా ఉందని తెలిపారు. ఒక్క మ న దేశానికే పరిమితం కాదని శుక్లా నొక్కిచెప్పారు. భారత అంతరిక్ష మిషన్ల పట్ల జపాన్, యూరోపియన్ అంతరిక్ష సంస్థలు చాలా ఉత్సాహంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. గగన్‌యాన్, భారత్ అంతరిక్ష కేంద్రం మిషన్ల రూపంలో భారత్ చాలా పెద్ద ఆశయాలను కలిగి ఉందని శుక్లా తెలిపారు. "మనకు ముందుకు కొన్ని పెద్ద ఆశయాలు ఉన్నాయి- గగన్‌యాన్ మిషన్, భారతీయ అంతరిక్ష స్టేషన్, చంద్రునిపై అడుగుపెట్టడం. ఇక్కడ కూర్చున్న పిల్లలందరూ ఉత్సాహంగా ఉండటం దీనికి అవసరం. మాకు మీరు కావాలి. మనకు ఉన్న ధైర్యమైన ఆశయాలను సాధించడానికి, మాకు మొత్తం దేశ వనరులు అవసరం. నేను ఇక్కడ చూస్తున్న ఈ ఉత్సాహం ఈ గదికే పరిమితం కాకూడదు" అని ఆయన అన్నారు. "మేం ఏమి చేయాలనుకుంటున్నామో మీకు ఉత్సాహంగా ఉంది. నేను కూడా చాలా ఉత్సాహంగా ఉన్నాను. రెండేళ్ల క్రితం మేం ఈ వేడుకను జరుపుకోలేదు. ఒక సంవత్సరం లోపు మేం నిర్మించగలిగిన ఉత్సాహం ఇదే" అని చెప్పారు.

## ఏడు అంశాలు ఎజెండాగా పీఏసీ సమావేశం

ఈ సందర్భంగా ఓటు చోరీ లోగోను సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు.

**ఇక 'వోట్ చోరీ'పై ప్రజల్లోకి వెళ్లనున్న కాంగ్రెస్**

### ఎజెండా అంశాలు ఇవే:

పీఏసీ సమావేశం ఏడు ఎజెండాలపై చర్చ జరుగుతోంది. హైకోర్టు తీర్పు నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు, ఏఐసీసీ పిలుపు మేరకు ఓట్ చోరీ, గద్దీ చోడ్ ఉద్యమాన్ని రాష్ట్రంలో విస్తృతంగా చేపట్టే అంశం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజాపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లడం, జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహాలు, రాష్ట్రంలో పార్టీ సంస్థాగత నిర్మాణం, పెండింగ్ లో ఉన్న కమిటీల ఏర్పాటు, యూరియా కొరత పై బీఆర్ఎస్, బీజేపీ చేస్తున్న రాజకీయంతో పాటు ఇతర అంశాలపై ఈ సమావశంలో చర్చిస్తున్నారు.

వాడిని ఎన్కౌంటర్ చేయాలి.. లేదంటే మేము ఆత్మహత్య చేసుకుంటాం : సహస్ర పేరెంట్స్

### బీఆర్ఎస్ దుష్ప్రచారం: మహేశ్ కుమార్ గౌడ్

దేశంలో ఓట్ చోరీ పెద్దఎత్తున జరిగిందని బీజేపీ ఓట్ చోరీ తోనే మూడో సారి గెలిచిందని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ విషయంలో రాహుల్ గాంధీ చేస్తున్న ఉద్యమాన్ని రాష్ట్రంలో విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన అద్భుతమైన ఫలితాలు ఇస్తున్నదని రైతు భరోసా, రుణమాఫీ, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం లాంటి కార్యక్రమాలు మంచి స్పందన వస్తున్నాయని చెప్పారు. టీపీసీసీ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రకు ప్రజల్లో మంచి స్పందనతో పాటు ప్రజలు బ్రాహ్మరథం పడుతున్నారన్నారు. స్థానిక సంస్థలు ఎన్నికల్లో మనం ఘన విజయం సాధించేందుకు మంచి అవకాశాలు ఉన్నాయని చెప్పారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల ను కూడా మనం చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో యూరియా కొరతపై బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తూ రైతుల్లో భయాందోళనలు సృష్టిస్తోందన్నారు. వీటన్నింటినీ చర్చించి ఒక ప్రణాళికతో ముందుకుపోదామని చెప్పారు.

# పారదర్శక పాలన అందించేలా చేయడమే చట్టం ముఖ్య ఉద్దేశం..!

### చట్టాన్ని అర్థం చేసుకొని నిర్దిష్టంగా అమలు చేయాలి.

### సమాచార హక్కు చట్టం కమిషనర్ పీవీ శ్రీనివాసరావు.




**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసాన్ని కల్పించి, పారదర్శక పాలన అందించేలా చేయడమే సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశం: సమాచార కమిషనర్ పీవీ శ్రీనివాసరావు.ప్రజలు కోరిన సమాచారాన్ని వారికి తెలియజేస్తే ప్రభుత్వం పట్ల విశ్వాసం పెరుగుతుంది: సమాచార కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి.సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తుదారు కోరిన సమాచారాన్ని సకాలంలో అందజేయాలి: సమాచార కమిషనర్ వైష్ణవి మెర్లలి ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసాన్ని కల్పించి, పారదర్శక పాలన అందించేలా చేయడమే సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర సమాచార కమిషనర్ పీవీ శ్రీనివాసరావు అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం-2005పై పిఐఓ లు, ఏపీఐఓ లకు నిర్వహించిన అవగాహన సదస్సుకు రాష్ట్ర సమాచార కమిషనర్లు పీవీ శ్రీనివాసరావు, బోరెడ్డి అయోధ్య రెడ్డి, వైష్ణవి మేర్ల హాజరయ్యారు. జిల్లా కలెక్టరేట్ కు చేరుకున్న సమాచార కమిషనర్లకు అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య పూల మొక్కలను బహుకరించి స్వాగతం పలికారు. అనంతరం వారు పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా అవగాహన సదస్సులో కమిషనర్ పీవీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసాన్ని కల్పించి, పారదర్శక పాలన అందించేలా చేయడమే సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశమని అన్నారు. పౌర సమాజంలో అనేక వ్యక్తుల ఆలోచనల నుంచి పుట్టిందే ఈ సమాచార హక్కు చట్టం అని తెలిపారు. పి ఐ ఓ లు, ఏపీఐవోలు సమాచార హక్కు చట్టం అంటే తప్పించుకునే ధోరణిని వదిలేసి, ఈ చట్టాన్ని అర్థం చేసుకొని నిర్దిష్టంగా అమలు చేసి దేశంలోనే ఆర్టిఐ దరఖాస్తుల పరిష్కారంలో రాష్ట్రాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టేలా చేయాలని సూచించారు. పి ఐ ఓ స్థాయిలో దరఖాస్తులను పరిష్కరిస్తే పై స్థాయికి వచ్చే అవకాశం ఉండదని, తద్వారా పెండింగ్ దరఖాస్తులు ఉండే అవకాశం కూడా ఉండదని చెప్పారు. గత మూడున్నర ఎళ్ళుగా సమాచార కమిషనర్ల నియామకం లేకపోవడంతో చాలా అప్లికేషన్లు పెండింగ్ లో ఉన్నాయని వాటిని ఈ జిల్లాల పర్యటన ద్వారా అందరికీ అవగాహన కల్పించి, పరిష్కరించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.బోరెడ్డి అయోధ్య రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పథకాలను సక్రమంగా అమలు చేసి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావడంలో సమాచార హక్కు చట్టం పాత్ర కీలకమని తెలిపారు. సమాచార హక్కు చట్టం ప్రజలకు ప్రభుత్వం మీద విశ్వాసాన్ని కలుగజేస్తుందని, ప్రజలు కోరిన సమాచారాన్ని వారికి తెలియజేసే బాధ్యత అధికారులపై ఉందని గుర్తు చేశారు. ప్రతి కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డు, అందులో పి ఐ ఓ, ఏపీఐవో వివరాలు, అదేవిధంగా ప్రభుత్వ అధికారుల బాధ్యతలను తెలియజేసే 4(1)( బి) తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. గత మూడున్నర ఏళ్లుగా రాష్ట్రంలో సమాచార కమిషన్ కు కమిషనర్ల నియామకం లేకపోవడంతో 18 వేల అప్పీళ్లు పెండింగ్ లో ఉన్నాయని, జిల్లాల పర్యటన ద్వారా వాటిలో ఇప్పటివరకు 3500 దరఖాస్తులు పరిష్కరించినట్లు తెలిపారు. ప్రజలు కోరిన సమాచారాన్ని వారికి తెలియజేస్తే వారికి మీ పట్ల ప్రభుత్వం పట్ల విశ్వాసం పెరుగుతుందని తెలియజేశారు. వైష్ణవి మెర్ల మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తుదారు కోరిన సమాచారాన్ని సకాలంలో అందజేయాల్సిన బాధ్యత పిఐఓల పైన ఉందని గుర్తు చేశారు. మొదటి 30 రోజుల్లో వారికి తప్పనిసరిగా రిప్లై ఇవ్వాలని ఆమె గుర్తు చేశారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పెండింగ్లో ఉన్న ప్రతి సమాచార హక్కు దరఖాస్తును పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తులకు సమాచారం ఇవ్వగలిగేలా ఉన్నప్పటికీ కొందరు ఇతరులకు బదిలీ చేస్తున్నారని, అలా అనవసరంగా బదిలీ చేయవద్దని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ సమాచార హక్కు చట్టానికి సంబంధించి వస్తున్న దరఖాస్తులను పరిష్కరించడంలో కమిషనర్లు సూచించిన ప్రకారం అనుసరించి దరఖాస్తులను పిఐఓ స్థాయిలోనే పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని అన్నారు. రాబోయే రోజుల్లో జిల్లాలో పెండింగ్ దరఖాస్తులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో అన్ని జిల్లా శాఖల అధికారులు, పి ఐ ఓ లు ఏపీఐవోలు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

### ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల దీక్ష





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా బకాయి పడ్డ ఫీజు రియంబర్స్మెంట్లనూ విడుదల చేయాలని, ఫీజుల భారంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొవలసి వస్తోందని, ప్రభుత్వం పెండింగ్ లో ఉన్నస్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక చౌక్ వద్ద విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ ఎఫ్ ఐ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక ధర్నా చౌక్ వద్ద జిల్లాకు సంబంధించిన గత మూడు సంవత్సరాలుగా బకాయి పడ్డ ఫీజు రియంబర్స్మెంట్లనూ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు దీక్షకి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలు అధ్యక్షతనగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, మాజీ రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వర్ , ఐద్వా జిల్లా కార్యదర్శి బి. సుజాత ఈ దీక్షను ప్రారంభించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రాచకొండ విఘ్నేష్ మాట్లాడుతూ ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను విడుదల కాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని వారికి ఆత్మహత్యలు శరణ్యమా అన్నట్టుగా ప్రభుత్వం వ్యవహరించడం బాధాకరమని అవేదన వ్యక్తం చేశారు. దాంతోపాటు కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో అధికారంలోకి వచ్చిన వెంటనే ఫీజు బకాయిలను విడుదల చేస్తాం అని హామీ ఇచ్చిన ఇప్పటివరకు పట్టించుకోకపోవడం దారుణం అని అన్నారు. ఈ రాష్ట్రంలో లిక్కర్ కి మంత్రి ఉండొచ్చుగానీ సమాజాన్ని మార్చే విద్యా వ్యవస్థకు మాత్రం మంత్రి లేకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. అదేవిధంగా పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మొటిక్ ఛార్జీలను 3000 వేలకు పెంచాలని అన్నారు. అదే విధంగా సంక్షేమ హాస్టల్లో మౌళిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమవుతుందని అన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే ఈనెల 30న విద్యార్థి లోకం తో జిల్లా కలెక్టరేట్ ను ముట్టడి చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు దీపిక, రాష్ట్ర కమిటీ సభ్యులు రాజు కుమార్, నగర అధ్యక్ష కార్యదర్శులు అజాద్, చక్రి , నవీపేట్ మండల కార్యదర్శి గోవింద్, నగర నాయకులు నాయకులు గణేష్, సతీష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# దళితులకు వరంగా రాజీవ్ కళ్యాణ మండపం

### రూ.కోటి 27లక్షలతో సాగుతున్న పనులను పరిశీలించిన రజితపరమేశ్వర్ రెడ్డి..





**అక్షర విజేత, ఉప్పల్ :** మేడ్చల్ జిల్లా ఉప్పల్ మండలంలోని దళితులకు త్వరలోనే రాజీవ్ కళ్యాణ మండపం అందుబాటులోకి రానుంది. హరిజన బస్తీలో రూ.కోటి 27 లక్షలతో రాజీవ్ కళ్యాణ మండపం నిర్మాణం పనులు వేగంగా సాగుతున్నాయి. కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి శనివారం మండప నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.మండప నిర్మాణాన్ని గతంలో రూ.42 లక్షలతో చేపట్టారు. ఇటీవల మరో రూ.85లక్షలతో పనులను చేపట్టగా వేగంగా సాగుతున్నాయి. ఈ కార్యక్రమం లో డిఈ వేనల్లాగౌడ్ ,ఏఈ రాజ్ కుమార్ ,బాకారం లక్ష్మణ్ ,ఏసూరి యాదగిరి ,లింగంపల్లి రామకృష్ణ ,ఆకారపు అరుణ్,ఈగ ఆంజనేయులు ముదిరాజ్,సల్లా ప్రభాకర్ రెడ్డి,గుండె అశోక్,తోకట నరేష్,తోకట నర్సింగ్,సి డి వెంకటేష్,బకారం వెంకటేష్,తోకట రాజు,బకారం అరుణ్,గుడిస్స రాజు,ఒకాస్ నరేందర్,సీదు గుండె సాయి,గుండె పుణేందర్,మండల్ నాగరాజు,బోడిగ మల్లేష్ గౌడ్,బకారం మల్లికార్జున్,తోకట కన్నా గుండె సాయిలు,ప్రేమ్,అఫ్గల్ పాల్గొన్నారుతదితరులు పాల్గొన్నారు.

# స్వదేశీ నినాదంతోనే భారత ఆర్థిక అభివృద్ధి

### స్వదేశీ జాగారం మంచ్ భాగ్యనగర్ కన్వీనర్ చక్రాల వివేకానంద.




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** స్వదేశీ ఉత్పత్తుల వినియోగం కూడా దేశసేవలో ఒక భాగమని, స్వదేశీ భావజాలాన్ని ప్రజల్లో నాటుతూ, ఆచరణలోకి తీసుకురావడానికి స్వదేశీ జాగరణ మంచ్ నిరంతర కృషి చేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక, రాజకీయ అనిశ్చితులు పెరుగుతున్న ఈ కాలంలో అమెరికా, పాశ్చాత్య దేశాలు రక్షణాత్మక విధానాలు అవలంబిస్తూ అధిక పన్నులు, అన్యాయపూర్వక అడ్డంకులతో ప్రపంచ ఎగుమతులను అడ్డుకుంటున్నాయి. మరోవైపు, చైనా వంటి దేశాలు అధిక ఉత్పత్తి సామర్థ్యాన్ని ఉపయోగించి అతి తక్కువ ధరలో, నాసిరకం వస్తువులను డంప్ చేస్తూ, మన భారత తయారీ రంగాన్ని బలహీనపరుస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో స్వదేశీ ఆచరణ మన జాతీయ ప్రయోజనాలను కాపాడే ప్రధాన ఆయుధం అని ఇంకా విదేశీ వస్తువుల వినియోగాన్ని తగ్గించడం, స్థానిక ఉత్పత్తులు ప్రోత్సహించడం వంటి చర్యలు అవసరం. ఇవి దేశ ఆర్థిక శక్తిని పెంచి, స్థానిక ఉపాధి, వికేంద్రీకృత అభివృద్ధిని ప్రోత్సహిస్తాయి అని శనివారం జరిగిన కళాశాలల సమ్మేళనం, విద్యార్థులు వందల సంఖ్యలో ర్యాలీలో స్వదేశీ జాగారం మంచ్ భాగ్యనగర్ కన్వీనర్ చక్రాల వివేకానంద ప్రసంగించారు. అయనతో పటు ఏబీవీపీ వనస్థలిపురం నగర కార్యదర్శి అనిమల్ల నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి స్వర్ణకార సంఘం నూతన కార్యవర్గం



**అక్షరవిజేత, రాయికల్:** రాయికల్ పట్టణ కేంద్రంలో మండల స్థాయి స్వర్ణకార సంఘం భవనములో శనివారం రోజు మండల స్వర్ణకార సంఘ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జగిత్యాల జిల్లా స్వర్ణకార అధ్యక్షుడు మూగల మారుతి ఆధ్వర్యంలో మండల స్థాయి స్వర్ణకార ఎన్నికల నిర్వహకులుగా తొగిటి లక్ష్మీనారాయణ, కొమురవెల్లి రాజేందర్ లు కార్యవర్గమును ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. మండల స్థాయి స్వర్ణకార అధ్యక్షునిగా మూగల సంజీవ చారి, ప్రధాన కార్యదర్శిగా తొగిటి గోపి ఉపాధ్యక్షులుగా సాగర్, చారి, కోశాధికారిగా పొలాస సింహాచారి, సంఘ ముఖ్య సలహాదారులుగా గన్నవరం గంగాధర్, బెజ్జారపు ప్రసాద్, దురిశెట్టి వెంకటరాజం, తోగిటి సత్తయ్య,సహాయకార్యదర్శులుగా సత్యం, శ్రీనివాస్, రమేష్, శ్రీనివాస్ లుగా కార్యవర్గ సభ్యులుగా తిరుపతి, విక్రమ్, రమణయ్య, రవీందర్, శ్రీనివాస్, సుకుమార్ సుధాకర్ లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, జిల్లా స్థాయి స్వర్ణకార బాధ్యులు, పట్టణ స్వర్ణకారులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సబ్సిడీ వినియోగించుకోవాలి

### ఉద్యానవశాఖ అధికారి రుద్ర వినాయక్



**అక్షరవిజేత, ఏర్గట్ల :** ఉద్యాన శాఖ ద్వారా అమలవుతున్న నేషనల్ మిషన్ అన్ ఎడిబుల్ ఆయిల్స్ – ఆయిల్ పామ్ పథకం' లో భాగంగా ఇచ్చే సబ్సిడీలు ఈ సంవత్సరం ఆఖరని వాటిని సద్వినియోగం చేసుకోవాలని బాల్కొండ డివిజనల్ ఉద్యాన అధికారి రుద్ర వినాయక్ తెలిపారు. ఈ సందర్భంగా తొర్తి గ్రామంలో రైతులకు పథకం గురించి రైతులకు వివరించారు. ఆయిల్ ఫాం పథకంకింద అందించే సబ్సిడీలను మండల వ్యవసాయ అధికారి వైష్ణవ్ తో కలిసి వివరించారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న డ్రిప్, మొక్కల సబ్సిడీలను ఉపయోగించుకొని రైతులందరూ ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని ఉద్యాన, వ్యవసాయ అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓ మనీషా, ఫ్రీ యూనిక్ ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులు ప్రేమ్ సింగ్ రైతులు పాల్గొన్నారు.

# కట్ట మైసమ్మ తల్లి దేవాలయంలో అమావాస్య పూజా కార్యక్రమం





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** చిన్న తోకట్టలోని కట్ట మైసమ్మ తల్లి దేవాలయంలో అమావాస్య సందర్భంగా శనివారంనిర్వహించిన పూజా కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు. ఆయన స్థానికులకోసం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి, పూజా కార్యక్రమానికి ఆకర్షణీయతను జోడించారు. క్రోడీగా స్థానికులు ఈ కార్యక్రమంలో హాజరై భాగస్వామ్యమయ్యారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డ్ మాజీ బోర్డు సభ్యుడు జంపన ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముప్పిడి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్ల చిన్నారిపై పిచ్చికుక్క దాడి



**అక్షర విజేత , నందిపేట్ :** నందిపేట మండల కేంద్ర రాజ్ నగర్ దుబ్బ ప్రాంతంలోని వడ్డెర కాలనీలో శనివారం మధ్యాహ్నం 3 గంటలకు అల్లెపు అక్షర రెండు సంవత్సరాల చిన్నారి తన ఇంటి ముందట ఆడుకుంటుండగా పిచ్చికుక్క వచ్చి విచక్షణ రహితంగా దాడి చేయడంతో అక్షర కు తీవ్ర గాయాలయ్యాయి. కుక్క దాడి చేస్తుండగా గమనించిన అక్షర అమ్మమ్మ కర్రతో ఎంత తరిమిన వదలకుండా చిన్నారిని కరవడంతో తలకు, చెంప, బుజము ప్రాంతంలో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే చిన్నారిని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లగా పరిస్థితి విషమంగా ఉండడంతో అంబులెన్స్ లో జిల్లా ఆస్పత్రికి తరలించారు. నందిపేట మండల కేంద్రంలో కుక్కల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. మహిళలు చిన్నపిల్లలు బయటకు వెళ్లాలంటేనే భయంతో వణుకుతున్నారు. ప్రధాన కూడళ్ళ వద్ద గుంపులు గుంపులుగా సుమారు 50 నుంచి60 కుక్కలు స్వైరా విహారం చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. వెంటనే అధికారులు తగు చర్యలు చేపట్టి ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# భాగ్యనగర్ గణేష్ సదస్సులో పాల్గొన్న బొంతు శ్రీదేవి యాదవ్






**అక్షర విజేత, కాప్రా :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపాలిటీ పరిధిలోని కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ లో నిర్వహించిన భాగ్యనగర్ గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని సదస్సులో జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూనే ప్రజల భద్రత, పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి అన్నారు.మట్టి విగ్రహాలనే వినియోగించి పర్యావరణాన్ని కాపాడుకోవాలి.శబ్ద కాలుష్యం నియంత్రణ కోసం స్పీకర్ల ధ్వనిని పరిమితిలో ఉంచాలి.విద్యుత్ తీగలు సురక్షితంగా అమర్చేలా చర్యలు తీసుకోవాలి.మహిళలు, పిల్లల భద్రత కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి.ప్రసాదం, త్రాగునీరు పరిశుభ్రతతో అందించాలి.ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసు, వాలంటీర్ల సహకారం పొందాలి.అగ్ని ప్రమాదాలు జరగకుండా పటాకులు, మంటలు జాగ్రత్తగా వాడాలి.చెత్తను ఎక్కడ పడితే అక్కడ పారవేయకుండా పరిశుభ్రతను కాపాడాలి.విగ్రహాల విసర్జనను పర్యావరణానికి హాని కలగకుండా క్రమబద్ధంగా నిర్వహించాలి.ప్రతి ఒక్కరూ ఈ సూచనలను పాటిస్తే గణేష్ ఉత్సవాలు మరింత భక్తి, ఆనందం, సురక్షిత వాతావరణంలో జరుగుతాయి అని శ్రీదేవి యాదవ్ అన్నారు.

# అంగరంగ వైభవంగా ఎన్కతల శనేశ్వర స్వామికి తైలాభిషేకాలు

### వేలాదిగా తరలివచ్చిన భక్తులు

### ఆలయ ఈవో వి నరేందర్





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలోని ప్రసిద్ధిగాంచిన వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండల పరిధిలోని ఎన్కతల గ్రామంలో శనివారం శని అమావాస్య పురస్కరించుకొని సద్గురు శంకర్ భారత్ మహారాజ్ ఆశ్రమంలో శ్రీ శనేశ్వర స్వామికి అంగరంగ వైభవంగా భక్తులు తైలాభిషేకాలు నిర్వహించారు. శని అమావాస్య శని త్రయోదశి శనేశ్వర స్వామికి అతి ప్రీతి అయిన రోజులని భక్తుల నమ్మకం. ఈ రోజులలో శనీశ్వర స్వామికి నల్ల నువ్వుల నూనె, నల్లని గుడ్డతో తైలాభిషేకాలు నిర్వహిస్తే భక్తులు కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. శనివారం శని అమావాస్య రావడంతో ఉదయం నుండే వేలాది సంఖ్యలో భక్తులు దూర ప్రాంతాల నుండి తరలివచ్చారు. భక్తుల సౌకర్యార్థం దేవాలయ దేవాదాయ శాఖ ఈవో భక్తులకు అన్నదాన కార్యక్రమముతో పాటు త్రాగునీటి వసతిని కల్పించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వికారాబాద్ జిల్లా పోలీసులు సహకరించినట్లు ఆలయ ఈవో వి నరేందర్ తెలిపారు. దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఆర్టీసీ వారు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయకపోవడంతో భక్తులు నాన అవస్థలు పడ్డారు.

# క్రీడల్లో రాణించి జిల్లాకు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తేవాలి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు






**అక్షర విజేత, గణపురం:** జాతీయ క్రీడ దినోత్సవం సందర్భంగా జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఆచార్య జయశంకర్ విగ్రహం నుండి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ క్రీడా మైదానం వరకు జాతీయ క్రీడా దినోత్సవ రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శాసనసభ్యులుగండ్రసత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రఘు, వివిధ శాఖల అధికారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జెండా ఊపి రన్ ప్రారంభించి క్రీడా జ్యోతి తో రన్ ప్రారంభించారు. ప్రజల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే కాకుండా, శారీరక దృఢత్వం, ఆరోగ్యకరమైన జీవనశైలికి క్రీడల ప్రాధాన్యతను ఈ సందర్భంగా ప్రముఖులు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎస్పి కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మీ, జిల్లా క్రీడల శాఖ అధికారి రఘు, అధికారులు, అనధికారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# వడ్డీ వ్యాపారులపై పోలీసుల తనిఖీలు

కమిషనరేట్ పరిధిలో 10 టీంలతో సోదాలు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లాలో వడ్డీ వ్యాపారుల దందాలపై పోలీసుశాఖ ఆకస్మిక సోదాలతో హల్ చల్ గా మారింది. శనివారం నిజామాబాద్ నగరంతోపాటు ఆర్మూర్, బోధన్ డివిజన్లలో లైసెన్సులు లేకుండా వడ్డీ వ్యాపారాలు నిర్వహిస్తూ అధిక వడ్డీలతో ప్రజలను ఇక్కట్లకు గురిచేస్తున్నట్లు ఫిర్యాదులు రావడంతో వడ్డీ వ్యాపారులపై ప్రత్యేక పోలీసుల బ్రుందం దాడులు నిర్వహించి వారివద్ద భారీగా నగదు, చెక్కులు తదితర రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో ఏక కాలంలో సంబందిత పోలీసు బ్రుందాలు ఎసిపిల పర్యవేక్షణలో సిఐలు,ఎస్ఐల ఆధ్వర్యంలో పది టీంలతో సోదాలు నిర్వహించి తనఖిలతో హడలెత్తించారు. ఈ సందర్భంగా వడ్డీవ్యాపారుల లావాదేవీలను పరిశీలించి సంబందిత వివరాలను సిపికి అందజేయనున్నారు. తదుపరి సిపి ఆదేశాల మేరకు వడ్డీ వ్యాపారులపై కేసులు నమోదుచేసే అవకాశ ముంది.

# ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు



**అక్షరవిజేత, రాయికల్:** రాయికల్ మండలం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం రోజున మండలఅభివృద్ధికార్యాలయంలో ఎంపీడీవోను కలిసి వినపత్రం అందజేశారు. రాయికల్ మైతాపూర్ మరియు రాయికల్ రామాజీపేట మధ్య వంతెన నిర్మాణం చేపట్టినప్పటికీ వంతెనకు అటువైపు ఇటువైపు రహదారి అసంపూర్తిగానే ఉందని అసలే వర్షాకాలం కావడంతో చినుకు పాడితే చిత్తడి లాగా బురదమయమై మండల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఆటంకాలు ఎదుర్కొంటూ ఇబ్బందులు పడుతున్నారని అధికారులు ఇప్పటికైనా నాణ్యమైన రోడ్డు వేసి రాకపోకలు సజావుగా జరిగేలా చూడాలని భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ ఆదేశాల మేరకు ఎంపీడీవో కు వినతి పత్రం సమర్పించామని బిజెపి మండల అధ్యక్షుడు ఆకుల మహేష్ అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కురుమ మల్లారెడ్డి, కార్యదర్శి సాయిరాజ్, మైతాపూర్ మాజీ ఎంపిటిసి రాజనాల మధు, జగిత్యాల జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు తోగిటి లక్ష్మీనారాయణ ఉపాధ్యక్షులు ఉడుత రవీందర్ సంకోజి మహేష్, మరియు నాయకులు అంగడి పరమేశ్వర్, సత్యనారాయణ, రవీందర్, శ్రీరాంగౌడ్, రాజేష్, రాజారెడ్డి, భాజపా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలి

బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మోతే కర్ణాకర్ రెడ్డి



**అక్షర విజేత, గణపురం:** గణపురం మండలంలో యూరియా లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం జిల్లా యంత్రాంగం స్పందించి రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని గణపురం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు సంక్షేమం విషయంలో మాట తప్పిందని కనీసం రైతులకు యూరియా అందించలేని దుస్థితి ఏర్పడిందని ఇప్పటికైనా ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందని లేనిపక్షంలో రైతుల కోసం రైతు సంక్షేమం కోసం ధర్నా చేస్తామనిఅన్నారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ సర్పంచులు తోట మానస శ్రీనివాస్, పెంచల రవీందర్, నాయకులు బైరగాని కుమారస్వామి, ఉడుత సాంబయ్య, పేరాల దేవేందర్ రావు, మామిండ్ల సాంబయ్య, గాజర్ల చింటూ, వాజిద్, తదితరులు ఉన్నారు.

# వినాయక నవరాత్రులు పండగల సందర్బంగా

ముందస్తుగా 13 మందిని బైండోవర్







**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఈనెలలో జిల్లాలో గణేష్ విగ్రహాల నిమజ్జనం, మిలాద్-ఉల్-నబి, దుర్గామాత ఉత్సవాలు పర్వదినాల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లాలో మందస్తుగా (13)మందిని బైండోవర్ చేసినట్లు ఆదనపు జిల్లా మెజిస్ట్రేట్, కమిషనర్ ఆఫ్ పోలీస్ పి.సాయి చైతన్య ఒక ప్రకటనలో తెలిపారు. గణేష్ విగ్రహాల నిమజ్జనం, మిలాద్-ఉల్-నబి, దుర్గామాత ఉత్సవం సందర్భంగా జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ప్రజలు పండగలు జరుపుకోవాలని ఎలాంటి అల్లర్లు, సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టడం జరుగుతుందని ప్రజలు సహకరించాలని పి. సాయి చైతన్య తెలిపారు. ఆదనపు జిల్లా మెజిస్ట్రేట్, కమిషనర్ ఆఫ్ పోలీస్, నిజామాబాద్ ఆదేశాల ప్రకారం డిజె ఆపరేటర్లు, డిజె యజమానులు, ట్రబుల్ మాంగర్స్ , బోధన్ డివిజన్ పరిధిలో గల వివిధ పోలీస్ స్టేషన్లలో గతంలో నమోదైన కేసులలోని నిందితులను వచ్చే 6 నెలల పాటు సత్ప్రవర్తనను కొనసాగించుటకు డి.జె యజమానులకు రూ.2 లక్షలు, ట్రబుల్ మాంగర్స్ కు 1 లక్ష, డిజె ఆపరేటర్లకు రూ.50వేల స్వంత పూచీకత్తు బైండ్ ఓవర్ చేయబడ్డారని తెలిపారు. పై పూచీకత్తు కాలంలో మళ్ళీ నేరాలు చేసినట్లయితే పూచీకత్తు ఇచ్చిన రూపాయలను జప్తు చేయబడుతుందని, లేని యెడల జైలు శిక్ష విధించబడుతుందని సిపి పేర్కొన్నారు. బోధన్ టౌన్ పోలీస్ స్టేషన్ - 02, బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ - 05, ఎడపల్లి పోలీస్ స్టేషన్ - 03, రుద్రూర్ పోలీస్ స్టేషన్-03, మొత్తం (13) కేసులలో బైండోవర్ చేయడం జరిగిందని సిపి తెలిపారు.

# యువత రవి కుమార్ ని ఆదర్శంగా తీసుకోవాలి.. జువ్వాడి గ్రామస్తులు



**అక్షరవిజేత,గాంధారి :** గాంధారి మండలంలోని జువ్వాడి గ్రామానికి చెందిన రవికుమార్ 6 ప్రభుత్వ ఉద్యోగాలు రాగ ఇటీవల గ్రూప్2 కు కూడ సెలెక్ట్ కావడం జరిగింది విషయం తెలిసిన జువ్వాడి గ్రామస్తులు రవికుమార్ ఈరోజు ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగాగ్రామస్తులు మాట్లాడుతూ పేద కుటుంబంలో జన్మించి ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకొని అంచెలంచెలుగా గ్రూప్ 2 వరకు ఎదగడం జరిగింది వారిని చూస్తే చదువుకు పేదరికం అడ్డుకాదు అనిపిస్తుంది వారిని ఆదర్శంగా తీసుకుని యువత కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగాలలో రాణించాలని గ్రామస్తులు అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ గుర్రం బాలయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బద్దం వెంకట్ రెడ్డి, బీజేపి జిల్లా కౌన్సిల్ మెంబర్ లి శ్రీకాంత్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శ్యామ్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు భూమేష్, గుర్రం సంతోష్, చాకలి సాయిలు, బద్దం రాజారెడ్డి, మోహన్, సంతోష్, గంగారాం, మహేందర్, అన్వేష్ భాను సాగర్,ప్రవీణ్,సాగర్,విజయ్,సాగర్ తదితరులు పాల్గొన్నారు

# అంజనాద్రి మహా పాదయాత్రకు పేటలో ఘన స్వాగతం



పేట రామాలయంలో భజనలు ప్రత్యేక పూజలు.. కొప్పల్ ఉమా సంగమేశ్వర ఆలయానికి చేరుకున్న పాదయాత్ర.



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరంపేట్.. మాసాన్ పల్లి అంజనాద్రి క్షేత్ర నుండి శనివారం కిషోర్ పంతులు ఆధ్వర్యంలో చేపట్టిన మహా పాదయాత్రకు పెద్ద శంకరంపేటలో రామాలయం వద్ద ఘన స్వాగతం పలికారు.. మాసాన్ పల్లి అంజనాద్రి క్షేత్రం నుండి ప్రారంభమైన మహా పాదయాత్ర లో శ్రీరాముడు. హనుమాన్ విగ్రహాలతో పెద్ద శంకరంపేట పట్టణపుర వీధుల గుండా ఊరేగింపుగా రామాలయానికి చేరుకున్నారు. పేట రామాలయంలో భక్తులు అధిక సంఖ్యలో ప్రత్యేక భజనలు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్ద శంకరంపేట నుండి సైతం గ్రామ పెద్దలు యువకులు హిందూ సంఘాల బాధ్యులు అధిక సంఖ్యలో పాదయాత్రలో పాల్గొని కొప్పల్ ఉమా సంగమేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్నారు.. ద్వాదశ జ్యోతిర్లింగాల ఆలయం వద్ద భక్తులందరికీ రైస్ మిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అత్యల్పహారం తెరిటి విందు భక్తులందరికీ అందజేశారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు భూపాల్ రెడ్డి.. మోచి గంగారం.. రామలయ కమిటీ అధ్యక్షుడు గుజ్జరీ కనకరాజు.. గ్రామ పెద్దలు హిందూ సంఘాల బాధ్యులు జంగం శ్రీనివాస్ మురళి పంతులు.. సుభాష్ గౌడ్ కందుకూరి రవీందర్.. శ్రావణ్ కుమార్.. సంతోష్ కుమార్ సతీష్ గౌడ్ రవి వర్మ సురేష్ అధిక సంఖ్యలో యువకులు అధిక సంఖ్యల హిందూ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

# పేద ప్రజల యుగస్వరం సురవరం









## సంతాపసభలో జితేందర్రెడ్డి

## సుధాకర్ రెడ్డికి ఘననివాళీ

**అక్షర విజేత ఖమ్మం:-** దేశవ్యాపితంగా పేద, కార్మిక వర్గాల గొంతుకగా చట్టసభలలో బయట తనగళాన్ని వాణిని వినిపించిన సురవరం సుధాకర్ రెడ్డి ప్రజల యుగస్వరమని సి.పి.ఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి తెలిపారు. బాల్యంలోనే తిరుగుబాటు పంథాను అవలంభించిన సుధాకర్రెడ్డి కడవరకు అదే పంథాను కొనసాగించారని ఆయన తెలిపారు. శుక్రవారం మరణించిన సి.పి.ఐ జాతీయ నాయకులు మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్రెడ్డి సంతాపసభ శనివారం స్థానిక సి.పి.ఐ కార్యాలయం గిరిప్రసాద్భవన్లో జరిగింది. సురవరం చిత్రపటానికి సి.పి.ఐ నాయకులు, కార్యకర్తలు పూలమాలలువేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం శింగునర్సింహారావు అధ్యక్షతన జరిగిన సభలో జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాపితంగా విద్యార్థి, యువజన ఉద్యమాలను నిర్మించారని ఆయన తెలిపారు. భారత కమ్యూనిస్టుపార్టీ కర్నూలు జిల్లా కార్యదర్శిగా ప్రారంభమైన ఆయన జీవితం రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ ప్రధాన కార్యదర్శివరకు సాగిందన్నారు. సురవరం గొంతుక ప్రజల గొంతుకగా పనిచేసిందని ఇటీవల కాలంలో భారత పార్లమెంటరీ వ్యవస్థలో గొప్ప అంశాలుగా చెప్పుకునే 18 సంవత్సరాలకే ఓటు హక్కు సమాచార హక్కుచట్టం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సాధనలో సురవరం కీలక భూమిక పోషించారన్నారు. మార్క్సిస్టు మేధావిగా పేరుగడించిన ఆయన తుది శ్వాసవరకు కమ్యూనిస్టుల ఐక్యతకోసం పరితపించారని జితేందర్రెడ్డి తెలిపారు. సాంప్రదాయ కమ్యూనిస్టుపార్టీ కుటుంబం నుంచి ఉద్యమ వారసత్వాన్ని స్వీరించిన సురవరం భారత కమ్యూనిస్టు ఉద్యమంలో ఎందరికో ఆదర్శంగా నిలిచారని ఆయన తెలిపారు. సురవరం ఆశయ సాధనకు నిరంతరం కృషి చేయడమే మనము అయనకు ఇచ్చేవాళీ అని జితేందర్రెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లాతో సురవరానికి ప్రత్యేక అనుబంధం ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఈ సభలో సి.పి.ఐ రాష్ట్ర సమితిసభ్యులు సిద్దినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గసభ్యులు పోటు కళావతి, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, పుచ్చకాయల కమలాకర్, వై.సాంబశివరెడ్డి, కూచిపుడ్డి రవి జిల్లా సమితి సభ్యులు నూనె శశిధర్, వరదనర్సింహారావు, ఎస్.కె. సైదా తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ బాలుర గురుకులంలో తహసిల్దార్ సునీత ఎలిజబెత్ ఆకస్మిక తనిఖీ









కామన్ మెనూ, విద్యా సంబంధిత కార్యక్రమాలపై సంతృప్తి వ్యక్తం చేసిన తహశీల్దార్

**అక్షర విజేత ముదిగొండ:** మధిర మండలం కృష్ణాపురంలో గల తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల/ కళాశాల,ముదిగొండ నందు ముదిగొండ తహసీల్దార్ సునీత ఎలిజబెత్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆమె కళాశాలలోని తరగతి గదులు విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను నిశితంగా పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రత, వైద్య సదుపాయాలు మరియు కామన్ మెనూ గురించి విద్యార్థులతో మాట్లాడి సంతృప్తి వ్యక్తంచేశారు. భోజనసాలను సందర్శించి వండిన ఆ హారపదారహాలను స్వయంగా రుచి చూసి వంట సిబ్బందిని అభినందించారు. వంట పాత్రల శు భ్రత, ఆహార పదార్థాలవద్దన,కిచన్ పరిశుభ్రత విషయంలో పలుసూచనలు చేశారు . స్టోర్ రూమ్ లోని ఆహార పదార్థాలు పరిశీలించారు. ముఖ్యంగా ప్యాకింగ్ పై ఎక్స్పైరి డేట్ ను చూసి సంతృప్తి వ్యక్తంచేశారు.కూరగాయలు, పప్పులు నిల్వకు ప్రత్యేకంగా తయాఆరు చేయించిన స్టాఅండ్, డ్రమ్ములను చూసి అభినందించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ఐనాల సైదులుకు పలు సూచనలు చేశారు. విద్యార్థుల విషయంలో సిబ్బంది పూర్తి అప్రమత్తత కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వం గురుకులాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ అనేక సదుపాయాలు కల్పిస్తుందాని, వాటిని పూర్తిగా విద్యార్థులకు అందించే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సైదులు గురుకులంలోని విద్యార్థులకు కావలసిన సదుపాయాలపై విన్నవించారు. ముఖ్యంగా ఆర్ఓ ప్లాంట్ కావాలని కోరారు.అదేవిధంగా విద్యార్థులు నేల మీద పడుకోవడం వల్ల చలికాలంలో మరియు వర్షాకాలంలో అసౌకర్యానికి లోనవుతున్నారని పల్చని పరుపులు మరియు విద్యార్థులు పెట్టెలు పెట్టుకోడానికి వ్యక్తిగత రాక్స్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని కోరారు. వీటితోపాటుగా విద్యార్థులకు బెంచీలు వేసే సరిపడా స్థలం లేనందున రాసుకోవడానికి వీలయిన వ్యక్తిగతంగా కుర్చీలు (రీడింగ్ ఛైర్స్)ఇస్తే బాగుంటుందని ప్రిన్సిపాల్ తాసిల్దారు దృష్టికి తీసుకువచ్చారు.స్పందించిన తహసీల్దార్ పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.వీటితో పాటు అద్దెభవనం కావడంతో రిపేర్ వర్క్స్ సంబంధిత యజమానితో చేయించుకోవాలని సూచించారు. ప్రధానంగా కిటికీలు ,వెంటిలేటర్స్ కు జాలీలు,సరిపడా టాయిలెట్స్,వాటర్ స్టోరేజ్ ట్యాంక్ సరిపడ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తహసీల్దార్ వెంట ప్రిన్సిపాల్ ఐనాల సైదులు,మెస్ ఇంచార్జెస్ రజినీకాంత్,శ్యాంసన్,హెల్త్ సూపర్ వైజర్ కోట నాగలక్ష్మి, సీనియర్ అధ్యాపకులు టి.రాములు,కొక్కిరిని సత్యం,బొక్క నాగేశ్వరరావు ఉన్నారు.

# పోలీస్ సైబర్ వారియర్స్ కు ఒక రోజు శిక్షణ

ఎస్పి నరసింహ ఐపీఎస్






**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** పోలీస్ స్టేషన్ ల నందు పోలీస్ సైబర్ వారియర్స్ గా పని చేస్తున్న పోలీసు సిబ్బందికి ఈరోజు సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో సైబర్ మోసాల నియంత్రణ, సైబర్ మోసం కేసుల్లో నగదు స్వాధీనం బాధితులకు అందజేత అంశాల పై జిల్లా సైబర్ సెక్యూరిటీ సెల్ అధ్వర్యంలో ఒక రోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది, ఈ కార్యక్రమానికి ఎస్పి నరసింహ ఐపిఎస్ హాజరై సూచనలు అందించారు. సైబర్ నేరాల దర్యాప్తులో అవగాహన, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా దర్యాప్తు నైపుణ్యాలను మెరుగుపరచడం ఈ శిక్షణ లక్ష్యం అన్నారు. సైబర్ నేరాల వల్ల సమజ్లో పెరుగుతున్న ప్రమాదాన్ని వివరించారు. సైబర్ నేరాల దర్యాప్తు పద్ధతులు, డిజిటల్ ఫోరెన్సిక్ మరియు ఆధారాల సంరక్షణ, ఆన్లైన్ మోసాల గుర్తింపు మరియు నివారణ, బ్యాంక్ ల నగదు స్వాధీనం, బాధితులకు అందించు విధానాలు మరియు నివేదిక ప్రక్రియలు గురించి తెలియపరచండి. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా జిల్లా పోలీస్ శాఖ సైబర్ వారియర్స్ సైబర్ నేరాలపై మరింత ప్రభావవంతంగా స్పందించగల సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలి అన్నారు. బాధితుల పట్ల సాదరంగా స్పందించాలి వారు పిర్యాదు చేసే స్థితిలో లేకపోతే పిర్యాదు ఆన్లైన్ నందు నమోదు చేసి పిర్యాదు రాసి ఇవ్వాలని సైబర్ వారియర్స్ కు ఎస్పి సూచించారు. సైబర్ మోసాల బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలి ఏపీకె ఫైల్స్ ను, ఫోన్ కు వచ్చే సందేశాలను అనుసరించవద్దు, అపరిచితులు వ్యక్తిగత బ్యాంక్ ఖాతా వివరాలు, గుర్తింపు వివరాలు తెలపవద్దు. బహుమతులు వచ్చాయి అంటే డబ్బు చెల్లించవద్దు అన్నారు. సైబర్ మోసానికి గుగైతే 1930 కి పిర్యాదు చేయాలి. పోలీస్ స్టేషన్ నందు సైబర్ వారియర్స్ బాధితులకు సహాయసహకారాలు అందిస్తారు అన్నారు. ఈ కార్యక్రమం నందు సైబర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు,.సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.

# అన్నదమ్ములకు ఘన సన్మానం





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ప్రపంచ జానపద దినోత్సవ సందర్భంగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో అనిల్ ఆర్ట్స్ క్రియేషన్ వారి ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో అక్నాపూర్ గ్రామానికి చెందిన తలారీ ఆశీర్వారం, తలారీ ఢాకన్న లను శనివారం ఘనంగా సన్మానించారు. సాంకేతికత పరిజ్ఞానంతో అభివృద్ధి చెందుతున్న నేటి సమాజం లో కూడా మరుగున పడుతున్న జానపద కళలను కాపాడుతూ యాక్షగానాలను ఆడుతూ ఆడిస్తూ ఎంతోమంది కళాకారులను తీర్చిదిద్ది కళలను కాపాడుతున్నందుకు ఆశీర్వాదంను, జానపద కళల్లో ఒకటైనా యాక్షగానాలపై పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా అందుకున్నందుకు ఇద్దరు అన్నదమ్ములను సన్మానించి తెలుగు యూనివర్సిటీ పెద్దలు అభినందనలు తెలిపినారు.

## పనుల జాతర పేరిట
## రాష్ట్ర ప్రభుత్వం నాటకం సిర్పూర్ ఎమ్మెల్యే



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు శనివారం కాగజ్ నగర్లో మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ పనుల జాతర పేరుతో గ్రామ ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. రూ. 2200 కోట్లతో అభివృద్ధి పనులు అంటూ పంచాయతీలకు 18 నెలలుగా నిధులు విడుదల చేయలేదని, కనీసం బ్లీచింగ్ పౌడర్ కూడా కొనలేని దుస్థితి నెలకొందని మండిపడ్డారు. మంత్రి సీతక్క శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## గవర్నమెంట్ డిగ్రీ కళాశాల క్యాంపస్ క్లీనింగ్





**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ లోని గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో శనివారం ప్రిన్సిపాల్ కే. శ్రీదేవి నేతృత్వంలో టీచింగ్, నాన్-టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు కలిసి క్యాంపస్ క్లీనింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రాంగణంలో పెరిగిన అనవసర మొక్కలను తొలగించి, చెత్తను శుభ్రం చేశారు. ప్రిన్సిపాల్ స్వయంగా పాల్గొని అందరినీ ప్రోత్సహించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ తూడూరు దత్తాత్రేయ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

## తపస్ ఆధ్వర్యంలో సీ పీ ఎస్ రద్దుకై
## తహసీల్దార్ .కి మెమొరాండం సమర్ప ణ.



**అక్షర విజేత మాసాయిపేట:-** మెదక్ జిల్లా మాసాయి పేట మండల కేంద్రంలో పె న్ష న్ విద్రోహ దినాన్ని పురస్కరించుకొని తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మండల రెవెన్యూ అధికారి కి ఉద్యోగా ఉపాధ్యాయుల పదవీ విరమణ విశ్రాంత జీవితం పై ప్రభావ మ్ చూపించే సీ పీ యస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసి ఎన్నికల మేని ఫెస్టో లో ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని తపస్ రాష్ట్ర శా ఖ పిలుపు మేరకు మాసాయిపేట్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల రెవెన్యూ అధికారి కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమం లో తపస్ సీనియర్ నాయకులు,దుభాషి భాస్కర్, రంగారెడ్డి, జిల్లా నాయకురాలు స్వప్నశ్రీ మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు భద్రయ్య, ఝాన్సీ ఉపాధ్యక్షులు,నాగరాజు శర్మ సంఘ ఉపాధ్యాయులు పాల్గొని ఎం.ఆర్.వో.ద్వారా తమ నిరసన ను ప్రభుత్వాని తెలియజేశారు. నల్ల బ్యాడ్జ్ లు ధరించి విధులలో పాల్గొన్నారు.

## ఆశ్రమంలో సేవా కార్యక్రమాలతో
## ఘనంగా పుట్టినరోజు వేడుకలు





**అక్షర విజేత, దుండిగల్ :-** దుండిగల్ మున్సిపాలిటీ లోని 27వ వార్డ్ గాగిల్లాపూర్ తండా కి చెందిన యాదగిరి నాయక్ జన్మదినోత్సవ సందర్భంగా దుండిగల్ తాండా -2 , గాగిలాపూర్ తండా రెండు పాఠశాలల విద్యార్థులకు షూస్ పంపిణీ చేసి విద్యార్థులకు స్వీట్స్ అందించారు అనంతరం విద్యార్థులు యాదగిరి నాయక్ కు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయలు మాట్లాడుతూ ప్రతీసంవత్సరం కూడా మా పాఠశాలలకు సహృదయంతో ఏదో ఒక రూపంలో సహాయం చేస్తూ వస్తున్నారు వారికి మా పాఠశాల తరఫున అనగా ఉపాధ్యాయ విద్యార్థులు తరపున హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు.భవిష్యత్తులో కూడా మా పాఠశాలకు ఇదేవిధంగా సహాయ సహకారాలు అందించాలని అందించే విధంగా ఆ భగవంతుడు వారికి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించేలా ఆశీర్వదించాలని కోరారు. గండిమైసమ్మ పరిధిలో పల్లవి వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధులకు అన్నదానం పంపిణీ చేసారు ఈ సందర్భంగా వృద్దాశ్రమ నిర్వాహకులు మాట్లాడుతూయాదగిరి నాయక్ అన్నదానం చేయడం అభినందనీయమని అన్నారు, ఈరోజుల్లో యువత కేకులు కట్ చేస్తూ అనవసర ఖర్చులు చేస్తున్నారని,ఆలాంటి దుబారా ఖర్చులు చేయకుండా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తే బాగుంటదని అన్నారు.అనంతరం కృషి హెూమ్స్ అనాథ పిల్లలకు స్నాక్స్ అందించారు ఈ కార్యక్రమంలో మిత్రలు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడు
## సుధాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**అక్షర విజేత ఎర్రుపాలెం:** ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అనుచరుడి గా ముద్ర వేసుకున్న కాంగ్రెస్ మండలం అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచి అభిమాన నాయకునికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు మాట్లాడుతూ సౌమ్యుడు అందరికీ తలలో నాలుకలా మెదులుతూ శాంతి దూతగా అందరి మన్నలను పొందిన ప్రజానాయకుడు సుధాకర్ రెడ్డి అని కొనియాడారు.ఇలాంటి జన్మదిన వేడుకలను ఎన్నో జరుపుకోవాలని ప్రజాసేవకై పాటుపడాలని అభ్యర్థించారు. అదేవిధంగా ఎర్రుపాలెం మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామానికి చెందిన మాజీ మంత్రి శీలం సిద్ధారెడ్డి 99వ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు అందరు కలిసి ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తొలినాళ్లలో ప్రజల వెనుకబాటుతనానికి ప్రధాన కారణం విద్య లేకపోవటమే అని గ్రహించి తన గ్రామంలో హరిజన గిరిజన వెనకబడిన వర్గాల పిల్లల కోసం పాఠశాలలు హాస్టల్ స్థాపించి స్వయంగా నడిపి ఎందరికో ఆదర్శప్రాయుడిగా నిలిచారని కొనియాడారు. అలాంటి మహనీయుల జన్మదిన వేడుకలు జరుపుకోవటం హర్షించదగ్గ విషయం అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## శ్రీవారిని దర్శించుకున్న
## సివిల్ కోర్టు జడ్జి వేముల దీప్తి



**అక్షర విజేత ఎర్రుపాలెం:** మధిర సివిల్ కోర్ట్ జడ్జి ఎర్రుపాలెం మండలం జామలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని శనివారం దర్శించుకున్నారు. ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వేముల దీప్తి జమలాపురం శ్రీవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనానికి వచ్చిన జడ్జి కి అర్చక బృందం ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి దేవాలయ సాంప్రదాయం ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి శేష వస్త్రములు సమర్పించి,తీర్థ ప్రసాదములు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ,ఉప ప్రధాన అర్చకులు మురళీమోహన్ శర్మ,సాయి అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు

## పాపన్నపేట శ్రీవిద్య పాఠశాలకు
## సర్వేపల్లి రాధాకృష్ణ జాతీయ అవార్డు

### నేషనల్ అవార్డు అందుకున్న రవీందర్ గుప్తా - నిటలాక్షప్ప -సుమన్
### అభినందనలు తెలిపిన పేరెంట్స్




**అక్షరవిజేత,పాపన్నపేట :** మండల కేంద్రమైన పాపన్నపేట శ్రీవిద్య పాఠశాలకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ నేషనల్ అవార్డు దక్కింది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోనీ నియో కన్వెన్షన్ లో ఏడోటెక్ ఎక్స్ ఫో ఆధ్వర్యంలో అన్ని కోణాల్లో విద్యాభివృద్ధి తదితర విషయాలను నిపుణుల కమిటీ పరిశీలించి బెస్ట్ ప్రిన్సిపల్స్ అండ్ మేనేజ్మెంట్ ప్రతిభ అవార్డులు అందజేశారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జాతీయ అవార్డులకు మెదక్ జిల్లాలో 8 పాఠశాలలు ఎంపికయ్యాయి. అందులో మండల కేంద్రమైన పాపన్నపేటకు చెందిన శ్రీవిద్య పాఠశాల ప్రిన్సిపల్ రామారపు రవీందర్ గుప్తా, కరెస్పాండెంట్ నిట్టూరి నిట్టలాక్షప్ప, పురె సుమన్ లకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ అవార్డు ఎంపికలో చోటు దక్కింది. గ్రామీణ ప్రాంతంలో అత్యుత్తమైన విద్యతోపాటు, వ్యక్తిత్వ వికాసం, సాంస్కృతిక, క్రీడా రంగంలో రాణిస్తున్నందుకు శ్రీవిద్య పాఠశాలను ఎంపిక చేశారు.శనివారం నిర్వాహకులు శ్రీవిద్య పాఠశాల ప్రిన్సిపల్ రామారపు రవీందర్ గుప్తా, నిట్టూరి నిటలాక్షప్ప, పురె సుమన్ లకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ నేషనల్ అవార్డు, ప్రసంసాపత్రాన్ని అందజేశారు. శ్రీవిద్య పాఠశాలకు జాతీయ అవార్డు రావడంతో శ్రీవిద్య పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు, పలువురు ప్రజాప్రతినిధులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## అంతరించిపోతున్న
## జానపద కళలను బతికించాలి

### ప్రభుత్వం జానపద కళాకారుల కోసం జానపద అకాడమీ ఏర్పాటుచేయాలి
### తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పమ్మి రవి
### ఖమ్మంలో ఘనంగా జానపద దినోత్సవ వేడుకలు






**అక్షర విజేత ఖమ్మం:-** అంతరించిపోతున్న జానపద కళలను బతికించాలని, జానపద కళాకారుల కోసం ప్రత్యేక జానపద అకాడమీని ఏర్పాటుచేయాలని తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పమ్మి రవి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రపంచ జానపద దినోత్సవ సందర్భంగా ఖమ్మం నగరంలోని సంజీవరెడ్డి భవనంలో శనివారం జానపద దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం, కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేన ఖమ్మం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జానపద కళాకారులు కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు పోలూరి రాము అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు హుస్సేన్, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పమ్మి రవి లు ముఖ్య అతిథులుగా విచ్చేసి వారు మాట్లాడుతూ.. జానపద కళాకారులకు ప్రభుత్వం తక్షణమే జానపద అకాడమీ ఏర్పాటుచేసి అంతరించిపోతున్న జానపద కళలను బతికించాలని కోరారు. 1848 సంవత్సరంలో మిలియన్ థామస్ ఫోక్ లిటరేచర్ అనే పదాన్ని కనుగొని జానపద దినోత్సవంగా ప్రకటించారు. ఆగస్టు 22ను ప్రపంచ జానపద దినోత్సవంగా ప్రకటించి అన్ని జిల్లాలలో జానపద జాతరను నిర్వహించాలని ప్రభుత్వానికి విన్నవించారు. కాంగ్రెస్ సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షులు వంగపండు పుల్లారావు వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో జానపద కళాకారులు నంద్యాల నాగేశ్వరరావు, కొచ్చర్ల గురవయ్య, కర్ణ పుల్లయ్య, అద్దంకి నరసింహారావు, బొడ్డు నాగేశ్వరావు, పెద్దపాక విజయ్, డప్పు శ్రీకాంత్, డోలక్ నరేష్, ఉపేందర్, వంశీ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

## టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మిషన్ చబుత్రా

### డ్రంకన్ డ్రైవ్ లో పలు వాహనాలు స్వాధీనం





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలోని 2టౌన్ పరిధిలో శు క్రవారం రాత్రి పోలీసులు మిషన్ చబుత్రా నిర్వహించి పలువురిని అదుపులోకి తీసుకుని విచారణ జరిపారు. ఈ సందర్భంగా రాత్రి 11 గంటల తర్వాత రోడ్లపై జులాయిగా తిరుగుతున్న పలువురిని పట్టుకుని వారి వివరాలు తెలుసుకుని కౌన్సిలింగ్ నిర్వించారు. రాత్రివేళ అత్యవసర పనులపై వెళుతున్న వారిని అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా రాత్రివేళ తిరిగే వారిలో అత్యవసర పనులపై వెళ్లే వారు రోడ్లపై వెళుతున్న వారు, అలాగే నేరస్తులు సంచరించే అవకాశం ఉంటుందని ముందు జాగ్రత్తగా మిషన్ చబుత్రా నిర్వహించడం జరుగుతుందని టూ టౌన్ ఎస్ హెచ్ ఓ ముజాహిద్ పేర్కొన్నారు. ఈసందర్భంగా రాత్రి 11 గంటల తర్వాత అనవసరంగా తిరుగుతున్న పలువురిని పట్టుకుని విచారించివారికి కౌన్సిలింగ్ ఇవడంజరిగిందన్నారు. అలాగే డ్రంకన్ డ్రైవ్ లో 18 బైక్ లు, ఒక ఆటోతో పాటు కారును జప్తు చేయడంజరిగిందని తెలిపారు. యువకులు తమ అత్యవసర పనులకు తప్ప అర్ధరాత్రి జులాయిగా బయటకు తిరగవద్దని పోలీసులు సూచించారు.

## విశ్వబ్రాహ్మణ కొండాపూర్ గ్రామ కమిటీ ఎన్నిక



**అక్షర విజేత: చిగురుమామిడి:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని కొండాపూర్ గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కొండాపూర్ విశ్వబ్రాహ్మణ గ్రామ కమిటీ ఎన్నికలు నిర్వహించగా అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ ఎన్నికలలో అధ్యక్షులుగా వేమునూరి సత్తయ్య,ప్రధాన కార్యదర్శిగా ఉమ్మడి జగదీశ్వర చారి, ఉపాధ్యక్షులుగా ఉమ్మడి రామస్వామి, కోశాధికారిగా ఉమ్మడి పెద్ద సదానందం, సంయుక్త కార్యదర్శిగా వేమునూరు సంపత్, సహాయ కార్యదర్శిగా ఉమ్మడి అనిల్,గౌరవ సలహాదారుగా ఉమ్మడి భీష్మచారి, ప్రచార కార్యదర్శిగా ఉమ్మడి శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులుగా ఉమ్మడి విజయ్ కుమార్, వేమునూరి కేదారిలు ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు వేమునూరి భాస్కర్,ఉమ్మడి రాజమౌళి, వేమునూరి కనకచారి, ఉమ్మడి యాదగిరి తదితరులు పాల్గొన్నారు నూతనంగా ఎన్నిక కాబడిన అధ్యక్ష కార్యవర్గం సంఘ బలోపేతానికై కృషి చేసి సంఘ స్థలము,కమిటీ హాలు కొరకై అలాగే కలియుగ దైవం శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణం కొరకు పాటుపడుతామని తెలిపారు

## పాఠశాల విద్యార్థుల సమగ్ర
## వికాసమే లక్ష్యంగా బ్యాగ్ లెస్ డే నిర్వహణ

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
### క్విజ్, సమకాలీన అంశాలపై డిబేట్లు, సదస్సులు, క్రీడా పోటీల నిర్వహణ.
### బ్యాగ్ లెస్ డే సందర్భంగా పిల్లలు సరదాగా గడిపేలా చర్యలు.
### బ్యాగ్ లెస్ డే లో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ను సందర్శించిన జెడ్పిహెచ్ఎస్ వివి పాలెం విద్యార్థులు






**అక్షర విజేత ఖమ్మం:** పాఠశాల విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా ప్రతి నాల్గవ శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ డే నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శనివారం బ్యాగ్ లెస్ డే లో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ను సందర్శించడానికి వచ్చిన జెడ్పిహెచ్ఎస్ వివి పాలెం 6 నుంచి 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కలిసారు. బ్యాగ్ లెస్ డే సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా విద్యా శాఖ అధికారి కార్యాలయం, ట్రెజరీ, ఇతర శాఖలకు వెళ్లి పిల్లలు విజిట్ చేసి వాటి పని తీరును తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిల్లలతో మాట్లాడి సమీకృత జిల్లా కలెక్టరేట్ సందర్శనలో ఏమేమి గ్రహించారో అడిగి తెలుసుకున్నారు. ఖమ్మం జిల్లాలో నేడు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ డే అమలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇక నుంచి ప్రతి నెలా 4వ శనివారం జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ డే జరుగుతుందని అన్నారు. బ్యాగ్ లెస్ డే రోజున పాఠశాలల్లో క్విజ్, సమకాలీన అంశాలపై డిబేట్లు, సదస్సులు, క్రీడా పోటీల నిర్వహణ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. కూరగాయల మార్కెట్ల సందర్శన, సర్వే నిర్వహణ, బుక్ ఫేర్ నిర్వహణ వంటి వివిధ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. స్థానిక నైపుణ్యాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వృత్తిపరమైన, వివిధ పనులకు సంబంధించిన నైపుణ్యాలపై ఉన్నత తరగతి విద్యార్థులకు అవగాహన, అనుభవం కల్పించేలా కార్యక్రమాల అమలుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. బ్యాగ్ లెస్ డే సందర్భంగా పిల్లలు సరదాగా, ఉల్లాసంగా గడిపేలా మంచి కార్యక్రమాలను రూపొందించి అమలు చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్లకు తెలిపారు. బ్యాగ్ లెస్ డే లో భాగంగా పిల్లలకు పాఠశాలలో పాఠ్యంశాల బోధన కాకుండా ఆటలు, ఇతర వినోద కార్యక్రమాలు, సామాజిక ప్రోగ్రాం, నైపుణ్య శిక్షణ వంటి వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. తరగతి గది బోధనకు బదులుగా ఆచరణాత్మక, ఇంటరాక్టివ్ కార్యకలాపాలపై దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారిణి నాగ పద్మజ, జెడ్.పి.హెచ్.ఎస్. వివి పాలెం హెడ్మాస్టర్ శ్రీమన్నారాయణ, ఉపాధ్యాయులు ఏ. రమాదేవి, డోరిస్, శైలజ, మాధవి, దాస్, వెంకటేశ్వర్లు నగేష్, నాగులు, పుల్లయ్య, పిఈటి ఆదర్ష్ కుమార్, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం

### పెండింగ్ అప్పీళ్లను పరిశీలన.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వనపర్తి జిల్లాను సందర్శించిన రాష్ట్ర సమాచార కమిషనర్లు పివి శ్రీనివాసరావు, బొరెడ్డి అయోధ్య రెడ్డి, వైష్ణవి మెర్ల జిల్లాలోని సమాచార హక్కు చట్టం -2005 పెండింగ్ అప్పీళ్లను పరిశీలించారు. శనివారం జిల్లా కలెక్టరేట్లో పి ఐ ఓ లు, ఏపీఐవోలకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన అనంతరం మధ్యాహ్నం కమిషనర్లు మూడు విభాగాలుగా వివిధ శాఖలకు సంబంధించి 83 సమాచార హక్కు పెండింగ్ అప్పీళ్లను దరఖాస్తుదారుల సమక్షంలో పరిశీలించారు. ఆయా దరఖాస్తులకు సంబంధించి సంబంధిత పిఐఓలకు పరిష్కరించే దిశగా సూచనలు చేశారు

# శ్రావణమాసం చివరి రోజు కావడంతో భక్తులతో కిటకిటలాడిన భగలాముఖి శక్తిపీఠం!

## భక్తులకు అన్నదానం నిర్వహించిన స్థలదాతలు పబ్బ రమేష్ గుప్త - స్వరూపరాణికుటుంబసభ్యులు!!






**అక్షర విజేత, శివంపేట :** దేశంలోనే అత్యంత శక్తిపీఠాలలోనే ఒకటైన శివ్వంపేట లోని శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో అమావాస్య పర్వదినం సందర్భంగా అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో బగలాముఖీ అమ్మవారికి మహాపూజలు నిర్వహించారు. బగలాముఖీ అమ్మవారిని పీతవర్ణ పుష్పాలు, పీతవర్ణ వస్త్రాలతో విశేషంగా అలంకరించి, అమ్మవారికి విశేషమైన పసుపుతో హరిద్రార్చన నిర్వహించి, రుద్రాయామల, శ్రీసూక్త, దేవి సూక్త, బగలా అష్టోత్తర నామార్చనలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకం, మంత్రపుష్పం కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించి, నానా విధఫలాలతో నైవేద్యం సమర్పించడం జరిగినది. అనంతరం బగలాముఖీ శక్తిపీఠం ప్రాంగణంలో అమ్మవారికి మహామంత్ర హావనము అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. శ్రావణమాసం చివరి రోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల చెందిన భక్తులు వచ్చి అమ్మవారి భక్తులతో శ్రీబగలాముఖీ శక్తిపీఠం కిటకిటలాడింది. బగలాముఖీ శక్తిపీఠం స్థలదాతలు పబ్బ రమేష్ గుప్త - స్వరూప రాణి పుణ్యదంపతులు, తాజామాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త - స్వాతి పుణ్య దంపతులు, శ్రావణమాసం చివరి రోజు కావడంతో వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు మరియు బగలాముఖి అమ్మవారి శక్తిపీఠం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సెప్టెంబరు 9న ఛలో హైదరాబాద్

## వికలాంగుల, ఆసరా పెన్షన్ దారుల మహా గర్జన



**అక్షరవిజేత, రాయికల్ :** రాయికల్ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి బేక్కం వెంకటేష్ ఆధ్వర్యంలో రామాజీపేట గ్రామం లో వృద్ధులు వికలాంగులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రాయికల్ మండల ఇంచార్జి నక్కసతీష్, కో ఇంచార్జి పొడేటి సునీల్ హాజరై మాట్లాడుతూ వికలాంగులకు 4000రూ:ల నుండి 6000రూ.ల వరకు వృద్ధులు, వితంతువులు, ఒంటరిమహిళలు, బీడీకార్మికులు, చేనేతకార్మికులు ఇతర ఆసరా చేయూత పెన్షన్లను 2000రూ. ల నుండి 4000రూ. ల వరకు పెంచుతామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి నమ్మించి అధికారంలోకి వచ్చి దాదాపు 20 నెలల తర్వాత కూడా ఇచ్చిన హామీని నెరవేర్చకుండా పెన్షన్ దారులను మోసం చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును నిరసిస్తూ 2025 సెప్టెంబర్ 9 న హైదరాబాదులో జరగబోయే మహాగర్జనకు మండల వ్యాప్తంగా ఉన్న పెన్షన్ దారులు వేలాదిగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లనరేందర్, బేక్కం శేఖర్,మనోజ్, దీపక్, సుమన్, నరసయ్య, దిలీప్, దివ్యాంగులు పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరుపత్రాలు అందజేత

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు







**అక్షర విజేత,గణపురం:** గణపురం మండలం భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని, అర్హులందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లనిస్తామని, పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఒక్కటంటే ఒక్కటీ కూడా ఇళ్లను ఇవ్వలేదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని గణపురం మండలం బుద్దారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మొత్తం 90 మందికి మంజూరీ పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూపదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఒక్క ఇళ్లు కూడా ఇవ్వలేదని, రెండేళ్లలో సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే పిచ్చిపచ్చినట్లు అబద్ధాలుమాట్లాడుతున్నారన్నారు. మా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లకు ఉచితంగా ఇసుక అందిస్తుంటే చూసి ఓర్వలేకే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు గుండు సున్నా వేశారని, ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా పెద్ద గుండు సున్నా వేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

# సిపిఎస్ భూతని తరిమి కొడదాం-తపస్



**అక్షర విజేత నారాయణ పేట జిల్లా/ ఊట్కూరు :** సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తపస్ ఉట్కూరు మండల అధ్యక్షులు కృష్ణ ఆధ్వర్యంలో ఉట్కూరు మండల ఎమ్మార్వో చింత రవి గారికి వినతి పత్రం అందించడం జరిగింది. ఆగస్టు 23 వ తేది 2014 న జీవో నంబర్ 28 ని తీసుకువచ్చి తెలంగాణ ప్రాంతంలోని ఉద్యోగులందరినీ ఈ సిపిఎస్ విధానంలోకి చేర్చడం జరిగింది. అని సిపిఎస్ అనేది ఉద్యోగుల పాలిట ఒక భూతంలా మారింది అని తెలపడం జరిగింది. తపస్ జిల్లా కోశాధికారి కిషోర్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీ ప్రకారం సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో తపస్ మండల కార్యదర్శి గోపాల్ , తపస్ నాయకులు రాములు, శివరాజ్, కృష్ణ, వెంకటేష్ గణప , బన్నేష్, వెంకట్ రెడ్డి, నరసింహులు, జయశ్రీ, కవిత,విజయలక్ష్మి, వసుంధర, శిరీష ,ధనుంజయ, పృథ్వీరాజ్ , శ్రీనివాస్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# పేద విద్యార్థుల కోసం ముందుకు వచ్చిన దాతలు మ్యాట్రెస్ లు అందజేత




**అక్షర విజేత, దుండిగల్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ లోని దుండిగల్ తండా -1 ప్రభుత్వ పాఠశాలలో శనివారం యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా మరియు హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూప్ సంయుక్త వారి సౌజన్యంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 100 పంపిణి చేసారు బీఆర్ఎస్ నాయకులు శంబిపూర్ కృష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులు మంచి వాతావరణంలో చదువుకోవాలని, వారికి సహాయం చేయాలనే ఉద్దేశంతో స్థానిక సేవా దాతలు ముందుకు వచ్చి మ్యాట్రెస్ లను అందించడం సంతోషంగా ఉన్నదానిన్నారు పేద కుటుంబాల విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి కొంతవరకూ సాయం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులు సౌకర్యంగా చదువుకోవడమే కాకుండా ఆరోగ్యకరమైన వాతావరణంలో ఉండాలని ఆకాంక్షించారు.మ్యాట్రెస్ లు అందుకున్న విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తూ, తమకు సహాయం చేసిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ సిఎండి దీపక్, మాజీ ఉప సర్పంచ్ లక్ష్మీ, హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూప్ ప్రెసిడెంట్ రవీందర్, సిఎస్ఆర్ ప్రొఫెషనల్ సైక్లిస్ట్ గ్రూప్ భీమ్ సింగ్ నాయక్, సిఎస్ఆర్ అడ్వైసర్ గడిలా ప్రవీణ్, వార్డు ప్రెసిడెంట్ కొర్ర అమర్ సింగ్ నాయక్, అడ్వకేట్ విజయ గోపాల్ రావు, హెడ్ మాస్టర్లు వెంకటేశ్వర్లు, వెంకటయ్య, మరియు స్థానిక నాయకులు వెంకటేష్ నాయక్, మహేష్ నాయక్, రోషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ బిక్ష కాదు అది మా హక్కు



**అక్షరవిజేత మహబూబాబాద్ :** పాత పెన్షన్ విధానం అమలుకై నిరసన చేపట్టిన ఉద్యోగ సంఘాలు నాయకులు మహబూబాబాద్ జిల్లా నందు పెన్షన్ విధానం జీవో నెంబర్28న నిరసన తెలియపరుస్తూ స్థానిక జిల్లా కోర్టు ఎదురుగా రాజ్యాంగ ప్రదాత అంబేద్కర్ విగ్రహం ఎదురుగా నిరసన కార్యక్రమం చేపట్టారు.ప్రభుత్వం వెంటనే పాత పెన్షన్ విధానాన్ని అమలుపరిచి రెండు లక్షల పైచిలుకు ఉద్యోగుల జీవితాల్లో వెలుగు నింపాలని గత ప్రభుత్వము మోసపూరిత కుట్రతో జీవో నెంబర్28 ఆగస్టు23 2014న వచ్చినటువంటి అంశాన్ని రద్దు పరుస్తూ ఎటువంటి సంప్రదింపులు జరపకుండా ఉద్యోగ ఉపాధ్యాయులకు ఉరితాడు బిగించి ఉద్యోగుల పట్ల శాపంగా మారినటువంటి అంశంపై ప్రస్తుత ప్రభుత్వము ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా పాత పెన్షన్ విధానాన్ని వేనువెంటనే అమలుపరిచి ఉద్యోగుల జీవితాలలో వెలుగు నింపి వారి భవిష్యత్తును కాపాడాలని పెన్షన్ భిక్ష కాదు మా హక్కు అని రాష్ట్ర కార్యదర్శి ముబీర్ ప్రభుత్వానికి ఎద్దేవా చేశారు.కార్యదర్శి ఆవునూరు రవి మాట్లాడుతూ..మోసపూరిత కుట్ర జరిపిన ఉద్యోగులు ప్రభుత్వాన్ని నమ్ముకొని కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు అయిన తర్వాత ఎంతో నమ్మకంగా పాత పెన్షన్ విధానం వస్తుందని ఆకాంక్షిస్తున్న ఉద్యోగులకు ఇప్పటివరకు ఎటువంటి స్పందన లేకుండా ప్రభుత్వం వ్యవహరించడం సరి అయింది కాదని ప్రభుత్వము ఉద్యోగుల పట్ల శాపంగా మారిన మహమ్మారిని తొలగించి ఉద్యోగ ఉపాధ్యాయుల భవిష్యత్తును కాపాడాలని ప్రభుత్వానికి కోరినారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఆవునూరి రవి జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు లక్ష్మీకాంత్ బయ్యారం మండల అధ్యక్షుడు బానోతు రవీందర్ నాయక్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి శ్రీకాంత్ నాయక్ డోలి అనిల్ కుమార్ ఏం జితేందర్ రెడ్డి సత్యనారాయణ న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పోలేపల్లి శ్రీనివాస్ వీరు నాయక్ చైతన్య ప్రియ నిరీక్షణ బిక్షపతి గడ్డం శివకుమార్ తదితరులు పాల్గొని ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# విద్యార్థులను గోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం..

## పెండింగు స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలి

## మాజీ కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఫీజు దీక్ష.. అడ్డుకున్న పోలీసులు




**అక్షర విజేత వరంగల్ తూర్పు :** రాష్ట్రంలో పెండింగులో ఉన్నటువంటి స్కాలర్షిప్ లను మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలని మాజీ కుడా చైర్మన్, మాస్టర్ జీ విద్యాసంస్థల అధినేత సుందర్ రాజ్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగులో ఉన్నటువంటి బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఫీజు దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుందర్ రాజ్ యాదవ్ హాజరై దీక్ష చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులకు పూలమాలలు వేసి వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్షిప్లను, ఫీజు రీయింబర్స్ మెంట్ ను విడుదల చేయకుండా విద్యార్థులను గోస పడుతుందని మండిపడ్డారు. వెంటనే పెండింగులో ఉన్నటువంటి బకాయిలను విడుదల చేయాలన్నారు. పెండింగ్ బకాయిలు విడుదల చేయకుంటే తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులను అందరిని కలుపుకొని ఎమ్మెల్యేలు, ఎంపీలు మరియు మంత్రుల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. తాను కూడా విద్యార్థుల పక్షాన ఉండి పోరాడతా అని సుందర్ రాజ్ యాదవ్ తెలిపారు. అనంతరం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 8158 కోట్ల స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగులో ఉన్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. విద్యార్థులు అనేకమైన సమస్యలతో రాష్ట్రంలో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాగే ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దగ్గరికి వస్తున్న కూడా ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో పెండింగులో ఉన్న బకాయిలు విడుదల కాక పేద, మధ్య తరగతి కుటుంబాల విద్యార్థులు డబ్బులు లేక సర్టిఫికెట్స్ తీసుకోక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగ సమస్యల పైన దృష్టి పెట్టి రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని కేటాయించి పెండింగులో ఉన్నటువంటి స్కాలర్షిప్లను మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలని.. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, జిల్లా సహాయ కార్యదర్శి బీరెడ్డి జస్వంత్, జిల్లా కమిటీ సభ్యులు మడికొండ ప్రశాంత్, బొచ్చు ఈశ్వర్, ఎండి ఇస్మాయిల్, పవన్ కుమార్, రాకేష్ రెడ్డి, అరుణ్ కుమార్, ప్రదీప్, కృష్ణ, సందీప్, రాజకుమార్, రాహుల్, సాయి, పెద్దసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం సామాజిక సేమ- ఎంపీడీవో చిరంజీవి




**అక్షరవిజేత, రాయికల్:** అందరికీ విద్య అందించాలనే లక్ష్యంతో వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే సంకల్పంతోనవభారత సాక్షరతా కార్యక్రమంలో భాగంగా శనివారం రోజు బాలుర ఉన్నత పాఠశాల రాయికల్ లో ఉపాధ్యాయులకు, మహిళా సంఘాల సభ్యులకు, మెప్మా ఆర్పీలకు "ఉల్లాస్" శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల పరిషత్ అభివృద్ధి అధికారి బింగి చిరంజీవి మాట్లాడుతూ అక్షరాస్యత ద్వారానే ఆధునిక సమాజంలో మనిషి సుఖంగా జీవించగలరని, నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం సామాజిక సేవలో భాగమని అక్షర వికాసంతోనే సాక్షర భారత్ సాధ్యమని అన్నారు. జిల్లా సెక్టోరియల్ అధికారి మహేష్ మాట్లాడుతూ గ్రామంలోని సామాజిక చైతన్య కేంద్రాలను సమర్ధవంతంగా వినియోగించు కొనినిరక్ష రాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నారు. మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు మాట్లాడుతూ దేశాభివృద్ధి ఆ దేశ అక్షరాస్యత పై ఆధారపడి ఉంటుందని అక్షర వికాసంలో భాగంగా మండలంలోని 2152 మంది, పట్టణంలోని 382 మంది నిరక్షరాస్యులను 100శాతం అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని అన్నారు. నిత్య జీవితంలో విద్య యొక్క ఆవశ్యకత చాలా ఉందని మండల పరిషత్ అధికారి సుష్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎపీఎం నరహరి, రిసోర్స్ పర్సన్ లు కడకుంట్ల అభయ్ రాజ్, దొంతి సతీష్, సీఆర్పీలు రవీందర్, సత్యనారాయణ, రాజేష్, శ్రీనివాస్, సీసీవో వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# అంగన్వాడి సిబ్బందికి మరియు పారిశుద్ధ్య సిబ్బంది వస్త్రాలు



**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మండలం కౌకుంట్ల గ్రామంలో శ్రీ సత్యసాయి శత వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా బాలవికాస్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. సత్య సాయి గ్రామోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని అంగన్వాడి సిబ్బందికి మరియు పారిశుద్ధ్య సిబ్బంది వస్త్రాలను ఇవ్వడం, కౌకుంట్ల గ్రామ భజన బృందాన్ని మరియు పాఠశాల సిబ్బంది సన్మానించడం జరిగింది ముఖ్యంగా స్కూల్ విద్యార్థులకు వివిధ రకాలైన ఆటలు ,చిత్రలేఖనం వ్యాసరచన ,పోటీలను, పరుగు పరుగు పందేలను నిర్వహించి విద్యార్థులకు బహుమతులును ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి చేవెళ్ల, సత్యసాయి సేవా సమితి కౌకుంట్ల, కౌకుంట్ల భజన బృందం, గ్రామ పెద్దలు యువకులు ప్రతి ఒక్కరు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ ఆటో ట్రాలీ డ్రైవర్స్ కు మోటార్ వాహనాల చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి

## ముక్కెర రామస్వామి డిమాండ్

**అక్షర విజేత వరంగల్ తూర్పు :** తెలంగాణ ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ ఏఐసిటియు ఆధ్వర్యంలో. రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ రంగం నాయకుడు మహబూబ్ పాషా నాయకత్వన వరంగల్ చార్బౌలి నోబుల్ ఫంక్షన్ హాల్లో ఎండి .మదర్ ఎంఏ. సలాం అధ్యక్షతన ఉమ్మడి వరంగల్ జిల్లా మొదటి మహాసభ జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసిటియు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి జిల్లా అధ్యక్షులు సుంచు జగదీశ్వర్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నర్ర ప్రతాప్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పెద్దాపురం రమేష్ ఏ ఐ సి టి యు జిల్లా ఉపాధ్యక్షులు మాలోత్ సాగర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 25 లక్షల వరకు రవాణా రంగంలో ప్రధానంగా ఆటో ట్రాలీ టాక్సీ గూడ్స్ స్కూల్ బస్సులు వంటి వాటిలలో కార్మికులు పనిచేస్తున్నారు వీరంతా ఉన్నత చదువులు చదువుకొని పీజీలు డిగ్రీలు చేసి ఉద్యోగం లేక జీవనోపాధి కోసం స్వయం ఉపాధి వెతుక్కొని జీవనం కొనసాగిస్తున్నారు అలాగే వరంగల్ ఉమ్మడి 40 వేల మంది ఆటో కార్మికులు ఆటోలు నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు కేంద్ర బిజెపి ప్రభుత్వం రవాణా రంగాన్ని పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేయడం కోసం బిజెపి ప్రభుత్వం ప్రయత్నం కొనసాగుతుందని అన్నారు ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును వర్తింపజేయాలని తక్షణమే నాలుగు లేబర్ కోడ్స్ ఎత్తివేయాలని మహాలక్ష్మి స్కీం ద్వారా నష్టపోతున్న ఆటో డ్రైవర్లకు నెలకు 4500 రూపాయలు పెన్షన్ సౌకర్యాలని ప్రమాద బీమా సౌకర్యం 10 లక్షల రూపాయలు కల్పించాలని ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యాలు కూడా రవాణా కార్మికులకు కల్పించాలని డిమాండ్ చేశారు ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్రీ బస్సుల మూలంగా ఆటో కార్మికుల జీవనోపాధి క్రమక్రమంగా కోల్పోతున్నారని రోజంతా కష్టపడి పనిచేసిన 300 రూపాయలు చేతికి రావడం లేదని కుటుంబాలను పోషించుకోలేక అప్పుల పాలై దుర్భరమైన జీవితాలు గడిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వం ఎం.వి యాక్ట్ ముందుకు తీసుకురావడం మూలంగా కార్మికులకు ఎనలేని నష్టం వాటిల్లుతుందని అన్నారు ఆటో కార్మికులకు డ్రైవింగ్ చేస్తున్న క్రమంలో ప్రమాదం జరిగిన గాయపడిన ప్రభుత్వాల నుండి ఎలాంటి సహాయం అందడం లేదన్నారు తక్షణమే ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు కార్మికులకు చలాన్లు పెనాల్టీలు జైలు శిక్షలు వేయకుండా కార్మికులకు ప్రభుత్వాలు తగు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు లేనిపక్షంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏఐసిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ మహాసభ అనంతరం 33 మంది తోని నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా మహమూద్ మదర్ ఉపాధ్యక్షులు ఎం ఏ సలాం డి రమేష్ లతీఫ్ బాబు సంపత్ రహమతుల్లా ప్రధాన కార్యదర్శిగా తాటికాయల రత్నం సహాయ కార్యదర్శులు దస్తగిరి యాకయ్య రాము ముస్తఫా పాషా బిక్షపతిలను ఎన్నుకోవడం జరిగింది ఎంజీఎం .పోచం మైదాన్ .లేబర్ కాలనీ .రైల్వే స్టేషన్ .డి మార్ట్ .వర్ధన్నపేట్ నర్సంపేట. కరీమాబాద్ రంగసాయిపేట .సంగెం గీసుకొండ హనుమకొండ ధర్మసాగర్ .హసన్పర్తి తదితర ప్రాంతాల నుండి 200 మంది ఆటో కార్మికులు హాజరయ్యారు ఈ కార్యక్రమానికి ఏ ఐ సి టి యు జిల్లా నాయకులు ఎగ్గని మల్లికార్జున్ మాలి ప్రభాకర్ .రాజు .నాగరాజు వహీదు .కొత్తపెల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు



# చేవెళ్ల వివేకానంద డిగ్రీ, జూనియర్ కళాశాలల ఫ్రెషర్స్ డే

**అంకితభావంతో చదివితేనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి**

**విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎస్ఐలు బి.శిరీష, వి.శిరీష పిలుపు**

**నృత్యాలు, వినోద కార్యక్రమాలతో విద్యార్థుల అలరింపు**




**అక్షర విజేత, చేవెళ్ల :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పట్టణంలోని కెసిఆర్ గార్డెన్ లో శనివారం మొదటి సంవత్సరం విద్యార్థులకు రెండవ సంవ త్సరం విద్యార్థులు స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ డే సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని లక్ష్యం చేరుకోవాలన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ ప్రతి "ఫ్రెషర్" విద్యార్థి సంస్థల కుటుంబంలో అంతర్భాగంగా భావించాలి. ఉల్లాసమైన చిరునవ్వులు మరియు ఉల్లాసమైన ఉత్సాహం విద్యార్థులకు స్వాగత విందును గుర్తించాయి. నూతన విద్యార్థుల శమహిళా సాధికారత ఆవశ్యకత గురించి, మహిళలు తమ స్వంత హక్కుల కోసం ఎలా నిలబడాలి, వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచానికి అనుగుణంగా ఉండాలి, కానీ అన్నింటికంటే ముఖ్యంగా సమాజాలు మహిళలను గౌరవించకపోవడం వల్ల కలిగే పరిణామాల గురించి మాట్లాడారు. జరిగిన వివిధ పోటీలలో మొదటి/రెండవ స్థానంలో నిలిచిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. క్లాసికల్, జానపద మరియు వంటి అసాధారణమైన నృత్య ప్రదర్శనలతో ఈ కార్యక్రమం కొనసాగింది. వేడుక, వినోదం మరియు ఉల్లాసంతో ఫ్రెషర్లందరూ విద్యార్థులతో కలిసి వచ్చారు. ఫ్రెషర్స్ డే ఎల్లప్పుడూ కొత్త ప్రయాణం మరియు కొత్త సాహసానికి నాంది పలుకుతుందని కొత్తగా ప్రారంభించి జీవిత ప్రయాణంలో తదుపరి స్థాయికి చేరుకునే వేడుక ఎల్లప్పుడూ ప్రత్యేకమైనది. ఈ సందర్భం చాలా సరదాగా మరియు ఆనందంగా జరుపుకున్నప్పుడు మరింత ఆహ్లాదకరంగా మరియు చిరస్మరణీయంగా బ్యాచ్ కోసం బెస్ట్ ఫ్రెషర్స్ పార్టీని నిర్వహించమని మరియు ప్రముఖుల ప్రసంగంతో కొనసాగింది. విద్యార్థులను స్వాగతించడం మరియు వారిని కళాశాల వాతావరణానికి అలవాటు చేయడం లక్ష్యమని సంభాషణలో చిత్రీకరించబడింది. ప్రసంగంలో విద్యార్థులను స్వాగతించే హృదయపూర్వక సంజ్ఞ మరియు భవిష్యత్తుపై దృష్టి సారించి విద్యా విభాగంలోకి ఒక చిన్న దర్శనం ఉన్నాయి ప్రసంగాల తర్వాత, వేదికను సీనియర్లు ఆక్రమించారు. ప్రేక్షకులను, ముఖ్యంగా జూనియర్లను నిమగ్నం చేయడానికి సీనియర్లు రోజంతా విభిన్నమైన మరియు ప్రత్యేకమైన కార్యకలాపాలతో ప్రణాళిక వేశారు. అందువల్ల, ఫ్రెషర్స్ డే సందర్భంగా సీనియర్లు ప్రదర్శించిన కొన్ని అద్భుతమైన ప్రదర్శనలను ప్రేక్షకులు చూశారు . ఉత్సాహం మరియు ఆనందం కారణంగా ప్రేక్షకుల హర్షధ్వానాలు బిగ్గరగా పెరుగుతున్నందున ఆనంద స్థాయి ఎక్కువగా ఉంది . ఈ కార్యక్రమంలో భాగంగా సీనియర్లు తమ ప్రియమైన జూనియర్ల కోసం అనేక ఆటలను కూడా సిద్ధం చేశారు. విద్యార్థులు ఆటలలో హృదయపూర్వకంగా పాల్గొని ఫ్రెషర్స్ డే నాడు తమ సమయాన్ని ఆస్వాదించారు.కొన్ని రిఫ్రెష్మెంట్లతో ఒక అద్భుతమైన రోజు ముగిసింది, మరియు విద్యార్థులు వెచ్చని చిరునవ్వులతో మరియు ఆనందంతో నిండిన హృదయాలతో తిరిగి వచ్చారు. ఈకార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఇంద్రసేన రెడ్డి కళాశాల బృందం పాల్గొన్నారు

# ప్రజా సమస్యలపై పోరాడుదాం

**బి జె పి జిల్లా ప్రధాన కార్యదర్శి మదన్ నాయక్**



**అక్షర విజేత కేసముద్రం :** కేసముద్రం మండలంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రమేష్ అధ్యక్షతన లక్ష్మి సాయి గార్డెన్స్ లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి బీజేపీ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి,మాజీ ఎంపీటీసీ మదన్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ నీళ్ల నిధులు నియామకాల పేరిట ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని గత పది సంవత్సరాలు టిఆర్ఎస్ ( బి ఆర్ ఎస్ ) పార్టీ నాయకులు రాబందుల్లా దోసుకుంటే దాదాపు 18 నెలలుగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న దున్నపోతు మీద వర్షం పడినట్టు వ్యవహరిస్తుందని అన్నారు.... ప్రజా సమస్యల మీద బిజెపి రాష్ట్రంలో అనేక ఉద్యమాలు చేపట్టి,కెసిఆర్ లో గద్దె దించడంలో ప్రధాన పాత్ర పోషించిందని గుర్తు చేసారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత కేసముద్రం మండలంలో ఉన్నటువంటి గ్రామాలు ఎటువంటి అభివృద్ధి చెందలేదని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అన్ని స్తానిక సంస్థలకు సరైన సమయంలో ఎన్నికలు నిర్వహించక పోవట వలన గ్రామా పంచాయతిలకు రావలిసిన కోట్లాది రూపాయల కేంద్ర నిధులు మురిగి పోయి గ్రామిణా అభివృద్ధి కుంటుపడుతున్నది, గ్రామపంచయతిల లో పంచాయతి అధికరులకు పరిపాలన భారంవుతన్నది. కావున వెంటనే అన్ని స్తానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేసారు.ప్రజా సమస్యల పరిష్కారానికి బిజెపి కార్యకర్తలు పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం కేసముద్రం తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలిగా వెళ్లి కేసముద్రం మండలం లోని వివిధ గ్రామల ప్రజలు ఎదుర్కుంటున్న రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భముగ బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ గత వారం పది రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా మండలంలోని ఉప్పరపల్లి , ఇంటికన్నె , వేంకటగిరి, కాట్రపల్లె, అర్పనపల్లె, మహమూద్పట్నం, తాళ్ళపుసపల్లి, నారయణపురం,అన్నారం, గాంధీ నగరం, సప్పిడిగుట్ట తండ, కోరుకొండపల్లె , మేగ్య తండ,అనేక తండా గ్రామాల్లో పారిశుధ్య సమస్యలు, రోడ్లపై నీళ్ల నిలవడం, బురద ఏర్పడటం, సీజనల్ వ్యాధుల వ్యాప్తి, డ్రైనేజీ వ్యవస్థలు మూసుకుపోవడం, మురుగునీటి నిల్వతో సీజనల్ వ్యాధులు ప్రబలి గ్రామాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అని,కేసముద్రం మండలం లోని అన్ని గ్రామాలలో పారిశుద్ధ్యం, నీటి సరఫరా సరైన రోడ్డు, రవాణ, విద్యుత్ , మంచినీరు వంటి సౌకర్యాలు కల్పించాలి. భారీ వర్షాల కారణంగా ప్రజలు అనారోగ్యం పాలు కాకుండా గ్రామాలలో పేరుకు పోయిన మురుగు నీరును తొలగించి , బ్లీచింగ్ పౌడరు చల్లి మరియు అంటువ్యాధులు ప్రబలకుండా నివారించాలి ,మురుగు నీటి కాలువలను శుభ్రపరచాలి, పైప్లైన్ వ్యవస్థలను మెరుగుపరచి, గ్రామాలలో పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలి. కేసముద్రం మండలం లోని గ్రామాలలో అంటు వ్యాధుల నివారణకు మండల వైద్య శాఖా అధికారులచే తగు చర్యలు చేపట్టాలి . కల్వల గ్రామంలో మురుగు నీరు బయటకు పోయే కనీస వసతులు లేక పోవడంతో గ్రామస్థులు, ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. మెయిన్ రోడ్డు మరియు కాలనీల్లో డ్రైనేజీ లేకకపోవడంతో రోడ్లపైనే మురుగు నీరు, వరద నిరు ప్రవహిస్తోంది. దీంతో ఈగలు, దోమలు ఇళ్లలోకి వస్తుండడంతో అనారోగ్యానికి గురవుతున్నారు. గతంలో సెల్యులైటిస్, బోదకాలు , డెంగ్యూ జ్వరాలతో కలువల బాదపడ్డారు.కావున ఆ గ్రామంలో మెయిన్ రోడ్డు మరియు కాలనీల్లో డ్రైనేజీ నిర్మించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల డిమాండ్ చేసారు. దీనికి తోడు ఇప్పుడు ఈ గ్రామంలో మనుషుల జనాభా కంటే కోతుల, కుక్కల సంఖ్యనే ఎక్కువగా ఉంది. భయటికి వెళ్ళాలంటేనే జనం భయపడుతున్నారు , గ్రామాల్లో ప్రజల పై కోతులు, కుక్కల దాడులు పెరిగి అనేక మంది ప్రజలు తీవ్ర గాయాల పాలైనారు.అంతే కాకుండా ఇక్కడ ప్రజలు ఆరుతడి పంటలు సాగు చేయడం వదిలేసారు. ఇప్పటికే ఇండ్లలన్నింటిని ద్వసం చేస్తున్నాయి . గతంలో మనుషులని చూస్తే కోతులు భయపడి పరుగులు తీసేవి. కాని ఇప్పుడు కోతులను, కుక్కలను చూసి మనుషులు భయపడే పరిస్థితి నెలకొందికావున కేసముద్రం మండలం లోని అన్ని గ్రామాలలో ఉన్న కోతుల, కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడాటానికి తగు చర్యలు తీసుకోవాలని బిజేపి మండల శాఖ తరుపున డిమాండ్ చేసారు . ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నరసింహా రెడ్డి గారు, మండల ప్రధాన కార్యదర్శిలు నాగేశ్వర చారి,ఉపేందర్ , మండల ఉపాధ్యక్షులు కొండపల్లి మహేందర్ రెడ్డి ,నాగరాబోయిన చంద్రకళ, కార్యదర్శి జాటోత్ నరేష్ ,మాల్యాల రాములు, పూర్ణకంటి భాస్కర్ , బండి వెంకన్న ,శ్రీను ,రమేష్ నాయక్ ,సురేష్ నాయక్ ,మంగా వెంకన్న, భుక్య విజయ్ , జంగిటి అనిల్ ,సింగంశెట్టి మధుకర్ , పరకాల మురళీ మైనారిటీ మోర్చా నాయకుడు ఖాసిం తదితరులు పాల్గొన్నారు...!!

# అక్షయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్ లు బ్యాగులు అందజేత!!






**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రమైన తిమ్మాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అక్షయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాగులు, నోట్ బుక్స్, ఎగ్జామ్ ఫ్యాట్స్, పెన్నులు, పలుకలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అక్షయ ఫౌండేషన్ సభ్యులు సురేష్ యాదవ్ ( చిన్న యాదవ్), మహేష్,పవన్, ప్రవీణ్, నిఖిల్, సంపత్ ,వినయ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అభిలాష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మాతృ వందన యోజన పథకం అమలు చేయాలి

**బిజెపి మండల అధ్యక్షుడు ఊర నవీన్ రావు**



**అక్షర విజేత, గణపురం:** గణపురం మండలంపేద ప్రజలకు ఎంతో మేలు చేసే కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రాష్ట్రంలో మాతృ వందన యోజన పథకం అమలు చేయాలని బిజెపి మండల శాఖ అధ్యక్షుడు ఊర నవీన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వివిధ రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఉద్దేశపూర్వకంగానే అమలు చేయడం లేదన్నారు. గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదేవిధంగా కొనసాగిందని ప్రస్తుత ప్రభుత్వం అదే బాటలో నడుస్తుందన్నారు. దారిద్ర రేఖకు దిగువన ఉండే మహిళలకు కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో మాతృ వందన యోజన పథకం ప్రవేశపెట్టిందని ఆ పథకం వల్ల గర్భిణీ స్త్రీలకు రెండు విడతల్లో అంగన్వాడి కేంద్రాల ద్వారా సుమారు 5000 రూపాయలు వారికి అందించే అవకాశం ఉంటుందని నవీన్ రావు అన్నారు.గత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయకపోవడం వల్ల 12 సంవత్సరాల పాటు నిరుపేద కుటుంబాల మహిళలు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కేంద్ర ప్రభుత్వ పథకాలను తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఐమాక్స్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యం



**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** మల్యాల మండల కేంద్రం అంగడి బజార్లో నూతనంగా ఏర్పాటుచేసిన ఐమాక్స్ లైట్లను శనివారం ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి, లక్ష్మారెడ్డి,దారం ఆదిరెడ్డి,బత్తిని శ్రీనివాస్ గౌడ్,ముత్యం శంకర్ గౌడ్,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శనిగారపు తిరుపతి,ముత్యాల రామలింగ రెడ్డి,చంద్రశేఖర్, కంచర్ల లక్ష్మణ చారి,మేక లక్ష్మణ్,వంశిధర్, కోరేపువెంకటేష్,కటకం వినయ్,నులుగొండ సురేష్, బాబు,శ్రీనివాస్,జగదీశ్వర్,నక్క అనిల్,పృధ్వీరాజ్, పంచాయతీ కార్యదర్శ శ్రీకాంత్,బాలే శ్రీనివాస్, దేవన్న,బట్టు విజయ్,శంషుద్దీన్ పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా కామ్రేడ్ పోచమోని జంగయ్య 28వ వర్ధంతి



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ పోచమోని జంగయ్య 28వ వర్ధంతి సందర్భంగా శనివారం బండలేమూర్ గ్రామంలో సీపీఎం పార్టీ అధ్వర్యంలో జంగయ్య పోటోకు పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ, సీపీఎం శాఖ కార్యదర్శులు పల్లె వీరయ్య, వట్టి వెంకటేష్, గడ్డం అంజయ్య, నాయకులు మోడీ వెంకటయ్య వల్లపు రంగయ్య, జోగు దర్శన్, వట్టి పరమేష్, కొంకని నరసింహ, రాములు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు

**సిపిఐ మండల కన్వీనర్ చొప్పరి శేఖర్**




**అక్షర విజేత కేసముద్రం :** కేసముద్రం భారత కమ్యూనిస్ట్ పార్టీ ముద్దు బిడ్డ సిపిఐ మాజి జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి తీరని లోటని సిపిఐ కేసముద్రం మండల కన్వీనర్ చొప్పరి శేఖర్ అన్నారు.ఈ సందర్భంగా సిపిఐ కేసముద్రం మండల సమితి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ మండల కన్వీనర్ చొప్పరి శేఖర్ మాట్లాడుతూ ఎ.ఐ.ఎస్.ఎఫ్ విద్యార్థి ఉద్యమం నాయకుడిగా మొదలై రాజకీయ ప్రస్థానం,సి.పి.ఐ.ఉమ్మడిరాష్ట్ర కార్యదర్శి గా నల్లగొండ పార్లమెంటు సభ్యులు గా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బడుగు బలహీన అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కోసం, నల్లగొండ జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల కోసం పాదయాత్ర నిర్వహించి ఫ్లోరైడ్ సమస్యల పై పార్లమెంట్లో సుధీర్ఘ ఉపన్యాసం చేసి అహర్నిశలు ఉద్యమ పోరాటాలతో పాటు పార్టీ పటిష్టత కోరికు తుది శ్వాస వరకు మీరు చూపిన పోరాట పటిమ రాబోయే తరాలకు దిక్సూచి,మీ మరణంతో కమ్యూనిస్ట్ పార్టీ ఒక ధ్రువతారను కోల్పోయన వారి ఆశయ సాధనకై ప్రతి కమ్యూనిస్ట్ పాటుపడాలని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కాసు సాయి చరణ్, %ఖా% ఇమామ్ అలీ, మడత నారాయణ తదితరులు పాల్గొన్నారు

# రారండోయ్.. వేడుక చూద్దాం.!

**ఈనెల 25న శ్రీ ఎస్ ఎల్ ఎన్ గ్రూప్స్ 6వ వార్షికోత్సవం!**

**వేడుకకు ముస్తాబవుతున్న ఎస్ ఎన్ ఆర్ గార్డెన్ !**

**వేలాదిగా తరలిరానున్న అసోసియేట్స్ ,ఛానల్ పార్టనర్స్ , కస్టమర్ మహాశయులు !**







**అక్షర విజేత, శివంపేట:** ఎప్పుడు ఎప్పుడు అని ఎదురు చూస్తున్నా శ్రీ ఎస్ ఎల్ ఎన్ పండుగ రానే వచ్చేసింది. ఈనెల 25న సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించనున్న వేడుకలకు కొంపల్లిలోని ఎస్ఎన్ఆర్ గార్డెన్ ముస్తాబ్ అవుతున్నది. ఈ ఉత్సవానికి ముఖ్య అతిథులుగా ఫోక్ సింగర్ మంగ్లీ హాజరై తన ఆట పాటలతో అల్లరించనున్నారు. ఇంటర్నేషనల్ మోటివేషన్ స్పీకర్ శ్రీపాదరం తన మోటివేషన్తో సభకు హాజరయ్యే ప్రతి ఒక్కరికి బిజినెస్ లో మెలకువలు అందించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూరు మల్లారెడ్డి, కేపీ వివేకానంద, మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంతరావు, కూన శ్రీశైలం గౌడ్, సీనియర్ నాయకులు కొలను హనుమంత రెడ్డి, హరివర్ధన్ రెడ్డి, కార్పొరేటర్లు , మున్సిపల్ చైర్మన్లు తదితరులు హాజరు కానున్నారు. ఈ సందర్భంగా శ్రీ ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ సిఎండి కిరణ్మయి మాట్లాడుతూ వార్షికోత్సవానికి ప్రతి ఒక్కరు కుటుంబ సమేతంగా విచ్చేసి విజయవంతం చేయాలని అన్నారు. ఎండి రాకేష్ మాట్లాడుతూ ఎస్ ఎల్ ఎన్ అంటేనే మనందరి ఫ్యామిలీ . ఈ పండుగ మన అందరి పండుగగా జరుపుకోవాలని తెలిపారు.

# ఏడుపాయల్లో తగ్గిన మంజీర ఉధృతి

**నేటి నుండి వనదుర్గమ్మ దర్శనాలు ప్రారంభం**







**అక్షరవిజేత,పాపన్నపేట :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఏడుపాయల వనదుర్గాభవాని మాత ఆలయం ముందు నుండి మంజీర నీటి ఉధృతి తగ్గడంతో ఆదివారం నుండి అమ్మవారి దర్శనాలు ప్రారంభమవుతాయని ఆలయ అధికారులు తెలిపారు. భారీ వర్షాలు- సింగూర్ నుండి భారీగా నీటిని వదలడంతో ఏడుపాయల ఆలయం ఎనిమిది రోజులపాటు జలదిగ్బంధంలో చిక్కుకున్న విషయం విదితమే. భారీగా వరద తగ్గడంతో సింగూరు గేట్లు మూసివేయడంతో ఏడుపాయల్లో మంజీర నీటి ఉధృతి తగ్గింది. శనివారం ఆలయ అధికారులు ఆలయ సిబ్బంది వన దుర్గాదేవి ఆలయాన్ని శుభ్రం చేస్తున్నారు. ఏడుపాయల ఆలయానికి పది లక్షల రూపాయల వరకు నష్టం జరిగి ఉంటుందని అంచనా వేశారు. ఆలయానికి భారీగా తరలివచ్చిన గుర్రపుడెక్కను, చెట్లు, చెత్తను సిబ్బందితో తీసి వేయించి ఆలయాన్ని శుభ్రం చేస్తున్నారు. భారీ వరద నీరు రావడం పట్ల ఏడుపాయల ఆలయానికి సుమారు రూ. 10 లక్షల నష్టం వాటిల్లునట్లు అంచనా వేశామని ఆలయ జూనియర్ సహాయకులు సూర్య శ్రీనివాస్ తెలిపారు. ఆలయం ముందు ఉన్న క్యూలైన్లు,రేలింగ్ మండపంపై ఉన్న రేకులు, ధ్వంసంఅయ్యాయి. మహిళా భక్తులు దుస్తులు మార్చుకునేందుకు వేసిన షెడ్డు సైతం పూర్తిగా నీటిలో కొట్టుకుపోయింది.

# 10కోట్ల లిఖిత రామ నామాలతో శ్రీరామునికి అభిషేకం

**ఈ లిఖిత మహాయజ్ఞంలో లక్షల మంది భక్తులు పాల్గొన్నారు.**

**శ్రావణమాసంలో తెలుగు రాష్ట్రాల నుండి లిఖించి అందించిన నామాలు**

**రామనామమే శాశ్వతం: రామకోటి రామరాజు**



**అక్షర విజేత గజ్వేల్:** శ్రావణమాసంలో శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ తలపెట్టిన 10 కోట్ల లిఖిత రామకోటి మహాయజ్ఞంలో తెలంగాణ వ్యాప్తంగా లక్షలాది భక్తులు పాల్గొని రామనామ స్మరణ చేస్తూ రామనామాలను భక్తితో లిఖించి రామకోటి రామరాజుకు అందజేశారు. ఈ సందర్భంగా 10 కోట్ల లిఖిత అమృత శ్రీరామ నామాలతో శ్రావణమాసం చివరిరోజు శనివారం రోజు అద్దాల మందిరం వద్ద సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ రామనామ స్మరణ చేస్తే ఆనందం లభిస్తుందన్నారు. ఆ నామంలో ఉన్న మంత్రశక్తి మనలో దుఃఖాల్ని సమూలంగా నాశనం చేసి ఆనందాన్ని ఇస్తుంది. ప్రతిరోజు రామ నామాన్ని లిఖించడానికి కొంత సమయాన్ని కేటాయించుకోవాలన్నారు. సంసార సాగరంలో మునిగి తేలుతూ... అనుకోకుండా కష్టాల తుపాను రేగి మునిగిపోతున్న జీవిత నౌకను లేవనెత్తి ఆదుకొని గట్టుకు చేర్చే ఏకైక సులభసాధనము శ్రీరామ నామం ఒక్కటే అన్నారు.

# అన్నదానంతో ఆకలి తీర్చడం అభినందనీయం

**వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ**



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** అన్నదానంతో ఆకలి తీర్చడం అభినందనీయం అని వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ అన్నారు.జిల్లా కేంద్రంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి దేవాలయం వద్ద శనివారం అమావాస్య తిథి సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వీ104ఏ రీజియన్ -6 సూర్యాపేట వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అన్నదానంతో పేదల, బాటసారుల ఆకలి తీర్చడం అభినందనీయమని అన్నారు.అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని అన్నారు.గత కొన్నేళు ల్లగా అమావాస్య తిథి రోజున అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని అన్నారు.అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు.వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానాలతో పాటు అనేక సామాజిక కార్యక్రమాలను కూడా నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రీజియన్ సెక్రటరీ యమా సంతోష్, ఐఈసీ శింగిరికొండ రవీందర్, ఐపీసీలు పబ్బతి వేణుమాధవ్, రాచకొండ శ్రీనివాస్, గుడుగంట్ల విద్యాసాగర్, డిస్ట్రిక్ ఇంచార్జ్ లు కలకోట లక్ష్మయ్య,జూలకంటి నాగరాజు, మిట్టపల్లి రమేష్, ట్రెజరర్ మైలవరపు సతీష్, బెజగం విశ్వనాథ్ ,దాతలు కందగట్ల రామకృష్ణ, చందా వెంకన్న, చింత వెంకన్న, కందిబండ సూరయ్య, తల్లాడ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం




**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** మల్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉల్లాస్(అక్షరాస్యత అనేది సమాజంలో అందరికీ జీవితకాల అభ్యాసం) లేదా న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రామ్ ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. 15 ఏళ్ళు పైబడిన పెద్దలకు,ముఖ్యంగా పాఠశాలకు వెళ్ళే అవకాశం లేనివారికి, ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాజ్ఞానం,డిజిటల్ అక్షరాస్యత మరియు కీలక జీవన నైపుణ్యాలను అందించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పథకం అని శిక్షణ కార్యక్రమాన్ని ప్రతి గ్రామపంచాయతీ నుండి ఒక టీచర్,ఒక వివోఏ తీసుకొని ఎంఈఓజయసింహా రావు,ఆర్పి లుగా నాగేశ్వర్,మహిపాల్ నిర్వహించినట్లు తెలిపారు.ఎంపీడీవో స్వాతి,ఆఫీసర్ ప్రతాప్ రావు,ఏపీఎం దేవరాజం పరిశీలించారని తెలిపారు.

## ఘనంగా బి ఎస్ రాములు జన్మదినం వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన బి సి యువజన సంఘం రాష్ట్ర నాయకులు




**అక్షరవిజేత, కోరుట్ల ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కి నిరంతరం కృషి చేసిన మహనీయులు బి ఎస్ రాములు అని బి సి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ పాత్రికేయులతో మాట్లాడుతూ అన్నారు. నేడు శనివారం రోజున జగిత్యాల పట్టణము లోని ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ పి జీ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర బి సి కమిషన్ మొట్ట మొదటి చైర్మన్ బి ఎస్ రాములు జన్మదినం పురస్కరించుకొని బి సి యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం గోపికృష్ణ మాట్లాడుతూ రాములు సర్ జన్మదినం లో మేము పాల్గొనడం మా అదృష్టంగా భావిస్తూ రాములు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని, బి సి ల స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ ల సాధనకై తమ వంతుగా కృషి చేయాలని వారిని ఈ సందర్భంగా కోరారు .ఇట్టి జన్మదిన వేడుకల కార్యక్రమంలో ఎస్ కె ఎన్ ఆర్ డిగ్రీ , పి జీ కళాశాలల సంయుక్త ప్రిన్సిపాల్ అశోక్ బి సి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్ బి సి యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మహిళలు స్వయం సహాయక సంఘాల రుణాలతో వ్యాపారాలు చేసి ఎదగాలి

### కమిషనర్ హన్మంతరెడ్డి.




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా పొందిన రుణాలను సమర్థవంతంగా వినియోగించి వ్యాపారాలను అభివృద్ధి పరచుకోవాలని మున్సిపల్ కమిషనర్, మెప్మా పీడీ సిఏచ్. హన్మంతరెడ్డి అన్నారు. 100 రోజుల ప్రణాళికలో భాగంగా శనివారం స్థానిక సద్దుల చెరువు వద్ద ఘనంగా నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ ను ఆయన ప్రారంభించారు.ఫుడ్ ఫెస్టివల్‌లో స్వయం సహాయక సంఘాల మహిళలు వివిధ రకాల తినుబండారాలు, స్వీట్లు, స్నాక్స్ మరియు సంప్రదాయ వంటకాలను సిద్ధం చేసి ప్రదర్శించారు. స్టాళ్లను సందర్శించిన కమిషనర్ మహిళల ప్రతిభను ప్రశంసించారు. మహిళలు ఇలాంటి కార్యక్రమాల ద్వారా వ్యాపార నైపుణ్యాలు పెంచుకొని, భవిష్యత్తులో చిన్న చిన్న యూనిట్లు ఏర్పాటు చేసుకొని స్వయం ఉపాధిని పెంచుకోవచ్చని ఆయన సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న రుణాలను కేవలం వినియోగం కోసం కాకుండా, వ్యాపారారంభాలకు ఉపయోగిస్తేనే మహిళల ఆర్థిక స్థితి బలపడుతుందన్నారు. కుటుంబం, సమాజం రెండూ అభివృద్ధి దిశగా సాగుతాయని పేర్కొన్నారు. మహిళలు ధైర్యం, పట్టుదలతో ముందుకు వస్తే ఏ రంగంలోనైనా విజయాలు సాధించగలరని కమిషనర్ హన్మంతరెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మెప్మా, మున్సిపల్ శాఖల ఆధ్వర్యంలో మహిళలకు వ్యాపార నిర్వహణ, మార్కెటింగ్, అకౌంటింగ్ వంటి అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతోందని అధికారులు తెలిపారు. ఫుడ్ ఫెస్టివల్ ద్వారా మహిళలు సిద్ధం చేసిన పదార్థాలకు ప్రజల నుండి మంచి ఆదరణ లభించడం, వారిలో నమ్మకం పెరగడానికి దోహదం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో టీపీఓ సోమయ్య,వార్డ్ అధికారి ప్రణీత, టీఎంసీ శ్వేత, మెప్మా సీఓలు, ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.




## భూ సమస్య పరిష్కరిస్తాం

### ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### ఆర్డిఓ రమణ రెడ్డి



**అక్షరవిజేత. దేవరకొండ :** చందంపేట మండలం రేకులగడ్డ గ్రామపంచాయతీ జరిగిన గ్రామ సభలో ఆనాటి ధరణి లో జరిగిన అవకతవకుల గురించి భూ సమస్య కోసమే కొత్తగా వచ్చిన భూ భారతి చట్టంను అనుసరించి సర్వే నిర్వహించి పరిష్కారం చేస్తామని దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో చందంపేట తహసిల్దార్ శ్రీధర్ బాబు రెవిన్యూ సిబ్బంది, సర్వేర్ జేసన్ టీం , ఫారెస్ట్ అధికారులు, గ్రామ రైతులు, పెద్ద మనుషులు తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడి కేంద్రంలో సిబ్బంది నిర్లక్ష్యం!

### ఎనిమిది మంది పిల్లలకు అస్వస్థ ప్రభుత్వ వైద్యశాలకు తరలింపు.!!





**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని రత్నాపూర్ అంగన్వాడి కేంద్రంలో టీచర్,ఆయా,నిర్లక్ష్యంతో విద్యార్థులు అస్వస్థత గురైన చేదు సంఘటన రత్నాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది,శివ్వంపేట మండలం రత్నాపూర్ గ్రామం లో అంగన్వాడి కేంద్రంలో ఎలుక పడ్డ నీళ్లు తాగి పిల్లలు అస్వస్థత గురయ్యారు,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం త్రాగునీటి బిందెలో ఎలుక పడింది అని అది చూసుకోకుండా పిల్లలు తాగారు అని, తర్వాత గమనించిన సిబ్బంది విద్యార్థులను నర్సాపూర్ ఏరియా హాస్పిటల్ తీసుకెళ్లి చికిత్స చేయించారని తెలిపారు,అంగన్వాడీ టీచర్,ఆయా నిర్లక్ష్యంతోనే ఇలాంటి చేదు ఘటన చోటు చేసుకుందని వెంటనే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు,సంఘటన స్థలానికి వచ్చిన ఐసిడిసి,సిడిపిఓ హేమ భార్గవి గ్రామస్తులతో,అంగన్వాడి సిబ్బందితో మాట్లాడి విషయం తెలుసుకున్నారు,వారిని సంఘటన పై వివరణ కోరగా ,, తాగునీటిలో ఎలుక పడడం నిజమేనని,అంగన్వాడి టీచర్ కు,ఆయాకు మెమో ఇచ్చామని,ఈ విషయం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి,వారిపై చర్య తీసుకుంటామని చెప్పారు.

## ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న చెత్త డంపింగ్ యార్డ్ వాహనాలు- రంగుల శంకర్

**అక్షరజేత, కాప్రా జవహర్ నగర్ :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెత్త బండ్ల తరలింపు ప్రజలను ఇబ్బంది పెడుతుందని ఇప్పటికైనా మా బాధను అర్థం చేసుకోవాలి.జవహర్ నగర్ మున్సిపల్ కమిషనర్ వసంత మేడమ్ ని కలిసి డంపింగ్ యార్డ్ చెత్త లారీలు రాకుండా బోర్డులు పెట్టాలని వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది.వెంటనే జవహర్ నగర్ ట్రాఫిక్ సిఐ తో మాట్లాడిన కమిషనర్ వసంత మేడం శాశ్వత పరిష్కారం దిశగా అడుగులువిపరీతంగా కాలుష్యం వెదజల్లుతూ, ప్రజలను ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూఎలాంటి అనుమతులు లేకున్నా నిబంధనలకు విరుద్ధంగా బాలాజీ నగర్ ప్రధాన రహదారి గుండా వెళుతూ ప్రమాదకరంగా మారిన జిహెచ్ఎంసి చెత్త డంపింగ్ లారీలు రాకుండా ఆపాలి మరియు ఫైరింగ్ రేంజ్ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎంట్రెన్స్ కమాన్ వద్ద అలాగే అంబేద్కర్ నగర్ ఎంట్రెన్స్ కమాన్ వద్ద జిహెచ్ఎంసి చెత్త డంపింగ్ వాహనాలకు అనుమతి లేదు అనే సూచిక బోర్డులను తక్షణమే ఏర్పాటు చేయాలి.ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, మాజీ మేయర్, మాజీ డిప్యూటీ మేయర్, అధికారులు, అధికార పార్టీ నాయకులు.అమ్మ మున్సిపల్ కమిషనర్ అమ్మ అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులారా, అధికారులారా .తాయి బజార్ వసూళ్ల మీద ఉన్న శ్రద్ధ, షాపు లైసెన్సుల మీద ఉన్న శ్రద్ధ, రోడ్డుమీద డబుల్ ట్యాక్స్ వసూలు చేయాలన్న శ్రద్ధ, ప్రేమ జవహర్ నగర్ ప్రజల మీద మరియు వాళ్ళ ఆరోగ్యం మీద లేకపాయే.గతంలో జవహర్ నగర్ గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడే చెత్త లారీలు రాకుండా తీర్మానం తీసారు.మరి ఇప్పుడు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అయినాక చెత్త లారీల పైన ఎందుకు ఇంత ప్రేమ. ఇదే విషయంపై బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఇప్పటికే చాలా సార్లు కంప్లైంట్ చేసినా కూడా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, కమిషనర్ మరియు పాలక వర్గం అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజల ఆరోగ్యాన్ని, అవస్థను పక్కన పెట్టి కేవలం తాయి బజార్ టాక్స్ లు వసూలు చేయడం పైనే దృష్టి సారించారు.ఈసందర్భంగా జవహర్ నగర్ ప్రజలకు ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నాం జవహర్ నగర్ లోని బాలాజీ నగర్ ప్రధాన రహదారి గుండా జి హెచ్ ఎం సి చెత్త లారీలను రానీయకుండా పాలక మండలితీర్మానం చేసి నిషేధ సూచిక బోర్డులు పెట్టేవరకు చిరు



వ్యాపారస్తులు ఎవరూ తాయి బజార్ టాక్స్ కట్టకూడదు. ఇప్పటికైనా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మరియు పాలక మండలి కళ్ళు తెరిచి ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని జి హెచ్ ఎం సి చెత్త లారీల రాకపోకలపై నిషేధం విధించి, చెత్త వాహనలు రావద్దని బోర్డులను నిర్మాణం చేయాలి.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మంచన శ్రావణ్ కుమార్, జిలల తులసిరాం, మరియు అమిత్, ప్రశాంత్,హరీష్, ఉదయ్, మనోజ్, రాజేశేఖర్, ప్రదీప్, చింటూ, యుగేందర్, గణేష్ తదితరులు పాల్గొన్నరు.

## మోపాల్, ముదక్ పల్లిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు






### వసతి గృహాలు, ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాల సందర్శన

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మోపాల్, ముదక్ పల్లిలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శనివారం రాత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముదక్ పల్లి గ్రామంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహాన్ని, మోపాల్ మండల కేంద్రంలోని బీసీ బాలుర హాస్టల్, ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాలను సందర్శించారు. మోపాల్, ముదక్ పల్లి హాస్టళ్లను తనిఖీ చేసి, విద్యార్థుల హాజరును పరిశీలించారు. విద్యార్థులకు రాత్రి భోజనంలో అందించిన ఆహార పదార్థాలు మెనూకు అనుగుణంగా ఉన్నాయా అని పరిశీలించారు. భోజనం సక్రమంగా అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. స్టడీ అవర్స్, కిచెన్, స్టోర్ రూమ్ లను తనిఖీ చేసి, వార్డెన్ లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని, ప్రతి రోజు ఫేస్ రికగ్నిషన్ ద్వారా వంద శాతం హాజరు నమోదు జరగాలని అన్నారు. వసతి గృహాలలో అందుబాటులో ఉన్న తాగునీరు, టాయిలెట్స్ తదితర సదుపాయాలు పరిశీలించి, ఇంకనూ ఏమైనా సౌకర్యాలు అవసరం ఉన్నాయా అని ఆరా తీశారు. విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. అంతకుముందు కలెక్టర్ మోపాల్ ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాలను సందర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత ఏర్పాట్ల గురించి ఎంపీడీఓ రాములు నాయక్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓటరు జాబితాను పరిశీలించి, పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తగా పరిశీలన చేయాలని సూచించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సమర్థవంతంగా నిర్వహించేలా సన్నద్ధమై ఉండాలని అన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యల గురించి డిప్యూటీ తహసీల్దార్ సరిత ను ఆరా తీశారు. దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

## ఘనంగా శ్రావణమాసం సమాప్తి కార్యక్రమం

### శ్రీ కట్ట మైసమ్మ ఆలయంలో భక్తులకు అన్నదానం.

### అమ్మవారిని దర్శించుకున్న ఏఎంసీ మాజీ చైర్మన్ విట్టల్ నాయక్.

**అక్షర విజేత, తాండూరు :** తాండూరు పట్టణంలోని పాత కుంట ఆదర్శనగర్ శ్రీ కట్ట మైసమ్మ ఆలయంలో ఘనంగా శ్రావణమాసం సమాప్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం అమావాస్య పురస్కరించుకొని శ్రీ కట్ట మైసమ్మకు ఆలయంలో నిర్వహించిన సమాప్తి కార్యక్రమానికి తాండూరు ఏఎంసీ మాజీ చైర్మన్ ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు విట్టల్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో శ్రీ కట్ట మైసమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయంలో భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విట్టల్ నాయక్ మాట్లాడుతూ శ్రీ కట్ట మైసమ్మ మహా మహిమగల దేవతాన్ని భక్తులు కోరుకున్న కోరికలు తీర్చే దైవమని అన్నారు. ముస్లింలు రంజాన్ మాసాన్ని ఎంత



పవిత్రంగా జరుపుకుంటారో అదేవిధంగా హిందూ బంధువులందరూ కూడా శ్రావణమాసం నెల రోజులపాటు నియమనిష్టాలు భక్తిశ్రద్ధలతో ప్రతి ఇంట్లో జరుపుకుంటారని అన్నారు. అదేవిధంగా రాబోవు వినాయక చవితి ని కూడా హిందూ బంధువులందరూ భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలని అన్నారు. గత రెండున్నర సంవత్సరాలకు పైగా ఆలయంలో భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న



అల్లంపల్లి ప్రకాష్ కుటుంబ సభ్యులు, నరసింహులు కుటుంబ సభ్యులను ఆయన అభినందించారు. ఆ కుటుంబం పై శ్రీ కట్ట మైసమ్మ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వేణుగోపాల్, నరేష్,నవీన్ కంఠం,సుధాకర్, అంజిలయ్య, పాపయ్య, ఆలయ అర్చకులు చంద్రకాంత్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులు చైతన్యవంతులుగా ఉన్నత స్థాయిలో ఎదగాలి




**అక్షర విజేత, తాండూరు :** ఆర్యవైశ్యులు రాజకీయంగా, సమాజంలో చైతన్యవంతులుగా ఎదిగి మరిన్ని ఉన్నత పదవులు పొందాలని శ్రీ నగరేశ్వర దేవాలయ చైర్మన్ దాదాపూర్ సతీష్ మరియు కార్యవర్గ సభ్యులు పేర్కొన్నారు. శనివారం తాండూర్ పట్టణంలోని శ్రీ నగరేశ్వర దేవాలయంలో దేవాలయ చైర్మన్ దాదాపూర్ సతీష్ గారి కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్గంలో నూతనంగా రాజకీయంగా, సమాజ సేవ, వివిధ పదవులు పొందిన ఆర్యవైశ్యులకు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు తాండూర్ హిందూ ఉత్సవ కేంద్ర కమిటీ అధ్యక్షురాలుగా తాటికొండ స్వప్న, సాంస్కృతిక కార్యదర్శి దేవగిరి రమేష్, ఉపాధ్యక్షులు తర్లపల్లి భాను, తాండూర్ స్టోన్ మర్చంట్ కార్యదర్శి కుంచం మురళి, కోశాధికారి సంజు వ్, కార్యవర్గ సభ్యులుగా పూసల రమేష్, అలాగే శ్రీ సరస్వతి శిశు మందిర్ అధ్యక్షులుగా ఉన్న కటకం వీరేందర్ ను నగేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ సభ్యులు శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ దాదాపురం సతీష్ కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ. ఆర్యవైశ్యులు అన్ని రంగాలలో రాణించాలని ఆర్యవైశ్య కీర్తిని ప్రజలలో చాటి చెప్పాలని అన్నారు. మరిన్ని ఉన్నత పదవులను ఆర్య వైశ్యులు అధిరోహించాలని అన్నారు. మరోవైపు సన్మానం తీసుకున్న వారు మాట్లాడుతూ .. ఆర్యవైశ్యులుగా గుర్తించి మాకు సన్మానం చేయడం సంతోషకరంగా ఉందని అన్నారు. ఆర్యవైశ్యులుగా తమ ప్రతిభను అన్ని రంగాలలో చాటి చెప్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి వినోద్ కుమార్, కార్యవర్గం సభ్యులు కోట మురళి, చెన్నారం అనిల్ మరియు యువజన సంఘం నాయకులు,వాసవి మహిళా సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## ఎస్పీ అశోక్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న ఎస్ఐ నరేష్




**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** జిల్లా ఎస్పీ కార్యాలయంలో శనివారం జరిగిన నెలవారీ నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ అశోక్ కుమార్ జిల్లాల్లోనే ఉత్తమ ప్రతిభ కనబరిచినందున అభినందించి ఉత్తమ ఎస్ హెచ్ ఓ మల్యాల ఎస్ఐ నరేష్ కు ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

## ఎస్ ఎల్ ఎన్ ఆరోవవార్షికోత్సవ వేడుకను విజయవంతం చేయండి.!

### వేడుకకు ముస్తాబవుతున్న ఎస్ ఎన్ ఆర్ గార్డెన్ !

### వేలాదిగా తరలిరానున్న అసోసియేట్స్ ,ఛానల్ పార్ట్నర్స్ , కస్టమర్ మహాశయులు !







**అక్షర విజేత, శివంపేట :** ఎప్పుడు ఎప్పుడు అని ఎదురు చూస్తున్నా శ్రీ ఎస్ ఎల్ ఎన్ పండుగ రానే వచ్చేసింది. ఈనెల 25న సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించనున్న వేడుకలకు కొంపల్లిలోని ఎస్ఎన్ఆర్ గార్డెన్ ముస్తాబ్ అవుతున్నది. ఈ ఉత్సవానికి ముఖ్య అతిథులుగా ఫోక్ సింగర్ మంగ్లీ హాజరై తన ఆట పాటలతో అల్లరించనున్నారు. ఇంటర్నేషనల్ మోటివేషన్ స్పీకర్ శ్రీపాదరం తన మోటివేషన్తో సభకు హాజరయ్యే ప్రతి ఒక్కరికి బిజినెస్ లో మెలకువలు అందించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూరు మల్లారెడ్డి, కేపీ వివేకానంద, మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంతరావు, కూన శ్రీశైలం గౌడ్, సీనియర్ నాయకులు కొలను హనుమంత రెడ్డి, హరివర్ధన్ రెడ్డి, కార్పొరేటర్లు , మున్సిపల్ చైర్మన్లు తదితరులు హాజరు కానున్నారు. ఈ సందర్భంగా శ్రీ ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ సిఎండి కిరణ్మయి మాట్లాడుతూ వార్షికోత్సవానికి ప్రతి ఒక్కరు కుటుంబ సమేతంగా విచ్చేసి విజయవంతం చేయాలని అన్నారు. ఎండి రాకేష్ మాట్లాడుతూ ఎస్ ఎల్ ఎన్ అంటేనే మనందరి ఫ్యామిలీ . ఈ పండుగ మన అందరి పండుగగా జరుపుకోవాలని తెలిపారు.

# ఇండియాలో రిచెస్ట్ స్టేట్స్ ఇవే టాప్ 3లో నిలిచి షాకిచ్చిన ఆ రాష్ట్రం

భారతదేశం ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండడంలో రాష్ట్రాలు కీలక పాత్ర పోషిస్తాయి. ఈ నేపథ్యంలో కొన్ని రాష్ట్రాలు ఆర్థికంగా బలంగా ఉంటే మరికొన్ని రాష్ట్రాలు బలహీనమైన ఆర్థిక వ్యవస్థను కలిగి ఉన్నాయి. జనాభాతో పాటుగా ఆర్థిక రంగాల్లోనూ కొన్ని రాష్ట్రాలు ఇతర రాష్ట్రాలకు సవాలు విసురుతున్నాయి. మరి అవేంటో ఒకసారి తెలుసుకుందాం. భారతదేశం, ప్రపంచంలోని ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. దేశంలోని 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాలు జాతీయ ఆర్థిక వ్యవస్థకు గణనీయంగా సహకరిస్తున్నాయి. 2023-24 గణాంకాల ప్రకారం, స్థూల రాష్ట్ర ఉత్పత్తి (జీఎస్డీపీ) మరియు తలసరి ఆదాయం ఆధారంగా భారతదేశంలోని మొదటి మూడు సంపన్న రాష్ట్రాలు మహారాష్ట్ర, తమిళనాడు, ఉత్తరప్రదేశ్‌లు.

మహారాష్ట్ర: ఆర్థిక రాజధాని

మహారాష్ట్ర రాష్ట్రం దేశ జీడీపీకి 13.3% సహకారం అందిస్తూ భారతదేశంలో అత్యంత సంపన్న రాష్ట్రంగా నిలిచింది. దీని తలసరి ఆదాయం జాతీయ సగటు కంటే 150.7% ఎక్కువ. దేశ ఆర్థిక రాజధాని ముంబై ఈ రాష్ట్రంలో ఉంది. బాలీవుడ్ సినిమా పరిశ్రమ, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్, బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ వంటి ప్రధాన ఆర్థిక సంస్థలు, రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా గ్రూప్ వంటి పారిశ్రామిక దిగ్గజాలు మహారాష్ట్ర ఆర్థిక బలానికి ఊతం ఇస్తున్నాయి. ముంబైలో 90 మంది బిలియనీర్లు నివసిస్తున్నారు.

తమిళనాడు: పారిశ్రామిక శక్తి

తమిళనాడు దేశ జీడీపీకి 8.9% సహకారం అందిస్తూ రెండవ స్థానంలో ఉంది. దీని తలసరి ఆదాయం జాతీయ సగటు కంటే 171.1% ఎక్కువగా ఉంది. ఆటోమొబైల్, టెక్స్‌టైల్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగాలలో బలమైన పునాదితో తమిళనాడు ఆర్థిక వ్యవస్థ గణనీయంగా వృద్ధి చెందుతోంది. చెన్నై, ఈ రాష్ట్ర రాజధాని, ఐటీ మరియు తయారీ కేంద్రంగా ప్రసిద్ధి చెందింది.

ఉత్తరప్రదేశ్: బహుముఖ ఆర్థిక వ్యవస్థ

ఉత్తరప్రదేశ్ దేశ జీడీపీకి 8.4% సహకరిస్తూ మూడవ స్థానంలో నిలిచింది. దీని తలసరి ఆదాయం జాతీయ సగటులో 50.8% ఉంది. వ్యవసాయం, తయారీ, సేవల రంగాలలో ఈ రాష్ట్రం గణనీయమైన పురోగతి సాధిస్తోంది. ఈ మూడు రాష్ట్రాలు భారత ఆర్థిక వ్యవస్థకు బలమైన స్తంభాలుగా నిలుస్తూ, దేశ సంపద



సృష్టిలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ రాష్ట్రాల విజయం వెనుక బలమైన పారిశ్రామిక నిర్మాణం, వ్యాపార సౌలభ్యం, నైపుణ్యం కలిగిన మానవ వనరులు ఉన్నాయి.

### ఇవే కారణాలు..

మహారాష్ట్రజి

జీఎస్డీపీ సహకారం: దేశ జీడీపీలో 13.3%

తలసరి ఆదాయం: జాతీయ సగటు కంటే 150.7%

ప్రధాన రంగాలు: ఆర్థిక సేవలు, సినిమా (బాలీవుడ్), తయారీ, ఐటీ

**విశేషాలు:** ముంబై, దేశ ఆర్థిక రాజధాని, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్, బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌లతో పాటు రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా గ్రూప్ వంటి పారిశ్రామిక దిగ్గజాలకు నిలయం. ముంబైలో 90 మంది బిలియనీర్లు ఉన్నారు.

తమిళనాడుజి

జీఎస్డీపీ సహకారం: దేశ జీడీపీలో 8.9%

తలసరి ఆదాయం: జాతీయ సగటు కంటే 171.1%

ప్రధాన రంగాలు: ఆటోమొబైల్, టెక్స్‌టైల్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ

విశేషాలు: చెన్నై ఐటీ మరియు తయారీ కేంద్రంగా ప్రసిద్ధి చెందింది. రాష్ట్రం బలమైన పారిశ్రామిక పునాదితో వేగంగా వృద్ధి చెందుతోంది.

ఉత్తరప్రదేశ్

జీఎస్డీపీ సహకారం: దేశ జీడీపీలో 8.4%

తలసరి ఆదాయం: జాతీయ సగటులో 50.8%

ప్రధాన రంగాలు: వ్యవసాయం, తయారీ, సేవలు

విశేషాలు: జనాభా పరంగా దేశంలోనే అతిపెద్ద రాష్ట్రం అయిన ఉత్తరప్రదేశ్, విభిన్న ఆర్థిక కార్యకలాపాల ద్వారా జాతీయ ఆర్థిక వ్యవస్థకు సహకరిస్తోంది.

# నాడు కోవిడ్-19 నేడు ట్రంప్ సుంకాలు సంక్షోభాలే భారత్‌కు కొత్త అవకాశాలు




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ వాణిజ్యంలో కొత్త అలజడిని సృష్టించారు. చైనాతో సహా వివిధ దేశాలపై దిగుమతి సుంకాలను భారీగా పెంచడం ద్వారా ఆర్థిక ఒత్తిడిని కలిగిస్తున్నారు. ఈ ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న స్టాక్ మార్కెట్లు భారీ కుదుపునకు గురయ్యాయి. రక్తమోడేలా నష్టాలబాట పట్టాయి. దీంతో తాత్కాలికంగా తన నిర్ణయంపై 90 రోజుల 'స్టే' విధించుకున్న ట్రంప్ చైనాపై మాత్రం వెనకడుగు వేయలేదు. దీనర్థం ప్రతి సంక్షోభంలో ఒక గొప్ప అవకాశం దాగుంటుంది అని. ప్రఖ్యాత శాస్త్రవేత్త అల్బర్ట్ ఐన్‌స్టీన్ చెప్పిన సూక్తిగా ప్రపంచవ్యాప్తంగా ఈ మాట ప్రసిద్ధి చెందింది. దీన్ని ఆచరణలో నిజం చేసి చూపిస్తోంది నేటి నవ భారతదేశం. సాధారణంగా ఏదైనా సంక్షోభం తలెత్తిందంటే చాలు.. వ్యవస్థలు, దేశాలు కుదేలైపోతుంటాయి. కానీ భారత్ మాత్రం సంక్షోభాల నుంచి సరికొత్త అవకాశాలను సృష్టించుకుని పైకి ఎదుగుతోంది. ఇందుకు ఉదాహరణ కోవిడ్-19 సంక్షోభమే. కరోనా మహమ్మారి చైనా నుంచి విస్తరించి యావత్ ప్రపంచాన్ని చుట్టేసి ఉక్కిరిబిక్కిరి చేసిన సమయానికి భారత్ సర్జికల్ మాస్కులు, గ్లౌజులు సహా అనేక మెడికల్ పరికరాల కోసం దిగుమతులపైనే ఆధారపడాల్సిన స్థితిలో ఉంది. కానీ అతికొద్ది కాలంలోనే భారత్ స్వయంసమృద్ధిని సాధించడంతో పాటు ఇతర దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంది. ఆ తర్వాత యావత్ ప్రపంచానికే కోవిడ్-19 వ్యాక్సిన్లు అందజేసిన విషయం అందరికీ తెలిసిందే. ఆ తర్వాత కూడా ఉక్రెయిన్-రష్యా యుద్ధం రూపంలో మరో సంక్షోభం తలెత్తినప్పుడు.. ప్రపంచం రెండుగా చీలిపోయింది. అయితే ఆ వర్గం లేదంటే ఈ వర్గం అన్నట్టుగా మిగతా దేశాలన్నీ వ్యవహరిస్తే.. భారత్ మాత్రం ధైర్యంగా తటస్థ వైఖరిని అవలంబించింది. అంతేకాదు.. రష్యాను ఇబ్బంది పెట్టాలన్న ఉద్దేశంతో ఆ దేశ ఉత్పత్తులపై నాటూ దేశాలు ఆంక్షలు పెట్టినప్పుడు.. రష్యా చమురును అతి తక్కువ ధరలకు కొనుగోలు చేసి భారత్ తన అవసరాలు తీర్చుకుంది. గత పదేళ్లకాలంలో ఇలాంటి విజయగాథలు ఎన్నో కనిపిస్తాయి. అయితే ఇప్పుడు తాజాగా మరో సంక్షోభం తలెత్తింది. అది అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వివిధ దేశాలపై విధించిన సుంకాల రూపంలో ఎదురైంది. అయితే.. 90రోజులు సుంకాలకు బ్రేక్ వేసినా.. మున్ముందు ఈ సంక్షోభాన్ని భారత్ ఎలా ఎదుర్కోబోతుంది అన్నదే ఇప్పుడు అసలు ప్రశ్న.

### అమెరికా సుంకాలు: భారత్‌కు సంక్షోభమా, వరమా?

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ వాణిజ్యంలో కొత్త అలజడిని సృష్టించారు. చైనాతో సహా వివిధ దేశాలపై దిగుమతి సుంకాలను భారీగా పెంచడం ద్వారా ఆర్థిక ఒత్తిడిని కలిగిస్తున్నారు. ఈ ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న స్టాక్ మార్కెట్లు భారీ కుదుపునకు గురయ్యాయి. రక్తమోడేలా నష్టాలబాట పట్టాయి. దీంతో తాత్కాలికంగా తన నిర్ణయంపై 90 రోజుల 'స్టే' విధించుకున్న ట్రంప్ చైనాపై మాత్రం వెనకడుగు వేయలేదు. ఆ దేశంపై మొదట ప్రకటించిన 54% సుంకాన్ని ఏకంగా 125%కి పెంచినట్లు ప్రకటించారు. ఇతర దేశాలపై 90 రోజుల విరామంతో 10% బేస్‌లైన్ సుంకాన్ని కొనసాగించారు. ఈ పరిణామాలు భారత్‌కు సవాళ్లను, అవకాశాలను రెండింటినీ తెచ్చిపెడుతున్నాయి. కోవిడ్-19 సంక్షోభ సమయంలో భారత్ తనను తాను ఉత్పత్తి కేంద్రంగా మలచుకున్న విధానంతో పోల్చితే, ఈ సుంకాలు భారత్‌కు ఎలాంటి ఫలితాలను ఇస్తాయో విశ్లేషిద్దాం.

కోవిడ్-19 సంక్షోభం %జం% అమెరికా సుంకాలు: సారూప్యతలు, వ్యత్యాసాలు

2020లో కోవిడ్-19 మహమ్మారి సరఫరా గొలుసులను ఛిన్నాభిన్నం చేసినప్పుడు, చైనాపై ఆధారపడిన అనేక అంతర్జాతీయ సంస్థలు ప్రత్యామ్నాయ గమ్యస్థానాల కోసం చూశాయి. భారత్ ఈ సంక్షోభాన్ని వరంగా మలచుకుంది. "మేక్ ఇన్ ఇండియా" మరియు "ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్" (%రూ×%) పథకాల ద్వారా ఎలక్ట్రానిక్స్, ఫార్మా, టెక్స్‌టైల్స్ వంటి రంగాల్లో ఉత్పత్తిని పెంచింది. ఫాక్స్‌కాన్, శామ్‌సంగ్ వంటి సంస్థలు చైనా నుంచి భారత్‌కు తమ యూనిట్లను తరలించాయి. దీని ఫలితంగా, 2023 నాటికి భారత్ మొబైల్ ఫోన్ ఎగుమతులు %వి%20 బిలియన్లకు చేరాయి, ఐఫోన్ తయారీలో 25% వాటాను లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పుడు, అమెరికా సుంకాలు కూడా చైనాపై ఒత్తిడిని పెంచుతున్నాయి. 125% సుంకాలతో చైనా ఉత్పత్తులు అమెరికా మార్కెట్‌లో ఖరీదైనవిగా మారాయి. దీంతో సంస్థలు భారత్, వియాత్నాం వైపు చూస్తున్నాయి. కోవిడ్ సమయంలో సరఫరా సమస్యలు వస్తు రవాణాపై ప్రభావం చూపితే, ఇప్పుడు సుంకాలు ఆర్థిక ఒత్తిడి ద్వారా అదే ఫలితాన్ని సాధిస్తున్నాయి. అయితే, కోవిడ్ సంక్షోభం ఒక అత్యవసర పరిస్థితి కాగా, సుంకాలు ఒక దీర్ఘకాల వాణిజ్య విధానం. ఇది భారత్‌కు స్థిరమైన ప్రయోజనాలను అందించే అవకాశం ఉంది. అలాగని సవాళ్లు కూడా లేకపోలేదు.

### భారత్‌పై ప్రభావం %-% ప్రయోజనాలు

తయారీ కేంద్రంగా అవకాశం: చైనాపై 125% సుంకాలు, వియాత్నాంపై 46%, బంగ్లాదేశ్‌పై 37% సుంకాలతో భారత్ (26%) సాపేక్షంగా తక్కువ సుంకాలతో ఆకర్షణీయంగా కనిపిస్తోంది. టెక్స్‌టైల్స్, ఎలక్ట్రానిక్స్, మెషినరీ రంగాల్లో భారత్ ఎగుమతులు పెరిగే అవకాశం ఉంది. గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ ప్రకారం, చైనా, తైవాన్ నుంచి సప్లై చైన్ తెగిపోయి, భారత్‌కు లబ్ధి చేకూర్చే అవకాశం ఉంది.

**ఎగుమతి పోటీతత్వం:** అమెరికా మార్కెట్‌లో చైనా ఉత్పత్తులు ఖరీదైనవిగా మారడంతో, భారత టెక్స్‌టైల్స్, ఫార్మా ఉత్పత్తులు పోటీపడే అవకాశం పెరుగుతుంది. కోవిడ్ సమయంలో ఫార్మా ఎగుమతులు పెరిగినట్లే, ఇప్పుడు కూడా ఈ రంగం లబ్ధి పొందవచ్చు.

**ఆర్థిక వృద్ధి:** ఎగుమతులు పెరిగితే, భారత్ జీడీపీలో సానుకూల మార్పు కనిపిస్తుంది. కోవిడ్ తర్వాత డిజిటల్ ఎకానమీ %వి%1 ట్రిలియన్ వృద్ధికి దోహదపడినట్లే, సుంకాలు కూడా "ఆత్మనిర్భర్ భారత్" లక్ష్యాలను సాధించేందుకు ఉపయోగపడవచ్చు.

### సవాళ్లుజి

సుంకాల భారం: భారత్‌పై 26% సుంకాలు ఐటీ, ఫార్మా, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులను ప్రభావితం చేయనున్నాయి. కోవిడ్ సమయంలో డిమాండ్ తగ్గినప్పుడు ఎగుమతులు పడిపోయినట్లే, ఇప్పుడు ఖర్చు పెరగడం వల్ల చిన్న, మధ్య తరహా సంస్థలు ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉంది.

మౌలిక సదుపాయాల లోపం: కోవిడ్ సమయంలో లాజిస్టిక్స్ సమస్యలు ఉత్పత్తిని ఆలస్యం చేశాయి. ఇప్పుడు కూడా రవాణా, తయారీ సామర్థ్యాలు మెరుగుపడకపోతే, పెట్టుబడులు వియాత్నాం వైపు మళ్లే ప్రమాదం ఉంది.

ప్రతీకార ఒత్తిడి: అమెరికా తరహాలో భారత్ కూడా ప్రతీకార సుంకాలు విధిస్తే.. ఎగుమతులపై ప్రభావం పడుతుంది. అయితే భారత్ మాత్రం అమెరికాతో సత్సంబంధాలు కొనసాగిస్తూ సుంకాల భారాన్ని తగ్గించే ప్రయత్నాలు చేస్తోంది.

### చైనాకు ప్రత్యామ్నాయ శక్తిగా భారత్

చైనాకు పూర్తి ప్రత్యామ్నాయంగా భారత్ ఎదగాలంటే, కోవిడ్ సమయంలో వేగంగా చేసినట్లు విధాన సంస్కరణలు, మౌలిక వసతుల అభివృద్ధి అవసరం. చైనా దశాబ్దాలుగా నిర్మించిన సరఫరా గొలుసు స్థాయిని సాధించడం స్వల్పకాలంలో కష్టం. అయితే, 125% సుంకాలు చైనాను బలహీనపరుస్తున్నందున, భారత్ తక్కువ సాంకేతికత కలిగిన తయారీ రంగాల్లో (టెక్స్‌టైల్స్, ఫర్నిచర్) ఆకర్షణీయ గమ్యస్థానంగా మారవచ్చు. కోవిడ్ సమయంలో ఫార్మా రంగంలో చైనాకు ప్రత్యామ్నాయంగా ఎదిగినట్లే, ఇప్పుడు ఇంకా అనేక ఇతర రంగాల్లో ఈ అవకాశం ఉంది. కోవిడ్-19 సంక్షోభం ఒక అత్యవసర పరిస్థితిని సృష్టించి, భారత్‌ను తాత్కాలిక ఉత్పత్తి కేంద్రంగా మార్చగలిగింది. అమెరికా సుంకాలు మాత్రం దీర్ఘకాల వాణిజ్య ఒత్తిడిని తెచ్చిపెడుతున్నాయి, ఇది భారత్‌కు సవాళ్లతో పాటు స్థిరమైన అవకాశాలను అందిస్తోంది. ఈ సంక్షోభాన్ని వరంగా మలచుకోవాలంటే, కోవిడ్ సమయంలో వేగవంతమైన చర్యల్లాగే, ఇప్పుడు లాజిస్టిక్స్ మెరుగుదల, సంస్కరణలపై దృష్టి అవసరం. చైనాకు ప్రత్యామ్నాయంగా ఎదగడం సాధ్యమే, కానీ దీనికి దీర్ఘకాల వ్యూహం, అంతర్జాతీయ సహకారం కీలకం. 90 రోజుల విరామం భారత్‌కు సన్నద్ధమయ్యే అవకాశాన్ని ఇస్తుంది. ఇది సద్వినియోగం చేసుకుంటే, భారత్ ప్రపంచ వాణిజ్యంలో కొత్త శక్తిగా అవతరించవచ్చు.

# ఔషధాలపై సుంకాలు.. ఫార్మా ఉత్పత్తులనూ వదలని డొనాల్డ్ ట్రంప్!



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫార్మా ఉత్పత్తులను వదలడం లేదు. ఇప్పటికే పలు ఉత్పత్తులపై ప్రతీకార సుంకాలను విధించిన ఆయన..త్వరలో ఔషధాలపై టారిఫ్‌లను విధించబోతున్నట్టు సంకేతాలిచ్చారు. ఎంతమేర విధించేదానిపై స్పష్టమైన సమాధానం ఇవ్వలేదు. ఈ దెబ్బకు దేశీయ ఫార్మా కంపెనీల షేర్లు కుప్పకూలాయి. మరోవైపు, విదేశాల్లో ఉన్న ప్లాంట్లను అమెరికాకు తరలిస్తే ఆయా కంపెనీలకు రాయితీలు ఇచ్చే విషయాన్ని ఆలోచిస్తున్నట్టు అక్కడి ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు. ఈ నిర్ణయంతో అత్యధికంగా ఔషధాలను ఎగుమతి చేస్తున్న భారత్‌పై ప్రతికూల ప్రభావం చూపనున్నది. 2024లో భారత్ నుంచి అమెరికాకు 12.73 బిలియన్ డాలర్ల విలువైన ఔషధాలు ఎగుమతి అయ్యాయి. అమెరికా హెల్త్‌కేర్ విభాగంలో కీలక పాత్ర పోషిస్తున్న దేశీయ ఫార్మా సంస్థలకు ఇది ఎదురుదెబ్బలాంటిదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఎగుమతులతో అమెరికా హెల్త్‌కేర్ రంగం భారీ స్థాయిలో లాభపడుతున్నదని, 2022లో 219 బిలియన్ డాలర్ల మేర లబ్ధిపొందింది. 2013 నుంచి 2022 మధ్యకాలంలో అమెరికా ఆర్థిక వ్యవస్థకు 1.3 ట్రిలియన్ డాలర్ల మేర లబ్ధిపొందింది. వచ్చే ఐదేండ్లలో జనరిక్ ఔషధాలతో ఆయ దేశానికి 1.3 ట్రిలియన్ డాలర్ల మేర ఆదాకానున్నదని పేర్కొంది.

### రాష్ట్ర ఫార్మా సంస్థలకు దెబ్బ

రాష్ట్రానికి చెందిన ఫార్మా సంస్థలకు ఇది చేదువార్త. అమెరికా ఎగుమతులపై అత్యధికంగా ఆధారపడివున్న రాష్ట్ర ఫార్మా సంస్థలకు ట్రంప్ నిర్ణయం షాక్‌నకు గురి చేసింది. అమెరికాకు ఎగుమతవుతున్న దేశీయ ఫార్మా ఉత్పత్తుల్లో తెలంగాణ వాటా 28.16 శాతంగా ఉండటమే ఇందుకు కారణం. ప్రస్తుతం తెలంగాణ నుంచి వ్యాక్సిన్లు, ఫార్మాస్యూటికల్ ఔషధాలు 150 దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. 2023-24లో ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ నుంచి రూ.36,893 కోట్ల విలువైన ఔషధాలు ఎగుమతి అయ్యాయి. మొత్తం దేశీయ ఎగుమతుల్లో రూ.1,16,182 కోట్ల ఎగుమతుల్లో వీటి వాటా 32 శాతంగా ఉన్నది. ఔషధాల దిగుమతులపై భారీ సుంకాలను విధించే ప్రణాళికలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పునరుద్ఘాటించడంతో ఫార్మా సూచీలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయని మోతీలాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ హెడ్ సిద్ధార్థ తెలిపారు. దీంతో బ్లూ జెట్ హెల్త్‌కేర్ షేరు అత్యధికంగా 10 శాతం నష్టపోగా..మార్క్సన్స్ ఫార్మా షేరు 6.69 శాతం, వొకార్డ్ 5.14 శాతం, గ్లెన్‌మార్క్ ఫార్మాస్యూటికల్స్ 4.35 శాతం, అరబిందో ఫార్మా 3.54 శాతం చొప్పున పతనం చెందాయి. వీటితోపాటు లుపిన్ 3.09 శాతం, గ్లాండ్ ఫార్మా 2.27 శాతం, సన్ ఫార్మా 2.18 శాతం, డాక్టర్ రెడ్డీస్ 1.20 శాతం నష్టపోయాయి.

# ట్రంప్ బెదిరింపులకు తలొగ్గని చైనా అమెరికాపై 125 శాతం సుంకాలు ప్రకటించిన డ్రాగన్



అగ్రరాజ్యం అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం కొనసాగుతోంది. రెండు దేశాలూ పోటాపోటీగా ఒకరిపై ఒకరు సుంకాలు విధించుకుంటున్నాయి. డ్రాగన్‌పై అమెరికా 145 శాతం ప్రతీకార సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ఇక ట్రంప్ బెదిరింపులకు చైనా సైతం ఏమాత్రం వెనకడుగు వేయట్లేదు. అగ్రరాజ్యంపై ప్రతీకార సుంకాలతో దాడి చేస్తోంది. గతంలో అమెరికా దిగుమతులపై సుంకాలు 84 శాతానికి పెంచిన డ్రాగన్.. ఇప్పుడు మరింత పెంచింది. అమెరికాపై 125 శాతం సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించింది.

### చైనాపై బాదుడే బాదుడు..

గత మార్చి వరకు చైనా వస్తువులపై అమెరికా 10 శాతం సుంకాన్ని విధించింది. ఇటీవల పెంచిన పన్నుతో ఇది 54 శాతానికి చేరుకున్నది. దీనిపై డ్రాగన్ దీటుగా స్పందించింది. ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 34 శాతం అదనపు సుంకం విధించాలని నిర్ణయించింది. దీనిపై ఆగ్రహించిన ట్రంప్ టారిఫ్‌ల విషయంలో వెనక్కి తగ్గాలంటూ డ్రాగన్‌కు వార్నింగ్ ఇచ్చారు. మరో 50 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో టారిఫ్‌లు 104 శాతానికి చేరాయి. అయినా చైనా వెనక్కి తగ్గలేదు. అమెరికాపై 84 శాతం టారిఫ్ విధిస్తున్నట్లు ప్రకటించింది. ట్రంప్ హెచ్చరికలను చైనా పెడచెవిన పెట్టడంతో మళ్లీ అదనపు సుంకాల పోటు తప్పలేదు. చైనా నిర్ణయంతో ట్రంప్ బుధవారం మరో 21 శాతం బాదారు. దీంతో చైనాపై ప్రతీకార సుంకాలు 125 శాతానికి చేరింది. ఇక ఫెంటానిల్ అక్రమ రవాణాలో చైనా పాత్ర ఉందన్న ఆరోపణలకుగాను ప్రత్యేకంగా 20 శాతం సుంకాలు విధించడంతో మొత్తం టారిఫ్‌లు 145 శాతానికి చేరింది. మొత్తానికి ఈ పరస్పర సుంకాలతో ఇరు దేశాల మధ్య నెలకొన్న వాణిజ్య యుద్ధం మరింత పెరిగినైట్టెంది.

### బెదిరింపులు, ఒత్తిళ్లు పనిచేయవ్

మరోవైపు అమెరికా సుంకాల యుద్ధమే చేయాలనుకుంటే.. తుదివరకూ తామూ పోరాడతామని చైనా స్పష్టం చేసిన విషయం తెలిసిందే. అమెరికా చర్చలకు రావాలంటే తమ తలుపులు తెరిచే ఉంటాయని వెల్లడించింది. తాము ఘర్షణకు ప్రయత్నించబోమని, ఎలాంటి ఒత్తిడిని ఎదుర్కోవడానికైనా వెనుకాడబోమని స్పష్టం చేసింది. 'చైనా వైఖరి స్పష్టంగా, స్థిరంగా ఉంది. కవ్వింపు చర్యలకు భయపడం. అమెరికా మాట్లాడాలనుకుంటే.. మా తలుపులు తెరిచే ఉంటాయి. కానీ పరస్పర గౌరవం, సమానత్వం ఆధారంగా సంభాషణ జరగాలి. చైనాతో డీల్ చేయాలంటే.. ఒత్తిడి, బెదిరింపులు, బ్లాక్‌మెయిల్ వంటివి పనిచేయవు' అని చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రతినిధి హి యోంగ్కియాన్ అన్నారు.

# టారిఫ్‌లపై ట్రంప్ వెనుకడుగుకు.. బాండ్ మార్కెట్లే కారణమా?



టారిఫ్‌లపై ట్రంప్ వెనుకడుగు వేయడానికి బాండ్ మార్కెట్లే కారణమా? అంటే అవుననే సమాధానాలే వినిపిస్తున్నాయి. అమెరికా ట్రెజరీ బాండ్లకు డిమాండ్ తగ్గి ఇన్వెస్టర్లు వాటిని కొనడానికి బదులుగా అమ్మకాలకు దిగుతుండటాన్ని గమనించా మని ట్రంప్ చెప్పారు. వ్యాపారులు, పార్టీ నేతలు తాత్కాలికంగా టారిఫ్‌లను వాయిదా వేయాలని కోరినట్టు తెలుస్తున్నది. ఈ నేపథ్యంలోనే టారిఫ్‌ల వాయిదా. కాగా, టారిఫ్‌ల వాయిదాతో బుధవారం అమెరికా ప్రభుత్వ బాండ్ల రేట్లు 3.9 శాతం నుంచి 4.5 శాతానికి పెరిగాయి. బాండ్లకు డిమాండ్ తగ్గితే అమెరికాకు నిధుల సమీకరణ కష్టతరమవుతుంది. ప్రభుత్వ ఖర్చుల నిర్వహణకూ ఇబ్బందే. ఇది చివరకు మాంద్యానికి దారితీయవచ్చు.

### అంతర్జాతీయ మద్దతు కోసం చైనా

ప్రతీకార సుంకాల నుంచి చైనాకు మినహాయింపునివ్వకపోవడంతో అమెరికాతో వాణిజ్య యుద్ధం మొదలైనైట్టెంది. చైనాపై అమెరికా టారిఫ్‌లు 145 శాతానికి పెరిగితే.. అమెరికాపైనా చైనా దీటుగానే స్పందిస్తు న్నది. అగ్రరాజ్యానికి వ్యతిరేకంగా అంతర్జాతీయ స్థాయిలో మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తున్నది. అధిక సుంకాల ముప్పు ఉన్న యూరోపియన్ యూనియన్ సభ్య దేశాలతో సంప్రదింపులు చేస్తున్నది. అలాగే ఆగ్నేయాసియా దేశాల ప్రభుత్వాలతోనూ చర్చలకు సిద్ధమవుతున్నది. అయితే చైనాతో సత్సంబంధాలు లేకపోవడంతో భారత్, ఆస్ట్రేలియాలు ఈ అంశంపై దూరంగా ఉంటున్నాయి. టారిఫ్‌ల ప్రభావం లేని రష్యా, మరికొన్ని దేశాలూ ఇంతే. దీంతో చైనా ప్రయత్నాలు ఏ మేరకు ఫలిస్తాయో వేచిచూడాల్సిందే.

### చిన్న వ్యాపారులకు కష్టాలు

అమెరికా-చైనా ట్రేడ్‌వార్ నేపథ్యంలో చిన్న వ్యాపారులకు పెద్ద దెబ్బే తగులుతున్నది. ముఖ్యంగా అమెరికాలో చిరు వ్యాపారులపై ఈ ప్రభావం భారీగానే ఉండనున్నది. మునుపు చైనా నుంచి దిగుమతి చేసుకున్న వస్తూత్పత్తులకు 26,000 డాలర్లు చెల్లిస్తే.. ఇప్పుడు వాటికే 3.5 లక్షల డాలర్లు చెల్లించాల్సి వస్తున్నది మరి. ఈ నేపథ్యంలోనే తన కంపెనీ మూతబడే పరిస్థితి వచ్చిందని, నిలువ నీడకూడా లేకుండాపోయేలా ఉందని ఓ అమెరికన్ వ్యాపారి కన్నీటి పర్యంతమయ్యారు.

# పసిడి పరుగో.. పరుగు.. మళ్లీ పెరిగిన బంగారం ధరలు

**రూ.3 వేల వరకు పెరిగిన తులం ధర**

**రూ.93,380కి చేరిన పది గ్రాముల విలువ**



బంగారం ధరలు మళ్లీ భగ్గుమన్నాయి. గత కొన్ని రోజులుగా తగ్గుతూ వచ్చిన పుత్తడి ధరలు గురువారం భారీగా పెరిగాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాల విధింపుపై వెనక్కి తగ్గడంతోపాటు చైనాపై ప్రతీకార సుంకాలను 145 శాతానికి పెంచుతూ తీసుకున్న నిర్ణయం మదుపరుల్లో ఆందోళన పెంచిందని, ఫలితంగా తమ పెట్టుబడులను సురక్షితమైన అతి విలువైన లోహాలవైపు మళ్లించడంతో వీటి ధరలు రికార్డు స్థాయిలో ఎగబాకాయి. గురువారం ఒకేరోజు దేశీయంగా పదిగ్రాముల బంగారం ధర రూ.3 వేల వరకు ఎగబాకింది. దేశ రాజధాని న్యూఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పుత్తడి ధర రూ.2,940 ఎగబాకి రూ.93,530కి చేరుకున్నది. అటు ముంబైలోనూ రూ.2,940 అధికమై రూ.93, 380 పలికింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ తులం పుత్తడి ధర రూ.93,380కి చేరుకున్నది.

### వెండిది అదే దారి

బంగారంతోపాటు వెండి ధరలు భారీగా పెరిగాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు ఊపందుకోవడంతో ముంబైలో కిలో వెండి ఏకంగా రూ.2 వేలు పుంజుకొని రూ.95 వేలకు చేరుకున్నది. అలాగే హైదరాబాద్‌లో రూ.5 వేలు అధికమైన కిలో వెండి రూ.1.07 లక్షలుగా నమోదైంది. మరోవైపు, అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర ఒక్క శాతం ఎగబాకి 3,116 డాలర్లకు చేరుకోగా, వెండి 30.96 డాలర్లుగా ఉన్నది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com